

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 198 పేజీలు : 10+4 వెల : 6.50


**హిమాచల్, ఉత్తరాఖండ్‌లో వరదలకు 66 మంది మృతి**

**కృష్ణజన్మభూమిలో కూల్చివేతలపై 'సుప్రీం' ఆంక్షలు**

5లో

# 10 వేల ఇ-బస్సులు

## దేశవ్యాప్తంగా 169 నగరాల్లో రోడ్లపైకి

## రెండు విడతల్లో 'విశ్వకర్మ' సాయం

## 5% వడ్డీకే గ్రామీణ వృత్తులవారికి రుణాలు

## కేబినెట్ ఆమోదం: కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ,ఆగస్టు 16:** దేశవ్యాప్తంగా పదివేలకుపైగా ఇ-బస్‌ల కొనుగోలుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందుకోసం 57,613 కోట్లరూపాయలు ఖర్చవుతుంది. ఈ మొత్తంలో 20 వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. మిగిలిన మొత్తాలు రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలు భరించాల్సి ఉంటుంది. ఇ-బస్‌ల రాకపోకలు పదేళ్లపాటు కొనసాగే విధంగా కేంద్ర కేబినెట్ ఈప్రతిపాదనను ఆమోదించింది. అయితే పిఎం ఇ-బస్‌సేవ కింద ఈపథకం ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యంతోనడుస్తుంది. ఈపథకం వల్ల 45 వేలనుంచి 55 వేల ప్రత్యక్ష ఉపాధిలభిస్తుంది. పదివేల బస్సులను సిటిబస్ ఆపరేషన్స్‌కోసం నడిపించేందుకు ఈపథకం కింద కొనుగోళ్లు జరుగుతాయి. రెండు విభాగాల్లో ఈస్కీంను అమలుచేస్తారు. మొదట సిటీబస్ సర్వీసులు నడపడం, గ్రీన్ అర్బన్ మొబిలిటీకింద మౌలికవసరులు అభివృద్ధిచేయడం రెండు విభాగాలుగా ఈపథకం అమలవుతుంది. గ్రీన్ మొబిలిటీ కార్యాచరణ కింద బస్‌ల్పఆధాన్యతలు, మౌలికవసరులు, మల్టిమోడల్ ఇంటర్‌ఛార్జ్ సౌకర్యాలు ఇతర అంశాలన్నీ ఈ స్కీం కిందకు వస్తాయి. ఈస్కీం కింద రాష్ట్రాలు, నగరాలు అంటే స్థానిక సంస్థలు ఈ బస్సుల నిర్వహణకు బాధ్యత వహిస్తాయి. బస్ ఆపరేటర్లకు కూడా ప్రభుత్వాలనుంచే చెల్లింపులు జరుగుతాయి.

≫2

### ఏడు రైల్వేప్రాజెక్టులకు రూ.32,500 కోట్లు

2లో కేంద్ర కేబినెట్ ఆమోదం

# డబుల్ బెడ్ ఇళ్లు పంపిణీకి రెడీ



## ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి కెటిఆర్

## ప్రక్రియను వేగవంతంచేసిన బల్దియా

## వారంలో తొలి విడత అందజేత: మంత్రి

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం జిహెచ్‌ఎంసిలో లక్ష ఇండ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని వాటిని వేగంగా పూర్తి చేస్తుందని, ఇప్పటికే 75వేలకుపైగా డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ పూర్తి అయిందని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. జిహెచ్‌ఎంసి నగర పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియపైన మంత్రి కెటిఆర్ ప్రగతి భవన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన ప్రకటన నేపథ్యంలో పంపిణీ ప్రక్రియను జిహెచ్‌ఎంసి మరింత వేగవంతం చేసింది. జిహెచ్‌ఎంసి పరిధిలోని నగర మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, మల్లారెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌లు హాజరు అయ్యారు.? ఇప్పటికే 70వేల ఇండ్లు నిర్మాణం పూర్తిచేసుకుని పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. అర్హులైన లబ్దిదారులకు అందించే కార్యక్రమం వేగంగా నడుస్తుందని అధికారులు ఈ సమీక్షా సమావేశంలో మంత్రులకు తెలియజేశారు. ?ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వెరిఫికేషన్ కూడా దాదాపు పూర్తికావొచ్చిందన్నారు. లక్ష ఇండ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకొని వాటిని వేగంగా పూర్తిచేస్తుందని ఇప్పటికే 75వేలకు పైగా డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ పూర్తయిందని, ఇందులో సుమారు 4500లకుపైగా ఇండ్లను ఇన్‌సిట్యూ లబ్దిదారులకు అందించినట్లు తెలిపారు. నిర్మాణం పూర్తిచేసుకుని పంపిణీకి సిద్ధంగా ఉన్న సుమారు 70వేల ఇండ్లను ఐదారు దశలలో వేగంగా అందిస్తామన్నారు. వచ్చేవారంలోనే తొలి దశ డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తిచేయాలని జిహెచ్‌ఎంసి అధికారులకు మంత్రి కెటిఆర్ ఆదేశాలు జారీచేశారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీకి సంబంధించి నగర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదుచూస్తున్నారన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రక్రియ పంపిణీపైన మంత్రులు పలు సూచనలను తెలియజేశారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీకి సంబందించి నగర ప్రజలు ఎంతో ఆత్రుతతో

≫2



### జాబిల్లికి చేరువగా చంద్రయాన్-3

నాలుగో కక్ష్య తగ్గింపు

సైతం సక్సెస్

2లో

అందరి దృష్టి '23' పైనే!

# అసువులు బాసిన వలస జీవులు

## ఆటోను ఢీకొన్న లారీ, ఆరుగురి మృతి

## ఘటనా స్థలాన్ని పరిశీలించిన సిపి రంగనాథ్



వర్ధన్నపేట మండలంలో బుధవారం జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సిపి రంగనాథ్

**ఐనవోలు(వర్ధన్నపేట)ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.స్తానిక పోలీసులు తెలిపిన కథనం ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన సురేష్ కుటుంబం తమ అక్క కుటుంబం గత 20సంవత్సరాలుగా వరంగల్ నగరంలోని లేబర్‌కాలనీలో నివాసం ఉంటూ చుట్టుపక్కల తమ జీవనోపాధి కొనసాగిస్తూ ఉండే వారు.జీవన వృత్తిలో భాగంగా బుధవారం ఉదయం వరంగల్ బస్టాండ్ సమీపంలో బట్టు శ్రీనివాస్‌కు చెందిన ఆటోలో సురేష్ కురేరి కుమారులైన అమిత్‌కురేరి,అక్క కుమారులైన జాబోదు కురేరి,రూప్‌చందు,మేరీలు కలిసి మహబూబాద్ జిల్లా తొ ర్రూర్‌కి వెళ్లడానికి ఆటోలో బయలు దేరారు.అదే క్రమంలో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ బస్టాండ్ సమీపంలో విజయవాడ నుండి వరంగల్‌కు వెళ్తున్న రాజస్తాన్‌కి చెందిన లారీ అతివేగంగా అజా గ్రత్తగా ఆటోను ఎదురుగా

≫2



### కోకాపేటలో ఎకరం రూ.100 కోట్లు..

# బిఆర్ఎస్‌కు గజం 100కేనా?

## అధికార పార్టీకి భూ కేటాయింపుపై హైకోర్టులో విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు16:** తెలంగాణ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు భూముల కేటాయింపు సవాల్ చేస్తూ దాఖలైన పిల్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కోసం చౌకగా భూముల అమ్మకాలు చేశారంటూ పిల్ దాఖలైంది. బిఆర్ఎస్ ఆఫీసులకు కారు చౌకకు స్థలాల కేటాయింపుపై దాఖలైన పిటీషన్‌పై బుధవారం(ఆగస్టు 16న) హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో సిఎం కెసిఆర్ ఐదో ప్రతివాదిగా ఉన్నారు. కోకాపేటలో ప్రజలకైతే రూ.100 కోట్లకు ఎకరం జాగా అమ్ముతున్న ప్రభుత్వం అధికార పార్టీకి మాత్రం చదరపు గజం జాగాను కేవలం రూ.100కే కేటాయించిందని పిటీషనర్ల తరపు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు.

≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. *Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the vehicle is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Maruti Suzuki Subscribe is available in Hyderabad only. Above offer is valid till 31st August 2023.



రామేశ్వరంలో బుధవారం ఆడి అమావాస్య పర్వదినం సందర్భంగా సముద్రస్నానం చేస్తున్న భక్తులు

# లైంగిక వేధింపుల కేసు.. బాధిత మహిళకు రూ.9900 కోట్లు!

**వాషింగ్టన్, ఆగస్టు 16:** ఓ మహిళపై మాజీ భాగస్వామి లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన అమెరికాలో చోటుచేసుకుంది. భాగస్వామితో విడిపోయిన తర్వాత ఆమె ప్రైవేటు ఫొటోలను ఆన్‌లైన్‌లో పెట్టి అవమానాలకు గురిచేయడం మొదలుపెట్టాడు. దీంతో ఆమె తొలుత పోలీసులకు ఫిర్యాదు చేసింది. అక్కడ సరైన న్యాయం జరగలేదని భావించి సివిల్ కోర్టును ఆశ్రయించారు. ఈ సివిల్ దావాపై విచారణ పూర్తిచేసిన ప్రత్యేక న్యాయమూర్తుల బృందం బాధిత మహిళకు 1.2 బిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. అమెరికాకు చెందిన ఓ మహిళ మార్క్వెస్ జమాల్ జాక్సన్ అనే వ్యక్తితో 2016 నుంచి కలిసి జీవించారు. షికాగోలో కొంతకాలం గడిపిన తర్వాత అక్టోబర్ 2021న పరస్పర అంగీకారంతో వారిద్దరూ విడిపోయారు. అనంతరం అతడి నుంచి వేధింపులు మొదలయ్యాయి. మాజీ భాగస్వామిని అవమానించడమే లక్ష్యంగా పెట్టుకున్న అతడు గతంలో ఆమెతో సన్నిహితంగా ఉన్నప్పుడు తీసుకున్న ఫొటోలను శృంగార సైట్లలో పెట్టాడు. దీంతోపాటు ఆమె ఇంట్లోని సిసి కెమెరాలు, మొబైల్, ఈమెయిల్ నుంచి వ్యక్తిగత ఫొటోలను సేకరించి ఆమె అనుమతి లేకుండా సోషల్ మీడియాలో నకిలీ ఖాతాలను సృష్టించి అందులోపోస్టు చేశాడు. ఆ ఫొటోల లింకులను అమ్మాయి స్నేహితులు, కుటుంబ సభ్యులకు పంపించసాగాడు. వాటిని ఇంటర్నెట్ నుంచి తీసివేయడానికి ప్రయత్నించినా అందుకు మీ జీవితం సరిపోదు అంటూ మాజీ భాగస్వామికి మెసేజ్‌లు పంపించేవాడు. మాజీ భాగస్వామి చేష్టలతో విసుగుచెందిన ఆ మహిళ చివరకున్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

దీనిపై 2022 ఏప్రిల్‌లో టెక్సాస్‌లోని హ్యారీస్ కౌంటీ సివిల్ కోర్టులో దావా వేశారు. అతడి చర్యలతో మానసిక, లైంగిక వేధింపులకు గురిచేశాడని ఆమె తరఫు న్యాయవాది మాత్రం హాజరై వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న జ్యూరీ మహిళలను మానసికంగా వేధించినందుకు 200 మిలియన్ డాలర్లతో పాటు ఆమెకు నష్టాన్ని కలిగించినందుకు శిక్షగా మరో బిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది. దీనిపై బాధిత మహిళ మాట్లాడుతూ వేధింపుల విషయమై స్థానిక పోలీసులకు అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ వారి నుంచి సరైన స్పందన లభించకపోవడంతో సివిల్ కోర్టును ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. అమెరికాలో అనేక రాష్ట్రాల్లో అందుబాటులో ఉన్న చట్టాల ప్రకారం, ఓ వ్యక్తి అంగీకారం లేకుండా వారి వ్యక్తిగత ఫొటోలు, వీడియోలను ఇంటర్నెట్‌లో షేర్ చేయడం నేరం. వ్యక్తిత్వానికి హాని కలిగించే ఉద్దేశంతో చేసే ఇటువంటి చర్యలను రివెంజ్ పోర్న్‌గా వ్యవహరిస్తారు. అమెరికాలో ఈ తరహా సెటిల్‌మెంట్‌లలో భాగంగా భారీ మొత్తాలను చెల్లించిన దాఖలాలు అనేకం ఉన్నాయి. తాజా దావా టెక్సాస్ కోర్టు పరిధిలో జరిగింది.

## బిఆర్‌ఎస్‌కు గజం 100కేనా?

≫హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో కలిసి మొత్తం 34 ఎకరాల స్థలాన్ని పార్టీ ఆఫీసుల కోసం తీసుకున్నారని తెలిపారు. ఆ స్థలాల్లో ఆఫీసులు కూడా నిర్మించారని పిటీషనర్ తరపు న్యాయవాది న్యాయస్థానానికి విన్నవించారు. బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖరరావు ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయడం లేదని కోర్టుకు పిటీషనర్ తెలిపారు. ఈ కేసులో 16 నెలల క్రితమే నోటీసులు ఇచ్చినప్పటికీ కౌంటర్ దాఖలు చేయడం లేదని అభ్యంతరం తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీ కోసం కేటాయించిన భూముల్లో నిర్మాణాలు చేపడితే ప్రజలకు ఇబ్బంది తలెత్తుతుందని వాదించారు. అయితే రూలింగ్ పార్టీని కౌంటర్ దాఖలు చేయాలని బలవంతం చేయక్కర్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రజలకు ప్రభుత్వ భూమిని ఎంత రేటుకు అమ్మకాలు చేశారో అదే రేటు బిఆర్‌ఎస్ పార్టీ చెల్లించాల్సి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. తీసుకున్న భూమికి ఎకరాకు 100 కోట్ల రూపాయలు చెల్లించాలని న్యాయస్థానం గుర్తు చేసింది. మూడు వారాల్లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కేసు విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

**ప్రభుత్వాసుపత్రుల్లో ఎలా ఉంది? రిపోర్ట్ ఇవ్వండి: హైకోర్టు**

నాగర్ కర్నూల్‌లో గర్భిణీ మృతి కేసు విచారణలో తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆసుపత్రుల్లో వసతులపై నివేదిక అందజేయాలని వైద్యారోగ్య శాఖకు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వాసుపత్రుల్లో నెలకొన్న పరిస్థితులపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ సందర్భంగా బెంచ్ ీ ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది ఎంత మంది ఉండాలి. ఎందమంది ఉన్నారు. వైద్యరంగానికి ప్రభుత్వం ఇస్తోన్న బడ్జెట్ ఎంత? అని హైకోర్టు ప్రశ్నించింది. ఈ మేరకు సమగ్ర నివేదిక అందజేయాలంటూ... తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:16/08/23

DAY - SINGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 784639
2nd Prize Rs.7000/- 45338
3rd Prize Rs.3500/-
06852 07577 53093 63385 64590
65156 68002 95632 96642 98946
4th Prize Rs.200/-
0264 1703 4516 4716 6473 6610 6793
7167 8247 9773
5th Prize Rs.100/-
4085 4790 5213 5960 7342 7393 7636
8976 9260 9325
6th Prize Rs.50/-
0056 1689 3477 4655 5861 7461 8826
0231 1717 3559 4671 5930 7511 8869
0260 1794 3598 4682 6360 7530 9330
0352 2049 3617 4692 6365 7536 9367
0426 2069 3621 4843 6676 7537 9425
0433 2130 3668 4853 6693 7564 9720
0607 2757 3813 4860 6696 7585 9777
0627 2823 3903 4979 6752 7779 9778
0726 2847 3961 5167 7074 7859 9796
0923 2985 4277 5249 7154 7942 9884
1051 3068 4319 5281 7174 7968
1156 3080 4374 5343 7208 8165
1188 3230 4556 5518 7314 8374
1312 3265 4584 5584 7406 8396
1464 3318 4623 5604 7429 8629

DAY - KUIL SERIES Dr No:200
1st Prize Rs.100000/- 247696
2nd Prize Rs.7000/- 67153
3rd Prize Rs.3500/-
19581 21086 31579 55602 55824
68418 76717 78784 79285 81065
4th Prize Rs.200/-
0006 2153 5031 5279 8378 9022 9117
9333 9635 9723
5th Prize Rs.100/-
0431 0724 1078 2790 4232 4557 5355
7421 8510 9971
6th Prize Rs.50/-
0177 2535 4508 5321 6236 7782 9189
0305 2590 4540 5374 6272 8169 9296
0307 2638 4544 5492 6288 8227 9353
0560 2685 4587 5538 6420 8350 9369
0730 3078 4637 5541 6478 8396 9384
0739 3442 4713 5554 6663 8457 9547
0768 3468 4958 5656 6747 8568 9621
0893 3514 4987 5716 7002 8569 9677
1011 3657 4992 5764 7016 8666 9869
1422 4007 5044 5872 7039 8686 9965
1503 4122 5088 5884 7136 8782
1929 4127 5114 5932 7312 8786
2351 4245 5147 6049 7447 8973
2445 4317 5171 6103 7668 9017
2508 4377 5293 6203 7753 9126

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:16/08/23

DAY - ROSA SERIES Dr No:200
1st Prize Rs.100000/- 697921
2nd Prize Rs.7000/- 03640
3rd Prize Rs.3500/-
17748 36361 39360 40546 52427
55673 61188 68028 85945 88313
4th Prize Rs.200/-
0617 0908 1897 3129 3373 6490 9193
9311 9346 9809
5th Prize Rs.100/-
0912 1260 2922 3454 4006 4093 4632
5031 5919 9101
6th Prize Rs.50/-
0086 1999 3889 5302 6247 7623 9001
0259 2062 3993 5303 6320 7915 9013
0311 2106 3999 5339 6333 8089 9359
0437 2233 4103 5393 6392 8235 9381
0496 2323 4151 5652 6497 8278 9391
0524 2492 4276 5711 6611 8321 9702
0841 2585 4467 5812 6905 8357 9750
0936 2624 4486 5822 6964 8454 9767
0975 2670 4532 5892 7172 8520 9801
1047 2958 4829 5931 7191 8626 9983
1286 3427 4907 5951 7199 8736
1409 3540 5059 5962 7323 8747
1500 3590 5127 6025 7384 8775
1509 3744 5169 6100 7548 8833
1886 3873 5273 6212 7613 8898

DAY - DEAR SERIES Dr No:200
1st Prize Rs.100000/- 479158
2nd Prize Rs.7000/- 99570
3rd Prize Rs.3500/-
01523 07490 09206 24946 24964
41767 53255 77679 83861 83970
4th Prize Rs.200/-
0008 0175 0608 0880 1625 1958 2962
3638 5544 7050
5th Prize Rs.100/-
1375 3997 4330 4958 4997 5217 7495
7870 8770 9473
6th Prize Rs.50/-
0013 1097 2175 3299 4984 6385 8543
0055 1278 2229 3521 5017 6537 8579
0061 1413 2385 3534 5051 6542 8855
0355 1440 2487 3598 5060 7004 8893
0371 1530 2525 3702 5281 7020 9087
0434 1544 2581 3775 5363 7194 9211
0453 1553 2601 3782 5442 7307 9407
0532 1687 2610 3848 5501 7854 9468
0645 1784 2672 3867 5658 7866 9586
0674 1799 2751 3884 5845 8051 9673
0738 1910 2927 4040 5895 8359
0817 1989 2967 4162 5917 8365
0857 2010 3039 4165 6089 8401
0972 2047 3067 4205 6115 8445
1023 2161 3149 4649 6216 8476

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:16/08/23

DAY - THANGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 165872
2nd Prize Rs.7000/- 39942
3rd Prize Rs.3500/-
02950 13825 22294 43959 48126
66877 78404 84120 84908 88111
4th Prize Rs.200/-
0034 0722 0766 1072 3638 3737 6187
6310 8581 8610
5th Prize Rs.100/-
0379 1222 2059 3197 4366 5904 6744
7417 7705 9077
6th Prize Rs.50/-
0014 1429 3116 4799 5855 7073 9113
0109 1449 3351 4978 5902 7143 9306
0137 1606 3424 5030 5968 7190 9316
0148 1714 3560 5094 5971 7255 9320
0339 1890 3636 5203 6070 7277 9389
0534 1956 3663 5219 6162 7362 9510
0539 1966 3808 5232 6226 7363 9530
0559 1986 4028 5236 6230 7376 9631
0624 2058 4044 5316 6477 7779 9639
0644 2210 4108 5376 6560 7955 9804
0649 2344 4178 5499 6792 8692
0760 2355 4295 5521 6849 8849
0940 2384 4428 5566 6914 8879
0948 2719 4512 5568 6996 8951
1316 3051 4607 5785 7053 9039

DAY - VAIRAM SERIES Dr No:59
1st Prize Rs.50000/- 824742
2nd Prize Rs.7000/- 97606
3rd Prize Rs.3500/-
02757 18381 35080 43573 53559
53659 62086 78876 79858 98356
4th Prize Rs.200/-
0142 1599 1846 3738 5223 5438 7712
8210 8439 9553
5th Prize Rs.100/-
0766 2529 3428 3962 4683 5000 5049
6185 7072 8498
6th Prize Rs.50/-
0033 1648 2698 3850 5178 7165 8914
0255 1996 2708 4115 5267 7321 8944
0388 2021 2746 4136 5328 7451 9034
0433 2088 2838 4310 5357 7705 9036
0437 2142 2849 4349 5577 7908 9080
0476 2219 2865 4361 5739 7976 9361
0524 2304 2919 4382 5868 7981 9461
0855 2311 2920 4399 5945 8005 9810
0862 2321 3156 4532 6099 8194 9923
0982 2329 3274 4717 6386 8299 9956
1219 2561 3461 4888 6665 8494
1240 2631 3467 5005 6992 8637
1374 2637 3517 5022 7069 8719
1378 2676 3525 5113 7091 8723
1379 2696 3848 5119 7112 8820

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:16/08/23

DAY - NALLANERAM SERIES Dr No:200
1st Prize Rs.50000/- 344425
2nd Prize Rs.7000/- 74002
3rd Prize Rs.3500/-
26408 34710 34796 44689 46711
56892 60283 62629 67459 75437
4th Prize Rs.200/-
0032 0647 1167 1822 2130 4288 7646
8039 9479 9635
5th Prize Rs.100/-
0099 0469 1471 2294 3708 4245 4454
6311 9739 9937
6th Prize Rs.50/-
0030 1649 2541 3518 5597 6764 9191
0050 1711 2598 3723 5659 7284 9297
0074 1745 2628 3888 5721 7356 9308
0307 1781 2685 3918 5869 7537 9341
0316 1789 2699 4011 5913 7607 9565
0659 1862 2800 4113 6074 7822 9583
0788 1901 2926 4160 6106 7827 9589
0939 1988 2982 4249 6121 7831 9628
1028 2023 3021 4326 6154 7935 9829
1260 2118 3044 4525 6204 8133 9924
1309 2164 3119 4805 6236 8356
1350 2279 3218 5089 6307 8695
1363 2375 3294 5170 6313 8700
1534 2429 3346 5288 6460 8754
1592 2501 3455 5389 6707 8941

DAY - MANI SERIES Dr No:59
1st Prize Rs.50000/- 965471
2nd Prize Rs.7000/- 07251
3rd Prize Rs.3500/-
01595 30171 32413 53797 58074
58842 61737 78326 84090 98616
4th Prize Rs.200/-
0396 1713 2753 3529 3862 6391 6587
6768 8260 8537
5th Prize Rs.100/-
0398 0800 1116 2512 3020 3299 3609
4189 6169 8214
6th Prize Rs.50/-
0000 1647 2949 4017 6575 8313 9104
0143 1651 3023 4183 6724 8321 9336
0304 1875 3029 4249 6839 8387 9355
0507 1937 3058 4414 6931 8404 9561
0589 1950 3313 4427 7278 8411 9619
0633 1975 3398 4524 7318 8595 9649
0711 2017 3471 4556 7508 8598 9664
0751 2086 3514 4683 7527 8760 9731
0864 2339 3571 4800 7920 8790 9789
0942 2555 3667 5015 8025 8816 9897
1303 2653 3838 5026 8072 8923
1326 2693 3876 5030 8130 9005
1343 2737 3960 5785 8151 9020
1409 2798 4004 6129 8273 9025
1607 2919 4010 6358 8281 9038

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:16/08/23

DAY - KUMARAN SERIES Dr No:200
1st Prize Rs.50000/- 184938
2nd Prize Rs.7000/- 62211
3rd Prize Rs.3500/-
08240 24771 25064 39319 44821
61364 73669 73839 73891 83042
4th Prize Rs.200/-
1590 3171 3750 4315 6523 7610 7868
8487 8562 9728
5th Prize Rs.100/-
0065 1525 3797 3915 4222 5062 5656
7056 8119 8184
6th Prize Rs.50/-
0031 1476 2541 4430 5879 7378 8773
0086 1478 2710 4739 5923 7393 8868
0118 1535 2766 5068 6247 7543 9177
0156 1627 2846 5141 6281 7545 9493
0230 1651 2953 5224 6441 7643 9646
0521 1659 3114 5244 6511 7662 9762
0683 1817 3163 5317 6605 7822 9888
0799 2046 3348 5424 6830 7832 9911
0849 2052 3495 5468 6841 7836 9975
0953 2210 3504 5499 6924 7871 9999
1087 2239 3557 5738 6967 7876
1126 2343 3566 5814 6975 8057
1143 2396 3724 5823 7134 8336
1199 2453 3935 5828 7201 8375
1260 2532 4263 5861 7243 8542

DAY - VISHNU SERIES Dr No:200
1st Prize Rs.50000/- 772838
2nd Prize Rs.7000/- 46902
3rd Prize Rs.3500/-
14820 19643 19769 63265 66216
68470 75843 80541 95701 97905
4th Prize Rs.200/-
1729 1990 2794 2800 2842 2932 4043
5880 9474 9999
5th Prize Rs.100/-
0967 1955 3645 5536 6667 6852 7099
7266 7591 8861
6th Prize Rs.50/-
0137 2100 3779 5156 6042 7780 9119
0150 2126 3890 5158 6339 7814 9243
0440 2190 4076 5287 6694 7904 9254
0614 2304 4166 5296 6760 7975 9334
0628 2351 4216 5413 6873 7978 9648
0669 2421 4278 5541 6918 8131 9686
0844 2739 4314 5560 7083 8196 9843
0925 2764 4386 5710 7243 8249 9879
1170 2905 4425 5745 7457 8354 9880
1279 3028 4539 5849 7503 8369 9921
1413 3168 4542 5905 7515 8374
1567 3221 4558 5907 7521 8536
1783 3347 4778 5995 7564 8582
2047 3379 4832 6003 7626 8654
2084 3706 5067 6018 7701 8817

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:16/08/23

SWARNALAXMI SERIES Dr No:200
1st Prize Rs.50000/- 258569
2nd Prize Rs.7000/- 93103
3rd Prize Rs.3500/-
14648 25503 36703 47518 58226
69232 71102 71818 82316 93503
4th Prize Rs.200/-
1329 2063 2257 3395 3504 5498 5830
6704 7858 8818
5th Prize Rs.100/-
1148 4714 4741 5190 7883 8212 8483
8675 8975 9814
6th Prize Rs.50/-
0055 1266 3022 4826 5929 7730 9161
0068 1486 3112 4893 6075 7856 9234
0279 1639 3306 4913 6300 7958 9283
0323 1671 3380 4921 6462 8117 9284
0368 1712 3434 5083 6496 8128 9446
0379 1986 3462 5118 6638 8178 9471
0571 2031 3468 5125 6787 8298 9515
0720 2079 3656 5291 7021 8333 9616
0746 2250 3720 5306 7289 8381 9653
0797 2338 3766 5336 7425 8422 9966
0869 2355 4026 5387 7487 8610
1013 2490 4095 5409 7558 8798
1098 2530 4210 5418 7589 8870
1158 2777 4551 5595 7673 9018
1256 2919 4695 5682 7675 9020

DAY - LION SERIES Dr No:59
1st Prize Rs.50000/- 513190
2nd Prize Rs.7000/- 68706
3rd Prize Rs.3500/-
13644 24520 35172 46278 57303
68223 79314 81313 81722 92667
4th Prize Rs.200/-
0519 0871 2235 3311 4073 6345 7479
7800 8509 9238
5th Prize Rs.100/-
1635 2270 3323 4645 4974 5100 5438
7741 9525 9715
6th Prize Rs.50/-
0158 1815 3307 5153 6709 8224 8921
0645 1823 3381 5187 6850 8268 8961
0736 1944 3495 5255 6991 8361 8979
0949 1995 3525 5406 7210 8367 9355
0952 2132 3587 5608 7218 8414 9387
1025 2190 3652 5638 7254 8500 9626
1149 2362 3832 5783 7307 8588 9656
1165 2382 4058 5900 7368 8621 9759
1411 2728 4172 6045 7374 8660 9760
1463 2735 4378 6179 7575 8696 9989
1568 2751 4409 6201 7577 8723
1576 2753 4537 6442 7621 8751
1640 3187 4777 6497 7689 8840
1676 3226 4849 6553 7788 8865
1713 3266 4862 6556 8116 8904

# ఏడు రైల్వేప్రాజెక్టులకు రూ.32,500 కోట్లు

### కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 32,500 క ఓట్ల రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ప్రధాని అధ్యక్షతన జరిగిన కేబినెట్‌సమావేశంలో రైల్వేశాఖలోని ఏడు కీలకప్రాజెక్టులకు అనుమతినిచ్చింది. నూరుశాతం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఈప్రాజెక్టులు అమలవుతాయి. రైళ్ల రాకపోకల రద్దీని క్రమబద్ధీకరించి మల్టీ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసే ప్రతిపాదనలున్నాయి. మొత్తం తొమ్మిది రాష్ట్రాల్లోని 35 జిల్లాలపరిధిలో ఈ కొత్తప్రాజెక్టులుంటాయి. ఉత్తరప్రదేశ్ బీహార్,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలపరిదిలో మొత్తం 2339 కిలోమీటర్లమేర ఈప్రాజెక్టులు అమలవుతాయి. ఈ ప్రాజెక్టులవల్ల 7.06 కోట్ల పనిదినాలు కార్మికులకు కల్పించవచ్చని కేబినెట్ తెలిపింది. గోరఖ్‌పూర్ కంటోన్మెంట్ వాల్మీకినగర్ ట్రాక్ డబ్లింగ్, సోన్‌నగర్; అండల్ మల్టీట్రాకింగ్ప్రాజెక్టు, నెర్గుండి బారంగ్ ఖుర్దారోడ్ విజయనగరం, ముద్కేడ్, మేడ్చల్, మహబూబ్‌నగర్ ధోన్ డబ్లింగ్‌పనులు, గుంటూరు బీబీనగర్ డబ్లింగ్, చోపాన్ చునార్ డబ్లింగ్, సమాఃయాలి, గాంధీధామ్‌వద్ద లైన్ల ట్రిప్లింగ్ వంటి వాటికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టువల్ల ఆహార ధాన్యాలు, ఎరువులు, బొగ్గు, సిమెంట్; ఫ్లైయాష్, ఇనుము, శుద్ధిచేసిన ఉక్కు, క్లింకర్లు, ముడిచమురు, లైమ్‌స్టోన్, వంటనూనెలు వంటి వాటి రవాణా సులభతరం అవుతుంది. ఈప్రాజెక్టులు పూర్తి అయితే సాలీనా 200 మెట్రిక్ టన్నులు రవాణాచేసేందుకు కూడా అదనంగా వెసులుబాటు కల్పించినట్లవుతుందని రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్ తెలిపారు.

# 10 వేల ఇ-బస్సులు

≫ కేంద్ర ప్రభుత్వం సబ్సిడీరూపంలో మద్దతిచ్చి ఈ బస్ ఆపరేషన్లనుప్రోత్సహిస్తుంది. కేబినెట్ వివరాలను సమాచార మంత్రి అనురాగ్‌ఠాకూర్, కేంద్ర ఐటి మంత్రి అశ్వినివైష్ణవ్‌లు వివరించారు. మొత్తం 169 నగరాల్లో ఇందుకు సంబంధించిన మౌలికవసరులు కూడా అప్‌గ్రేడ్‌చేసారు. 181 నగరాల్లో గ్రీన్ అర్బన్ మొబిలిటీ కార్యాచరణను అమలుకు తస్తామని కేంద్ర మంత్రి ఠాకూర్ తెలిపారు. పంద్రాగస్టురోజున ప్రధానిమోడీ ప్రకటించినట్లు పిఎం విశ్వకర్మ స్కీం కింద 13వేల కోట్లు కేటాయింపునుకేంద్ర కేబినెట్ ఆమోదించింది. ఐదేళ్ల పాటు అంటే 2028 వరకూ ఈస్కీం అమలవుతుంది. మొత్తం 18 సాంప్రదాయక వృత్తులకు సంబంధించి మొదటి విడతలో సాయం అందిస్తారు. ఈ పథకం వల్ల మొత్తం 30 లక్షలమంది చేతివృత్తుల కుటుంబాలు సాంప్రదాయ వృత్తుల కుటుంబాలకు సెక్యూరిటీ లేని రుణాలను వడ్డీరాయితీతో అందిస్తారని కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. గ్రామీణప్రాంత చేతివృత్తుల కార్మికులకు ఈపథకం సర్టిఫికేట్‌ద్వారా గుర్తింపు లభిస్తుంది. ఐడి కార్డులు, రుణపరపతి లక్షరూపాయలవరకూ మొదటి విడత లభిస్తుంది. రెండోవిడత రెండులక్షలు ఐదుశాతం వడ్డీకి అందుతుంది. ఈ స్కీంనుంచి వృత్తినైపుణ్యంపై తర్ఫీదునివ్వడం, టూల్‌కిట్‌ప్రోత్సాహకం, డిజిటల్ లావాదేవీలు, మార్కెటింగ్ మద్దతు వంటివి ఉంటాయి. పిఎం విశ్వకర్మ కింద మొదటి విడత ఈ పథకం పరిధిలోనికి వచ్చేవారిలో వడ్రంగిపనివారు, పడవతయారీ కార్మికులు, కమ్మరి, తాళాలు తయారీ కార్మికులు, స్వర్ణకారులు, కుమ్మరి వృత్తివారు, శిల్పులు, తాపీ మేస్త్రీలు, చెప్పులు కుట్టేవారు అందరూ ఈపథకం పరిధిలోనికవస్తారని కేంద్ర మంత్రి వివరించారు.

# అసువులు బాసిన వలస జీవులు

≫ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న సురేష్(43)నితీష్(11)భగవత్ కురేరి(22)లతో పాటు ఆటో డ్రైవర్ బట్టు శ్రీనివాస్(42)లు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్సై ప్రవీణ్‌కుమార్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాపాలైన వారిని 108 సహాయంతో వరంగల్ ఎంజీఎం ఆసుప త్రికి తరలించారు. చికిత్స పొందు తూ ఎంజీఎంలో నితీష్ మృతి చెందినట్లు అమిత్‌కుమార్ ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానిక సిఐ శ్రీనివాస్ తెలిపారు. అదే విధంగా మృతి చెందిన కుట ుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రమాద బాధిలంతా తేనె విక్రయించే కూలీలుగా ప్రాథమిక విచారణలో తేల్చారు. రాజస్థాన్‌కు చెందిన డ్రైవర్ నిద్ర మత్తులోలో లారీని నడపడమే ప్రమాదానికి కారణమని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. సంఘటన స్థలాన్ని సిపి రంగనాథ్ పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను స్థానిక పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన వారి వివరాలను సేకరించి మృత దేహాలను మృతుల కుటుంబ సభ్యులకు అందే విధంగా చూడాలని పోలీసులకు సిపి సూచించారు.



భువనేశ్వర్‌లో బుధవారం ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులను అడ్డుకుంటున్న పోలీసులు

# డబుల్ బెడ్ ఇళ్లు పంపిణికి రెడీ

≫ ఎదురుచూస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల గుర్తింపులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని, పూర్తిగా అధికార యంత్రాంగమే క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా పూర్తి చేసి అర్హులను గుర్తిస్తుందనానరు. డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం గుర్తించిన లబ్దిదారులందరికి వాటినికేటాయించనున్న ఇండ్ల వద్దనే అప్పజెప్పేలా పంపిణీ కార్యక్రమం ఉండాలని ఈ సందర్భంగా మంత్రులు సూచించారు. గృహ లక్ష్మి పథకానికి సంబందించిన లబ్దిదారుల ఎంపిక, పతకాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లే విషయాన్ని మంత్రులు ఈ సమావేశంలో చర్చించారు.

# పల్లా వర్సెస్ ముత్తిరెడ్డి

### ఎమ్మెల్యే సీటు కోసం క్యాంప్ రాజకీయాలు..

### ప్రగతిభవన్‌కు కూతవేటు దూరంలోనే బిఆర్‌ఎస్ నేతల భేటీ..

**ప్రభాతవార్త, జనగామ ప్రతినిధి,ఆగస్టు 16;** శాసనసభ ఎన్నికలు సమీస్తున్న నేపధ్యంలో తెలంగాణాలో ఇప్పటికే రాజకీయ హాడావిడితోపాటు అసమ్మతి నేతలతో క్యాంప్ రాజకీయాలు కూడా మెదలైనాయి. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే క్యాంప్ రాజకీయాలకు జనగామ నియోజకవర్గంలోని నేతల్లో జగడాలు తెరలేపాయి. తాజాగా జనగామ ఎమ్మెల్యే టికెట్ లొల్లి హైదరాబాద్‌కు చెరింది. చాలా రోజులుగా భూవివాదాల్లో అనేక అరోపణలు ఎదుర్కోంటున్న జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై స్థానిక నేతలు అసమ్మతితో ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈనేపథ్యంలోనే నియోకవర్గానికి చెందిన కొంతమంది నేతలు ఎమ్మెల్యేకు తెలియకుండా బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ప్రగతి భవన్‌కు కూతవేటు దూరంలో ఉన్న బేగంపేటలోని టూరిజంప్లాజాలో అసమ్మతి నేతలు సమావేశం కావడం చర్చనియాంశమైంది. జనగామ నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్యనేతలతో పాటు సుమారు 20మంది ఈ క్యాంప్‌లో పాల్గొన్నట్లు తెలుస్తుంది. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హుటాహుటిన మీడియాతో టూరిజంప్లాజాకు వెళ్ళాగా అక్కడ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వెంటే తిరిగిన నేతలు కనిపించడంతో ఎమ్మెల్యే ఒకింత షాక్‌కుగురై వెంటనే ఆనేతలతో మాట్లాడుతూ ఇలా వచ్చారేంటని, ఎవరినైనా కలిసేందుకు వచ్చారా అంటూ పలకరించారు. తాము మంత్రి హారీష్‌రావును కలిసేందుకు వచ్చామని నియోజకవర్గానికి చెందిన సమస్యలపై మాట్లాడి వినతిపత్రాన్ని సమర్పించన్నుమంటూ ఎమ్మెల్యేతో చెప్పుకొచ్చారు. అయితే నాతో రండి మంత్రి దగ్గరకు నేను తీసుకెళ్తానంటూ ఎమ్మెల్యే చోరువతీసుకోగా నేతలు ఎమ్మెల్యే ఆహ్వానాన్ని తిరస్కరించడం గమనార్హం. ఎమ్యెల్యేకు తెలియకుండా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి వారిని హైదరాబాద్‌కు పిలిపించారంటూ పలువురు చెప్తున్నారు. మరికొందరేమో మంత్రిని కలిసేందుకు వచ్చామని చెప్పడం గమనార్హం. ఈక్యాంప్‌లో జనగామ నియోజకవర్గ స్థాయి నేతలతో పాటు జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లతో పాటు జనగామకు చెందిన ఒక ప్రభుత్వవైద్యుడు కూడా ఉన్నారు. గతకొంత కాలంగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి స్థానిక నేతలకు మద్య అనేక విబేదాలు వచ్చినట్లు తెలుస్తుంది. ఈనేపథ్యంలోనే వచ్చే ఎన్నికల్లో ముత్తిరెడ్డికి టికెట్ ఇవ్వోద్దని మరేవ్వరికి ఇచ్చిన తమకు సమ్మతమేనంటూ చెప్పుకోస్తున్నారు. ఈదే సమయంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ ఎమ్మెల్యే టికెట్ అశిస్తున్నట్లు, ఈమేరకు ప్రయాత్నలు కూడా చేస్తున్నట్లు తెలుస్తుంది. ముత్తిరెడ్డిపై ఉన్న అసమ్మతిని సీఎం దృష్టికి తిసుకోచ్చేందుకె ఈక్యాంప్ ఏర్పాట్లు చేసినట్ట సమాచారం. ఇదిలా ఉండగా సీఎం కేసీఆర్‌కు తెలిసే పల్లా రాజేశ్వర్‌రెడ్డి క్యాంప్ ఎర్పాటూ చేశారా లేదా ఎవరికి తెలియకుండానే గ్రూపు రాజకీయాలు చేస్తున్నారా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కూడా తన వెనుకా కుట్రలు జరుగుతున్నాయని దానికి హైదరాబాద్‌లోని ఈక్యాంపే సాక్ష్యమన్నారు. ఎవరు ఎన్నికుట్రలు చేసిన తనగురించి సీఎంకు పూర్తిగా తెలుసని, ఇప్పటికే చాలా సదంర్భాలలో సిట్టింగులకే టికెట్ వస్తుందని సీఎం చెప్పినట్లు ముత్తిరెడ్డి గుర్తు చేశారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన హైడ్రామ సీఎం కేసీఆర్ దృష్టికి వెళ్ళిందో లేదో తెలియాల్సి ఉంది.

## వారం - వర్జ్యం

**17-8-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
పాడ్యమి మ.03-23; మఖ రా.07-07
శే.వర్జ్యం ఉ.07-34
వర్జ్యం తె.03-57 ల 05-43
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉన్నతాధికారం లభిస్తుంది. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలు. వాహన యోగం.

**మిథునం:** అనారోగ్య సమస్యలుంటాయి. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఇతరులకు యథాతథం.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** పనుల్లో ఆటంకాలుంటాయి. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**తుల:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**వృశ్చికం:** చిరకాల కోరిక తీరుతుంది. నూతన విషయాలు తెలుసుకుంటారు.


**ధనుస్సు:** కుటుంబంలో మనస్పర్థలు. వాహన యోగం. శుభ వార్తలు వింటారు.

**మకరం:** ముఖ్యమైన పనులు పూర్తవుతాయి. స్వల్ప ధన లాభ సూచనలున్నాయి.

**కుంభం:** రుణాలు తీరుస్తారు. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

**మీనం:** కుటుంబంలో కలతలు. వృథా ఖర్చులు చేస్తారు. పనివత్తిడి ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్




# జాబిల్లికి చేరువగా చంద్రయాన్-3

### నాలుగో కక్ష్య తగ్గింపు సైతం సక్సెస్

### అందరి దృష్టి '23' పైనే!

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 16 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రయాన్-3 ప్రయోగం పూర్తిగా విజయవంతం కావడానికి కేవలం వారంరోజుల వ్యవధి మాత్రమే ఉంది. ప్రస్తుతం చంద్రుని కక్ష్యలో తిరుగుతున్న చంద్రయాన్-3 చంద్రుడికి అత్యంత సమీపంలో చేరింది. బుధవారం ఈ ఉపగ్రహం చంద్రుని చుట్టూ 153 కిలోమీటర్ల దగ్గర దూరం, 163 కిలోమీటర్ల ఎక్కువదూరంలో పరిభ్రమిస్తోంది. ఇది చంద్రునికి అన్ని వైపులా 100 కిలోమీటర్ల దూరంలో పరిభ్రమించడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గురువారం కీలకమైన ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ వేరు కానుంది. అంటే గతంలోలాగా విక్రమ్ ల్యాండర్ మాడ్యూల్ నుంచి వేరుపడి చంద్రుని వైపు దిగడానికి ఇది అత్యంత కీలకదశ. ల్యాండర్ సాఫ్ట్‌గా చంద్రుని దక్షిణ ధ్రువం వైపు ఈ నెల 23న దిగితే అందులో నుంచి బుల్లి రోవర్ బయటకు వచ్చి 14 రోజుల పాటు చంద్రుని దక్షిణ ధ్రువంపై పరిశోధనలు చేస్తుంది. ఈ సాఫ్ట్ ల్యాండింగ్‌కు ముందుజరిగే కీలకవిన్యాసాలను ఇస్రో శాస్త్రవేత్తలు సహజంగానే బెంగళూరుకు సమీపంలోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి వరుసగా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు చంద్రయాన్ వేగాన్ని తగ్గిస్తూ, అవసరమైనప్పుడు ఉపగ్రహంలోని ఇంధనాన్ని మండిస్తూ వివిధ విన్యాసాల తర్వాత చంద్రుడికి దగ్గరగా చేర్చారు. జూలై 14న మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి ఎల్‌విఎం3 ఎం4 బాహుబలి రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశించిన చంద్రయాన్-3 నెలరోజులకు పైగా లక్షల కిలోమీటర్లు ప్రయాణించి చంద్రుని వద్దకు చేరుకుంది. దీనితో దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాలలో ఉన్న శాస్త్రవేత్తలు, ప్రత్యేకించి శ్రీహరికోట శాస్త్రజ్ఞులు కూడా బుధవారం తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ చంద్రయాన్-3 పరిశోధన భారత శాస్త్రవేత్తల నిర్విరామ కృషికి నిదర్శనంగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# కీలక మార్గాల్లో రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం

## రేపటి నుంచి రెండు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** గత వారం పది రోజులుగా తెలంగాణలో ఉక్కపోతతో అల్లాడిపోతున్న ప్రజలకు వాతావరణశాఖ చల్లని కబురు అందించింది. రాష్ట్రంలో ఈ నెల 18, 19 తేదీల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఈమేరకు ఎల్లోఅలర్ట్‌ను కూడా జారీ చేసింది. మరికొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి ఒకమోస్తరు వర్షాలు కురిసే వీలుందని పేర్కొంది. ముఖ్యంగా హైదరాబాద్, మేడ్చల్, భువనగిరి, సిద్దిపేట్, సిరిసిల్ల, నల్లగొండ జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టంచేసింది. భారీవర్షాల నేపధ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

## లింగమార్పిడి శస్త్రచికిత్సకోసం మహిళా కానిస్టేబుల్‌కు అనుమతి



**భోపాల్, ఆగస్టు 16:** మధ్యప్రదేశ్‌లో పోలీస్ శాఖలోపనిచేస్తున్న ఒక మహిళా కానిస్టేబుల్ దీపికా కొఠారి లింగమార్పిడి చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతిం చింది. రత్లాంజిల్లాలో ఆమె మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. ఆమె చేసిన దరఖాస్తుకు స్పందించిన హోంశాఖ పరిశీలనచేసి అనుమతించింది. కొఠారికి లింగ గుర్తింపు డిజార్డర్ ఉందని అందువల్లనే లింగమార్పిడి చేసుకుంటానని గత ఏడాది దరఖాస్తుచేసినట్లు హోంశాఖ తెలిపింది. వైద్యఆరోగ్యశాఖ నివేదికలను పరిశీలించిన తర్వాత అమెకు అనుమతించింది. అయితే అప్పటికే కొఠారి సర్జరీచేయించుకున్నట్లు తేలింది.డా.రాజీవ్‌శర్మ ఈ శస్త్రచికిత్సను నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు లింగమార్పిడిచేసుకునేందుకు నిర్దిష్టమైన నియమనిబంధనలేవీ లేవని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వుల తర్వాత కొఠారి మహిళా ఉద్యోగులకు ఇచ్చే సదుపాయాలన్నీ వదులుకోవాల్సి ఉంటుంది. అయినా కూడా కొఠారి తన న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపింది. 2021లో అర్తి యాదవ్ అనే మహిళా కానిస్టేబుల్‌కు కూడా ఇదే విధమైన అనుమతులు మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చింది.

## అసోం నియోజకవర్గాల పునర్విభజనకు రాష్ట్రపతి ఆమోదం



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** అసోం నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ కార్యాచరణకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మ వెల్లడించారు. ఈమేరకు ఎన్నికల సంఘం కూడా అసోం నియోజకవర్గాల పునర్విభజనపై ప్రకటనచేసిందని ఆయన అన్నారు. గతవారంలోనే ఎన్నికల సంఘం పునర్విభజన నియోజకవర్గాల జాబితాను తుదిజాబితా ప్రకటించిందని, మరో మూడు నియోజకవర్గాలను ఎస్టీలకు కేటాయించగా మరొక నియోజకవర్గాన్ని ఎస్సీలకు కేటాయించిందని మొత్తం 19 అసెంబ్లీనియోజకవర్గాలు పునర్విభజన జరిగినట్లు ఆయన వివరించారు. మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు 126గాను, 14 లోక్‌సభ స్థానాలుగా ఎన్నికల కమిషన్ నిర్ధారించిందని తెలిపారు. దీనిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిలిమిటేషన్ ఆమోదించారని, ఎన్నికల సంఘం కూడా నోటిఫికేషన్ కూడా జారీచేసిందని, అసోం చరిత్రలో ఒకకీలక కార్యాచరణను సాధించగలిగామని చెప్పారు. 1976 తర్వాత నియోజకవర్గాల సరిహద్దులు పునర్విభజన జరిగిందని, 2001 జనాభా ఆధారంగా పునర్విభజన జరిగిందని ఎన్నికల సంఘం కూడా ప్రకటించింది.ఇందుకు సంబంధించి అన్నివర్గాలనుంచి అభిప్రాయాలుకోరామని, 1222 సలహాలు, ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. మొత్తం 45శాతం సూచనలు, ఫిర్యాదులను పరిగణనలోనికి తీసుకుని ఎన్నికల సంఘం తుదిజాబితాను రూపొందించినట్లు అసోం సిఎం వెల్లడించారు. ముసాయిదాలో అసెంబ్లీ స్థానాలు 126 గాను, లోక్‌సభ నియోజకవర్గాలు 14గాను నిర్ణయించింది. ఎస్సీ వర్గాలకు తొమ్మిది, ఎస్టీ వర్గాలకు 16నుంచి 19కి పెంచారని తెలిపారు. పశ్చిమ కర్బి అంగ్లాంగ్ జిల్లాలో స్థానాలను 11నుంచి 15కి పెంచారు. బోడోలాండ్‌లోనే ఎక్కువ సీట్లు పెరిగాయి. రెండులోక్‌సభస్థానాలు ఎస్టీలకు,ఒకటి ఎస్సీకి కేటాయించినట్లు సీఎం వెల్లడించారు.

## ఇఎస్ఐ ఔషధ స్కాంపై ఇడి విచారణ

### మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఈఎస్ఐ ఔషధ స్కాంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోదఫా విచార ణ చేబట్టింది. మూడేళ్ల క్రితం వెలుగు చూసిన ఈ స్కాంకు సంబంధించి రాష్ట్ర ఎసిబి అధికారులు అప్పటి ఈఎస్ఐ డైరెక్టర్ దేవికా రాణితో పాటు పలువురు అధికారులు, కాంట్రాక్టర్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను అరెస్టు చేయడం తెలిసిందే. ఇదే సమయంలో 200 కోట్ల రూపాయల వరకు ఆస్తులను జప్తు చేయడం విదితమే. అయితే ఈ స్కాంపై ఈడీ కూడా స్వతంత్రంగా విచారించడంతో కొత్త అంశాలు వెలుగు చూశాయి. ఈడీ విచారణ మొదటి దఫాలో ఇప్పటికే 144 కోట్ల రూపాయల ఆస్తులను జప్తు చేశారు. ఇందులో అప్పటి ఈఎస్ఐ డైరెక్టర్ దేవికా రాణి ఆస్తులు 17 కోట్ల రూపాయలు, ఓమ్ని మెడి కంపెనీ అధినేత శ్రీహరికి చెందిన 119 కోట్ల రూపాయల ఆస్తులు, ఏడీ పద్మకు చెందిన 2.4 కోట్ల రూపాయల ఆస్తులు వున్నాయి. ఏసిబి దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈఎస్ఐ స్కాంపై విచారణ చేపట్టిన ఈడీ ఈ కుంభకోణంలో 200 కోట్ల రూపాయలకు పైగా మనీ లాండరింగ్ జరిగినట్లు ఆధారాలను సేకరించింది. ఈఎస్ఐ డిస్పెన్సరీలకు సరఫరా అయిన ఔషధాలలో అధికారులు, సరఫరాదారులు కలిసి ఈ గోల్‌మాల్‌కు పాల్పడినట్లు ఈడీ తేల్చింది. ఔషధాలతో పాటు రోగులకు అవసరమయ్యే మెడికల్ కిట్స్‌ను బహిరంగ మార్కెట్లకంటే ఐదారురెట్లు అధికంగా చెల్లించినట్లు ఈడీ గుర్తించింది. ఇందుకోసం కొన్ని సంస్థలను ముందుగానే ఎంపిక చేసుకుని వాటి ద్వారా ఔషధాలు, మెడికల్ కిట్లు సరఫరా చేసినట్లు, నకిలీ బిల్లులు సృష్టించినట్లు ఈడీ తేల్చింది. 2015 నుంచి 2019 మధ్యన ఈ గోల్‌మాల్ జరిగిందని, ఈ క్రమంలో వందల కోట్ల రూపాయల అక్రమాలు జరిగినట్లు ఈడీ తేల్చింది. ఈ కేసుకు సంబంధించి అందరు నిందితులు అరెస్టు అవడంతో పాటు వారంతా బెయిలుపై విడుదలయ్యారు. ఏసిబి నమోదు చేసిన కేసు నాంపల్లి కోర్టులో విచారణలో వుండగా ఇడి కేసు వేరుగా విచారణ జరుపుతోంది.

## సమగ్రశిక్ష, కేజీబీవీ, యూఆర్ఎస్‌ను విద్యా శాఖలో విలీనం చేయాలి

### కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### డీఎస్ఈ ముట్టడించిన సమగ్రశిక్షా ఉద్యోగులు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సమగ్రశిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, మినిమమ్ టైం స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఇతర రాష్ట్రాల్లో సమగ్రశిక్షా ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం(మినిమమ్ టైం స్కేల్) అమలు చేస్తున్నారని.. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని సమగ్రశిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. సమగ్రశిక్ష, కేజీబీవీ, యూఆర్ఎస్‌ను విద్యాశాఖలో విలీనం చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం నేతలు స్వరూపరాణి, ఎం సుధీర్, శ్రీధర్‌రెడ్డి, ప్రవీణ్, దుర్గం శ్రీనివాస్, సరిత, స్వప్న తదితరులు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ మినిమమ్ టైమ్ స్కేల్(కనీసవేతనం) అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్రశిక్షలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనంతోకూడిన 180రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీఎస్ఈలో ఆందోళన చేపట్టిన వారిని పోలీసులు అరెస్టు చేశారు.

## ఈవ్ టీజర్‌కు 16 రోజుల జైలు శిక్ష

**హైదరాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** బహిరంగంగా వేధింపులకు పాల్పడిన ఈవ్‌టీజర్‌కు నాంపల్లి కోర్టు 16 రోజుల జైలు శిక్ష విధించింది. కంచన్‌బాగ్ పరిధిలో ఈ ఘటన జరిగింది. స్థానిక హఫీజ్ బాబానగర్‌కు చెందిన ఓ మహిళ ఈ నెల 11వ తేదీన కూరగాయల కోసం మార్కెట్‌కు వెళ్తుండగా ఆ మహిళపై మహ్మద్ ఇర్ఫాన్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె వెనకాల నుంచి అసభ్యంగా తాకి వేధించేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సిసి కెమెరాల్లో నమోదయ్యాయి. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు కంచన్‌బాగ్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని బుధవారం అరెస్ట్ చేసి నాంపల్లి స్పెషల్ మెట్రోపాలిటన్ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసును విచారించిన కోర్టు నిందితుడికి 16 రోజుల జైలు శిక్ష విధించింది. అనంతరం అతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

### రూ. 7,539 కోట్లలతో పట్టాలెక్కనున్న డబ్లింగ్ ప్రాజెక్టు

### గుంటూరు-బీబీనగర్ వరకు 239 కి.మీ మేరకు ప్రభుత్వం ఆమోదం

### తెలుగు రాష్ట్రాలకు భారీ కేటాయింపులు

### వివరాలను వెల్లడించిన జీఎం అరుణ్‌కుమార్ జైన్



బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో వివరాలను వెల్లడిస్తున్న దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 16 ప్రభాతవార్త:** పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకొని దేశంలోని కీలక మార్గాల్లో రైల్వే లైల్ డబ్లింగ్ పనులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు పెద్ద వాటానే దక్కింది. తాజా నిర్ణయంతో హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు వంటి నగరాల మధ్య ప్రయాణ దూరం తగ్గడమే కాకుండా ప్రయాణ సదుపాయం మరింత మెరుగుపడనుంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ కమిటీ దక్షిణ మధ్యరైల్వే పరిధిలోని ముద్ఖేడ్-మేడ్చల్ మరియు మహబూబ్‌నగర్-డోన్ సెక్షన్ గుంటూరు-బీబీనగర్ సెక్షన్ల డబ్లింగ్ ప్రాజెక్టు రెండు ప్రధాన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. ఈ మేరకు జీఎం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో వివరాలను వెల్లడించారు. గుంటూరు-బీబీనగర్ డబ్లింగ్ పనులు 239 కి.మీ మేరకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని జీఎం వెల్లడించారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2853.23 కోట్లన్నారు. ఈ రెండు రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయడం వల్ల రెండు రాష్ట్రాల ప్రయోజనాల కోసం కొత్త రైళ్లను ప్రవేశపెట్టడంతో పాటు అదనపు సరుకు రవాణాను సులభంగా చేస్తామని జీఎం అరుణ్‌కుమార్ వెల్లడించారు.

**కేంద్ర ప్రభుత్వ తీసుకున్న ప్రాజెక్టు నిర్ణయాలు:** ముద్కేడ్-డోన్ డబ్లింగ్ ప్రాజెకక్టు 417.88కిమీ,ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.4686.09 కోట్లు ఖర్చు చేయనుంది. దక్షిణ మధ్యరైల్వే పరిధిలోని ముద్ఖేడ్-డోన్‌లో రూ. 4686.09 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన 417.88 కి.మీ డబ్లింగ్ తక్షణ ప్రాజెక్టుకు రైల్వే మంత్రిత్వ శాఖ ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోది నూతన భారతదేశం దార్శనికతకు అనుగుణంగా భారతీయ రైల్వేలలో అత్యంత రద్దీగా ఉండే విభాగాలల్లో చాలా అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిని చేయడం ద్వార రైళ్ల కార్యకలాపాలతో రద్దీని తగ్గించబోతోందని జీఎం వెల్లడించారు. అదేవిదంగా ఈ ప్రాజెక్టు ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వార ప్రజల నైపుణ్యాభివృద్ధి కూడ పెరుగనుందన్నారు. డబ్లింగ్ ప్రాజెకక్టుతో రద్దీగా ఉండే సెక్షన్‌ను డబ్లింగ్ చేయడం వల్ల రద్దీని తగ్గించడంలో సహాయ పడుతుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వార పారిశ్రామిక, కారిడార్ సేవలను పొందనున్నాయి. మంచిర్యాల మందమర్రికి బొగ్గు రవాణ సౌకర్యం, ఆర్థిక కారిడార్లు రాయచూరు-దేవర కద్ర, కర్నూల్-పీలేరు,కొడంగల్ - మహబుబ్‌నగర్, అబ్దుల్లాపూర్ పేట్-చిట్యాల, సంగారెడ్డి-హైదరాబాద్,ముత్తంగి- మంచిరేవుల వరకు సేలందనున్నాయి. అదేవిదంగా థర్మల్ పవర్ ప్లాంట్లు కర్ణాటకలోని రాయచూర్,యెర్మరస్‌లో కెపిసిసి,ఏపీలోని ముద్దనూరు వద్ద ఏపిజెన్‌లోను సేవలందనున్నాయి. అదేవిధంగాహార ధాన్యాలు ముద్ఖేడ్, బోధన్, నిజామాబాద్, కామారెడ్డి, జడ్చర్ల, మహబూబ్‌నగర్, కర్నూల్ పట్టణం వరకు వేగవంతంగా సేవలందనున్నాయి. ఇండస్ట్రీయలల్ క్లస్టర్లయిన హైదరాబాద్, నిజామా బాద్, నాందేడ్, మెదక్, కర్నూల్ , గద్వాల్, ఇటిక్యాల, గుండ్ల పోచంపల్లి, బహదూర్పల్లికి సేవలందనున్నాయి. నిజామాబాద్, బోధన్, సారంపాపూర్ బండమల్లారం, మహబూబ్ నగర్, గద్వాలల్‌లకు గిడ్డంగలు, శీతల గిడ్డంగులకు సేలవందనున్నాయని జీఎం చెప్పారు.

**ఈ ప్రాజెక్టు వల్ల ప్రయోజనాలు:** 1. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మరియు దేశంలోని ఇతర ప్రాంతాలల్లో ప్రజలు నిరంతరాయంగా రాకపోకలను సులభతరం చేస్తుంది. 2. సికింద్రాబాద్ మరియు గుంటూరు,విజయవాడ స్టేషన్ల మధ్య నడిచే వివిధ రైళ్ల ప్రయాణ సమయాన్ని కూడా తగ్గిస్తుంది. 3. గుంటూరు-బీబీనగర్ సెక్షన్‌ను డబ్లింగ్ చేయడం వల్ల సెక్షన్ సామర్థ్యం పెరగనుంది. దీంతో మరిన్ని గూడ్స్, ప్యాసింజర్ రైళ్లను వ్యవస్థలో ప్రవేశపెట్ట వచ్చన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజల ఆర్థిక అభివృద్ధిని ప్రేరేపించడం మరియు ప్రజల కోసం సాఫీగా కదలికలను సులభతరం చేయనుందని జీఎం జైన్ పేర్కొన్నారు.

## ఢిల్లీకాంగ్రెస్ పటిష్టతపై కాంగ్రెస్ హైకమాండ్ అత్యవసర భేటీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** దేశంలో వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ ఢిల్లీలో మూడు గంటలపాటు సమావేశం అయింది. మొత్తం 40 మంది నాయకులు తమతమ అభిప్రాయాలనువెల్లడించారు. ఈసమావేశంలో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీల టైఅప్ అంశంపైనా విస్తృత చర్చనడిచింది. ఢిల్లీలో కాంగ్రెస్‌ను పటిష్టంచేయడంపై సమావేశంలో చర్చించినట్లు నాయకురాలు అల్కాలాంబా తెలిపారు. పార్టీ ఛీఫ్‌మల్లిఖార్జున్‌ఖర్గే, ఎంపి రాహుల్‌గాంధీలు కూడా ఈ సమావేశంలోప ఆల్గొన్నారు. 2015 ఢిల్లీఎన్నికల్లో కాంగ్రెస్‌ను నిర్వీర్యంచేసి ఎన్నికల్లోకి ఎలా వచ్చిందోకూడా చర్చించారు. 70 సీట్ల అసెంబ్లీలో 67స్థానాలు ఆమ్ ఆద్మీపార్టీ గెలుచుకుంది. ఢిల్లీలో పార్టీ 15 ఏళ్లపాటు కొనసాగించిన పాలనకు చెక్‌పెట్టింది. ఢిల్లీలోముఖ్యమంత్రి షీలాదీక్షిత్ నాయకత్వంలో సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీ పాలనసాగించింది. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ అనిల్‌చౌదరి, పార్టీ నేత అజయ్‌మాకెన్‌లు సమావేశంలో మాట్లాడుతూ పొత్తుకు సంబంధించిన కీలకసమస్యలపై చరర్చలు జరిపారు. ఆప్ నేత సౌరభ్‌భరద్వాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌సమావేశం తమకేమీ తెలియదని, వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో సీట్ల పంపకాలపై ఏమైనా చర్చలుంటాయా అంటే ఇప్పటికిప్పుడు ఏమీ చెప్పలేమన్నారు. ఇండియా కూటమిలోని అన్నిపార్టీలు సమావేశం అయి సీట్ల పంపకంపై చర్చలుజరపాలని, అన్నిపార్టీల జాతీయ నాయకత్వాలు ఒక ఒప్పందానికి రావాల్సిఉంటుందని అప్పటివరకూ ఏమీ నిర్దిష్టంగా ఖరారుకాదని భరద్వాజ్ చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిపోరుకు సిద్ధం అయితే తమ పార్టీకి ఎంతమాత్రం కాంగ్రెస్‌తో టైఅప్ అవసరం ఉండదని కొందరు ఆప్‌నేతలు బాహాటంగానే వ్యాఖ్యానించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ వ్యాఖ్యలు చూసామని, కాంగ్రెస్ ఢిల్లీలో ఒంటరిగా వెళ్లాలనుకుంటే ఇండియా కూటమి సమావేశానికి ఇక మేం వెళ్లనవసరం లేదన్నారు. తుదినిర్ణయం పార్టీ హైకమాండ్ తీసుకుంటుందని చెప్పారు. దేశరాజధానిలో కాంగ్రెస్ పార్టీని మరింతగా పటి ష్టంచేసే వ్యూహంపైనే చర్చలుజరిపినట్లు ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఏడులోక్‌సభ స్థానాల్లోను ప్రస్తుతం బిజెపి అభ్యర్థులే గెలిచారు.

## సిటీ పోలీసు అధికారులతో కొత్వాల్ సుదీర్ఘ విడియో కాన్ఫరెన్స్

### నగర పోలీసు విభాగంలో మార్పుల తరువాత అనేక అంశాలలో అధికారులకు దిశా నిర్దేశం



. సిటీ పోలీసు అధికారులతో జరిగిన కొత్వాల్ సుధీర్ఘ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ బుధవారం నగర పోలీసు విభాగంలోని అన్ని ఉప విభాగాల అధికారులతో సుదీర్ఘంగా వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాంతి భద్రతలతో పాటు, సిసిఎస్, ట్రాఫిక్ సహ అన్ని ఉప విభాగాలకు చెందిన ఎస్ఐ అంతకు పై స్థాయి అధికారులతో కొత్వాల్ నేరు గా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడి వారికి అనేక అంశాలలో దిశా నిర్దేశం చేశారు. నగర పోలీసు విభాగంలో ఇటీవల కొత్తగా శాంతి భద్రతలకు సంబంధించి రెండు జోన్లు, ట్రాఫిక్‌కు సంబంధించి ఒక జోన్ రావడం, ఇదే సమయంలో కొత్తగా శాంతి భద్రతలు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు, ఎసిపి డివిజన్లు మరిన్ని ఏర్పాటు కావడం తెలి సిందే. ఇవి ఏర్పాటయ్యాక డిసిపిలు మొదలుకొని ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐల వరకు భారీగా బదిలీలు జరగడం విదితమే. ఇవన్నీ అయ్యాక పోలీసు కమిషనర్ ఆనం ద్ అందరు అధికారులతో నేరుగా తొలిసారిగా మూడు గంటలకు పైగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో గల తన కార్యాలయం నుంచి కొత్వాల్ ఆనంద్ ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా అధికారులు తమ తమ పోలీసు స్టేషన్లు, వారి వారి కార్యాలయాల నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల్ ఆనంద్ అధికారులకు అనేక అంశాలలో దిశా నిర్దేశం చేశారు. హైదరాబాద్ నగరంలో మెగా సిటీ పోలీసింగ్ మొదలైందని, ఈ నేపథ్యంలో పో లీసులంతా విధి నిర్వహణలో ఎక్కడా తేడా రాకుండా జాగ్రత్తగా వుండాలని కోరారు. ఇదే సమయంలో ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలని, అవినీతికి తావులేకు ండా చూడాలని ఆదేశించారు. ఆయా జోన్ల డిసిపిలు తమ తమ జోన్ల పరిధుల్లో శాంతి భద్రతల పర్యవేక్షణకు చేబట్టాల్సిన చర్యలపై ఆనంద్ కీలక సూచనలు చేశారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్స్ (ఎస్ఓపి) ప్రకారమే అంతా జరగాలని, ఎక్కడైనా విధి నిర్వహణ ఒక పద్ధతి ప్రకారం జరగాలని, ఇందులో తేడా రాకూడదని ఆయన ఆదేశించారు. తమ తమ ప్రాంతాలలోని సిసి టివిలు సక్రమంగా పనిచేసే విధంగా అందరు అధికారులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. నేరాల నివారణలో సిసి టివిలు కీలకంగా వున్న విషయాన్ని ఆయన ఉదహరించారు. నేరాల నివారణ ఇతర అంశాలపైనా సిపి ప్రాంతాల వారిగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిటీ పోలీసు ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

## విదేశాలకు టికెట్లు బుక్ చేస్తామని నమ్మించి విద్యార్థులకు టోకరా

### ప్రైవేటు ట్రావెల్స్ సంస్థ నిర్వాకం



**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** అమెరికా, బ్రిటన్, కెనడా తదితర దేశాలకు చదువుకునేందుకు వెళ్లే వి ద్యార్థులకు విమాన టికెట్లు బుక్ చేస్తామని నమ్మించి పెద్ద సంఖ్యలో విద్యార్థులను నిండా ముంచిన ఓ ప్రైవేటు సంస్థ గోల్‌మాల్ బాగోతం ఇది. దీనిపై బాధితులు బుధవారం నాడు అబిడ్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం తో ఈ వ్యవహారం వెలుగు చూసింది. కుతుబుద్దీన్ అనే ట్రావెల్ ఏజెంట్ ఖాన్ లతీఫ్ ఖాన్ బిల్డింగ్‌లో సిటిఎస్ కార్పొరేట్ సొల్యూషన్స్ పేరుతో కొంతకాలంగా ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్నాడు. అమెరికా, బ్రిటన్, కెనడా స హా పలు విదేశాలకు చదువుకునేందుకు వెళ్లే విద్యార్థులకు విమాన టికెట్లు బుక్ చేస్తామని విద్యార్థులను నమ్మించి వారి వద్ద నుంచి లక్షన్నర నుంచి రెండు లక్షల రూపాయల వరకు వసూలు చేశాడు. ఇలా 40 మందికి పైగా కుతుబుద్దీన్‌కు డబ్బులు చెల్లించారు. వీరంతా ఈ నెల, 15, 16వ తేదీలలో అమెరికా సహా ఇతర దేశాలకు వెళ్లాల్సి వుంది. ఇందులో కొందరికి టికెట్లు ఇచ్చిన కుతుబుద్దీన్ మిగతా వారికి టికెట్లు ఇవ్వకుండా తన కార్యాల యానికి తాళం వేసి ఉడాయించాడు. కుతుబుద్దీన్‌ను నమ్మి మోసపోయిన బాధితులు 30 మంది వరకు వుండడంతో వారంతా బుధవారం నాడు అబిడ్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై బాధితులు పోలీసు స్టేషన్‌లో మీడియాతో మాట్లాడుతూ కుతుబుద్దీన్ తమను మోసం చేశాడని, అందరి వద్ద నుంచి సుమారు 50 లక్షల రూపాయల వరకు వసూలు చేసి పారిపోయాడని తెలిపారు. కాగా బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. కాగా కుతుబుద్దీన్ నడుపుతున్న సంస్థపై ఇప్పటికే అనేక చీటింగ్ కేసులున్నట్లు పోలీసులు తెలిపారు.

### టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం..సిబిఐ దర్యాప్తుపై హైకోర్టులో మొదలైన విచారణ

## పేపర్ లీక్ స్కాంలో మరో ముగ్గురి అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించాలన్న పిటిషన్‌పై హైకోర్టులో బుధవారం నాడు విచారణ మొదలయ్యింది. కాంగ్రెస్ నేత బక్క జడ్సన్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను హైకోర్టుకు ఇంతకు ముందే స్వీకరించడం తెలిసి ందే. టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన పలు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు లీక్ అవడంతో వీటిపై రాష్ట్ర పోలీసు విభాగం జరుపుతున్న విచారణలో విశ్వసనీయత లేదని జడ్సన్ తన పిటిషన్‌లో ఆరోపించడం విదితమే. ఏకకాలంలో అనేక పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు లీక్ అవడం, వీటిని టిఎస్‌పిఎస్‌సికి చెం దిన ఉద్యో గులే అమ్ముకోవడం, దీనివల్ల కోట్లాది రూపాయలు చేతులు మారడంతో పరీక్షలకు సన్నద్ధమైన లక్షలాది మంది నిరుద్యోగులు ఇబ్బందులకు గురయ్యారని జడ్సన్ తన పిటిషన్‌లో తెలిపారు. ఈ స్కాంలో రాజకీయ నేతల ప్రమేయం వుందని కూడా ఆయన ఆరోపించారు. వీటిన్నింటిపై నిగ్గు తేలాలంటే సిబిఐ విచారణ ఒక్కటే మార్గమ ని ఆయన తన పిటిషన్‌లో తెలిపారు. ఈ పిటిషన్‌పై విచారణ చేబట్టిన హైకోర్టు దీనిపై టిఎస్‌పిఎస్‌సితో పాటు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసుకు సం బంధించి తదుపరి విచారణను హైకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది.

**99కి చేరిన నిందితుల సంఖ్య:** ఇదిలావుండగా టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో బుధవారం నాడు మరో ముగ్గురిని ఈ కేసును విచారిస్తున్న సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన ముగ్గు రు ఈ కేసులో ఇంతకు ముందే అరెస్టయిన ప్రధాన నిందితుడు ప్రవీణ్‌కు బంధువులు కావడం గమనార్హం. పలు పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజి వ్యవహారంలో ఈ ముగ్గు రు సహకరించినట్లు తేలింది. వీరి అరెస్టుతో ఈ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 99కి చేరింది. మరోవైపు ఈ స్కాంలో ఎ2గా వున్న రాజశేఖర్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను నాంపల్లి కోర్టు మూడవసారి డిస్మిస్ చేసింది.

## డిజిటల్ ఇండియా పథకానికి రూ.14,903 కోట్లు

### కేంద్రమంత్రి అశ్వినివైష్ణవ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** డిజిటల్ ఇండియా కార్యాచరణను మరింత విస్తృతం చేసేందుకు వీలుగా కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ ఐదేళ్లపాటు ఈ కార్యా చరణను పొడిగించింది. కంప్యూటర్ అత్యవసర స్పందన టీమ్‌ను కూడా ఐదేళ్లపాటు పొడిగించింది. 2015లో సిఇఆర్‌టి(సెర్ట్)ను ఏర్పాటుచేసిన కేంద్రం ఇపుడు కొత్తగా 14,903 కోట్ల రూపాయలు కేటాయించింది. కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ మాట్లాడుతూ 2021-22 సంవత్సరంనుంచి 2025-26 ఆర్థికసంవత్సరంవరకూ ఈ నిధులు వ్యయంచేస్తారాన్నరు. గడచిన రెండేళ్లలో బడ్జెట్‌కేటాయింపులపరంగా ఖర్చుచేసిన మొత్తానికి అదనంగా ఈకేటాయింపులు ఉన్నాయన్నారు. సైబర్ సెక్యూరిటీ టూల్స్ ఎంఎస్‌ఎంఇలు, పాఠశాలలు, ఆసుపత్రులకోసం రూపొందించాల్సి ఉంటుందన్నారు. సైబర్‌సెక్యూరిటీ ఇకపై సులువుగా పొందేందుకు వీలుగా తక్కువఖర్చుతో అందుబాటులోకి తీసుకువచ్చే యోచన ఉందన్నారు. ఈ కార్యక్రమం కింద 6.25 లక్షలమంది ఐటి నిపుణులు వృత్తినైపుణ్యంలో తర్ఫీదు పొందుతారని, మరో 2.65 లక్షలమంది ఉద్యోగులు ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీలో శిక్షణ పొందుతారన్నారు. ఉమాంగ్ కింద 540 అదనపు సేవా కేంద్రాలు అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం 1700 సేవలను ఉమాంగ్‌లో అందుబాటులోకి తెచ్చారు. మరో తొమ్మిది సూపర్‌కంప్యూటర్లను కూడా జోడిస్తారు. నేషనల్ సూపర్‌కంప్యూటర్ మిషన్‌కింద ప్రస్తుతం ఉన్న 18 సూపర్‌కంప్యూటర్లకు తోడు మరో తొమ్మిది కంప్యూటర్లు అందుబాటులోకి వస్తాయి. కృత్రిమ మేధ ఆధారిత బహుభాషా తర్జుమా టూల్‌నుకూడా పదిభాషల్లో అందుబాటులోకి తెచ్చామని, మొత్తం 22వ షెడ్యూలులోనిఎనిమిది భాషలను కూడాచేరుస్తామన్నారు. భాషిణి కింద ఈ పథకం అమలవుతుంది. 1787 విద్యాసంస్థల్లో ఉన్న నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్‌ను ఆధునీకరిస్తారు. డిజిలాకర్ ఇపుడు ఎంఎస్‌ఎంఇ ఇతర సంస్థలకు కూడా అందుబాటులోకి వస్తుంది. 1200 స్టార్టప్‌లకు రెండు,మూడోశ్రేణి నగరాల్లో డిజిటల్‌కార్యాచరణ మద్దతు అందుతుంది. 12కోట్ల మంది కళాశాల విద్యార్థులకు సైబర్ అవేర్‌నెస్ కోర్సులు కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు.

## పాఠశాల భవనం పై నుంచి పడి వ్యక్తి మృతి

**హైదరాబాద్ (అల్వాల్), ఆగస్టు 16 ప్రభాతవార్త:** అనుమానాస్పద స్థితిలో పాఠశాల భవనం పై నుంచి పడి ఓ వ్యక్తి మరణించాడు. అల్వాల్ హిల్స్‌లోని సెయింట్ పాయిస్ పాఠశాల వద్ద జరిగిన ప్రమాదంపై పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు. సంఘటనకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆదినారాయణ(48) జీవనోపాది కోసం నగరానికి వచ్చి అల్వాల్‌లో నివాసం ఉంటున్నాడు. భార్య ఇద్దరు కుమారులు ఉన్న ఇతను తాపీ మేస్త్రీగా పని చేస్తున్నాడు. బుధవారం సాయంత్రం పాఠశాల పై అంతస్తులో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. తలకు గాయం కావడంతో కొంపల్లిలోని ఓ ప్రైవేటు ఆసు పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. సంఘటనకు సంబంధించి ఎటువంటటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## 22నుండి తిరుమలలో కారీరిష్టి, వరుణ యాగం

**తిరుమల,ఆగస్టు 16 ప్రభాతవార్తప్రతినిధి:** దేశం,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని... సకాలంలో మంచి వర్షాలు కురవాలని కలియుగప్రత్యక్షదైవం తిరుమలేశుని ప్రార్థిస్తూ ఈనెల 22వతేదీ మంగళవారం నుండి 26 వతేదీ శనివారం వరకు కారీరిష్టి యాగం,వరుణజపం,పర్జన్యశాంతి హోమాలు టిటిడి నిర్వహించనుంది. తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 32 మంది వేద,శ్రౌత,స్మార్థపండితులు యాగ కార్యక్రమాల్లో పాల్గొంటారు.


**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM- 507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or- https://www.scclmines.com

| NIT/Enquiry No.- Description / Subject - Last date and time for Submission of bid(s) |
|---|
| E152300157- Procurement of 32MM FLC Winding Rope for KGM Area - 25.08.2023 -17:00 Hrs. |
| E092300153- Procurement of Ordinary Portland Cement through tender cum reverse auction for use at Kothagudem, Ramagundam and Bellampalli regions- 28.08.2023- 17:00 Hrs. |
| E122300152- Hiring of Preweigh bin loading system at Yellandu railway siding, Yellandu Area for a period of 5 years- 29.08.2023- 17:00 Hrs. |
| E192300164- Hiring of 4 (Four) Nos. of Highly Skilled Persons for working at F&A Dept. Marketing Dept. and Purchase Dept., Singareni Bhavan, SCCL, Hyderabad for a period of 2 (Two) years under Unit Rate System - 31.08.2023 - 17:00 Hrs. |
| E192300163- Hiring of 2 Nos. of 500KVA, 3-Phase, 440V Diesel Generator Sets for a period of 6 months for Naini Coal Mine of Naini Area of SCCL - 31.08.2023-17:00 Hrs. General Manager (Material Procurement) |

| NIT/Enquiry No.- Description / Subject / Estimated Contract Value - Last date and time |
|---|
| CRP/CVL/BPA/TN-26/2023-24 Dt.07.08.2023 - Maintenance of Goleti CHP Siding (MSCA) served by Asifabad Road Railway Station on Khazipet- Ballarsha Section of SC Railways for Two years period i.e., 2023-24 & 2024-25 in Bellampalli Area, KumramBheem - Asifabad Dist., Telangana State. Rs.63,26,508/- - 21.08.2023 - 05.30 P.M. |
| CRP/CVL/BHP/TN-27/2023-24 Dt.09-08-2023 - Design, construction, testing and commissioning of 2 No.750 KLD Sewage Treatment Plants based on Forced Bed Aerated Constructed Wetland Technology (1 no. at Model colony and 1 no. at Ramappa colony) including comprehensive Operation & Maintenance for a period of 5 years (after successful trial run of 2 months) on EPC basis at Bhupalpalli area, Jayashankar Bhupalpalli Dist., Telangana State. EPC Mode tender - 06.09.2023 - 4.30 P.M. |
| CRP/CVL/RG-I/TN-28/2023-24, Dt.10.08.2023 - Repairs to RCC columns and steel columns at GDK.1 CSP and RCC bunker of GDK.2A incline and Manway and Main Incline beams at GDK.1 incline in RG-I area, Godavarikhani, Peddapalli Dist., Telangana State. Rs.70,31,005/- - 25.08.2023 - 4.30 P.M. |
| CRP/CVL/RG-I/TN-29/2023-24, Dt.11.08.2023 - Design, construction, testing, commissioning of 2 Nos Rapid Gravity Filter plants each of 20 MLD capacity & 15 MLD capacity using sand as filter media including all Civil, Mechanical, Electrical & Instrumental accessories and other infrastructural facilities such as interconnecting pipelines, laboratory building etc., duly complying with relevant IS codes in the design of plant components including trial run for 90 days and comprehensive operation & maintenance of plants for a period of five years near GDK 1 incline fan house at RG-I Area, Godavarikhani, Peddapalli Dist., Telangana State. 02.09.2023 - 4.30 P.M. General Manager (Civil) |
| PR/2023-24/ADVT/MP/CVL/37 |
| DIPR.No.5416-PP/CL/Advt/1/2023-24, Dt: 16.08.2023 |

వార్త

నాలుకకు అతిగా స్వాతంత్య్రం ఇస్తే అది నిన్నే ఖైదీగా చేయవచ్చు.

- ఫ్రాన్సిస్ క్వార్లెస్

# వన్యప్రాణులను కాపాడలేమా?

దేశంలో వన్యప్రాణుల సంరక్షణకు యేటా వేలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చిస్తున్నా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా యేడాదియేడాదికి అడవుల విస్తీర్ణం తగ్గిపోతుండడం, వన్యప్రాణులకే కాదు పర్యావరణానికి కూడా తీవ్ర విఘాతం కలుగుతుంది. ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని నివసిస్తున్న అనేక వన్యప్రాణుల పరిస్థితిప్రశ్నార్థకంగా మారుతున్నది. ఆహారం దొరక్క వన్యప్రాణులు జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి. మొన్నతిరుమల నడకదారిలో ఆరేళ్ల బాలిక చిరుత దాడిలో మరణించడంతో చర్చకు తెరలేచింది. అంతకుముందు జూన్‌లో నాలుగేళ్ల బాలునిపై చిరుత దాడిచేసింది. కానీ అదృష్టవశాత్తు ఆ దాడి నుండి గాయాలతో ఆ బాలుడు బయటపడ్డాడు. మంగళవారం మళ్లీ ఒక చిరుత శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంగణంలో తిరుగాడుతుండడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. అంతకుముందు తెలంగాణలో కొమురం భీం జిల్లా దహెగామ్ మండలం దిగడ గ్రామంలో 22 యేళ్ల యువకుడిపై పెద్దపులి దాడిచేసింది. ముగ్గురు స్నేహితులతో కలిసి చేపలు పట్టేందుకు సమీపంలో ఉన్న వాగు వద్దకు వెళ్లగా ఆ యువకుడిపై దాడికి యత్నించింది. చెట్టు ఎక్కేందుకు ఆ యువకుడు ప్రయత్నిస్తున్న సమయంలో వేగంగా వచ్చిన పులి విసిరిన పంజాకు తీవ్రగాయమై కిందపడ్డాడు. అతని మెడను నోట కరుచుకొని అడవుల్లోకి తీసుకువెళ్లింది. మిత్రులు గ్రామానికి వెళ్లి జనాన్ని తీసుకువచ్చి పెద్దపెద్ద శబ్దాలు చేయడంతో పులి వెళ్లిపోయినా ఆ యువకుడు అప్పటికే మరణించాడు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాల్లో ఏనుగు గుంపులు ఆహారం కోసం వచ్చి గ్రామాలపై తరచుగా దాడులు చేస్తున్నాయి. అప్పుడప్పుడు ఏనుగుదంతాలను స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడుతున్నారు. మొన్న ఆ మధ్య నాలుగు ఏనుగుదంతాలతో పట్టుబడడంతో అటవీశాఖ అధికారులే విస్తుపోయారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా నలభైకిపైగా ఏనుగులను వేటగాళ్లు మట్టుపెట్టినట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా క్రిమిసంహారక మందులు పేలుడు పదార్థాలతో ఏనుగులను చంపే కార్యక్రమం పెరిగిపోయింది. మూడేళ్ల క్రితం కేరళలో పాలక్కాడ్‌జిల్లాలో అట్టకుడి గ్రామం సమీప సైలెంట్‌వ్యాలీ అటవీ ప్రాంతం నుంచి పదిహేనేళ్ల చుని ఏనుగు ఆహారం కోసం వచ్చింది. తిండికోసం ఆకలికి ఏదైనా దొరుకుతుందని ఎదురుచూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు పేలుడు పదార్థాలు కుక్కిన పైనాపిల్‌పండును ఏనుగుకు చూపించారు. ఆకలితో ఆ మూగజీవి దానిని నోటికందుకొని కొరకడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించి నోరు, దవడ, నాలుక పూర్తిగా ఛిద్రమైపోయాయి. ఆ గాయాల నొప్పి, మంట తాళలేక ఆ ఏనుగు పసిపాపలా అల్లాడిపోయింది. ఎలాంటి విధ్వంసానికి పాల్పడకుండా చల్లటినీరు కోసం గ్రామంలోని వీధుల గుండా పరుగెత్తి సమీపంలో ఉన్న విలియార్ నదిలో పడి గిలగిల్లాడుతూ ప్రాణాలు వదిలింది. ఆ అమాయక ఏనుగును క్రూరంగా అంతమొందించిన సంఘటన కలచివేసిందని, అమాయక జంతువుల హత్యను సాటిమానవుల హత్యగా భావించాలని చనిపోయిన ఏనుగుకు న్యాయం చేయాలని ప్రముఖ వ్యాపారవేత్త రతన్‌టాటా తన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. బాలీవుడ్ నటులు, క్రికెట్ క్రీడాకారులు ఎందరో ఈ దుశ్చర్యకు పాల్పడిన నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణుల విభాగ నేరపరిశోధనా బృందం దర్యాప్తు చేపట్టనుందని కేరళ ప్రభుత్వం ప్రకటించింది. కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేశారు. అంతకముందు కూడా పల్లామ్ జిల్లా వదనపురం అడవుల్లో అలాగే నోటిపై తీవ్ర గాయాలతో ఒక ఏనుగు మరణించింది. మరొక ఏనుగుఆహారం కోసం వచ్చి బావిలో పడిపోయింది. అటవీశాఖ అధికారులు ఎంతో శ్రమించి కాపాడారు. ఏనుగులనే కాదు ఎన్నో వన్యప్రాణులు ఆహారంకోసం జనారణ్యంలోకి వచ్చేస్తున్నాయి. మరొకపక్క తెలంగాణలోనూ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తదితర రాష్ట్రాల్లోని అడవుల్లో పులుల వేట జరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఉచ్చులద్వారానో, విద్యుత్ షాక్‌తోనో లేక మేకలు, గొర్రెలు లాంటి జంతువులను ఎరగావేసి వాటికి ప్లాస్టిక్ సంచుల్లో నింపిన క్రిమిసంహారక మందులను కట్టి మట్టుపెడుతున్నారు. అంతర్జాతీయంగా పులుల శరీర భాగాలకు గిరాకీ పెరుగుతుండడంతో ముఖ్యంగా దండకారణ్య ప్రాంతంలో పులుల వధ పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా 2012 నుండి 2019 వరకు ఎనిమిదేళ్లలో 750పైగా పులులు మృతిచెందినట్లు జాతీయ పులుల సంరక్షణ సంస్థ గతంలో వెల్లడించింది. వీటిలో ప్రకృతి కారణంగా 369, అక్రమ వేటకు 168, అసహజ మరణాలతో 42బలయ్యాయని ఆ సంస్థ అధ్యయనంలో బయటపడింది. ఆ ఎనిమిదేళ్లలో అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో 173, మహారాష్ట్రలో 125, కర్ణాటకలో 111, ఆంధ్రప్రదేశ్‌లో ఏడు, తెలంగాణలో ఐదు మృతిచెందినట్లు ఆ సంస్థ వెల్లడించింది. మరొకపక్క కలప స్మగ్లర్లు ముఖ్యంగా శేషాచలం అడవుల్లో మాత్రమే లభించే అరుదైన ఎర్రచందనం స్మగ్లింగ్ కూడా పెరిగిపోయింది. గతవారంలో కూడా పెద్దఎత్తున స్మగ్లర్లు పట్టుబడ్డారు. వాహనాలను కూడా సీజ్ చేశారు. మొత్తం మీద అటు కలప స్మగ్లర్లు, ఇటు వేటగాళ్ల ఉధృతి అడవుల్లో పెరిగిపోవడంతో ఎన్నో వన్యప్రాణులు అరణ్యాలను వదలి తప్పని పరిస్థితుల్లో ఆహారం కోసం మైదానప్రాంతాలకు వస్తున్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడవుల సంరక్షణపై దృష్టిసారించాలి. అవసరం అనుకుంటే చట్టానికి మరింత పదును పెట్టాలి.

మరణం కన్నా, మరణించబోతున్నామన్న భావన భయంకరమైనది.



హెన్రీఫీల్డింగ్

నిరుపేదల కష్టాలను చూచి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### చట్టానికి తూట్లు

వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వినియోగించుకోవడానికి ముందు ఆయావ్యక్తుల బేషరతు అంగీకారాన్ని కంపెనీలు తీసుకోవడం తప్పనిసరి అని 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్' చట్టం స్పష్టం చేస్తోంది. సదరు వ్యక్తులకు తమ వివరాలను దేనికోసం వినియోగిస్తున్నారన్న దానిపై కంపెనీలు పూర్తి స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది. దేనికోసం వివరాలను సేకరించారో ఆ పనికోసమే వినియోగించాలి. పనిపూర్తి అయిన తర్వాత ఆవివరాలను తొలగించాలి. అయితే వినియోగదారుల వ్యక్తిగత డేటాను అనధికారికంగా సేకరిస్తున్న కొన్ని సంస్థలు వాటిని ఇతర కంపెనీలకు అమ్ముకుంటూ డిపిడిపి చట్టానికి తూట్లు పొడుస్తున్నాయి. కొన్నిసార్లు ఈ డేటా విదేశాలకు కూడా అక్రమంగా తరలిపోయిందని పలు ఘటనలు తెలియచేస్తున్నాయి. కాబట్టి వినియోగదారుల వ్యక్తిగత డేటాను మరింత గోప్యనీయత తీసుకొచ్చే విధంగా చట్టం అమలు సాగాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రతినిధులకు విద్యార్హతలు అవసరం

పంచాయతీ నుండి పార్లమెంటు వరకు గల్లీ నుండి ఢిల్లీ వరకు 2024వ సంవత్సరంలో జరగబోయే ప్రతి ఎన్నికలలో గ్రామ మండల జిల్లా రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధుల నియోజకవర్గాలు స్థాయిలను బట్టి ప్రజాప్రతినిధులకు విద్యార్హతలు నిర్ణయించాలి. నిరక్షరాస్యులు ప్రజాప్రతినిధులుగా ఉన్నచోట సంక్షేమ పథకాలుఅభివృద్ధికుంటుపడుతుంది. కనుక తప్పనిసరిగా విద్యావంతులైన నిరుద్యోగులు ప్రజాసేవ ప్రజాప్రతినిధిగా ఎన్నికకావడానికి సేవ చేయడానికి అవకాశం ఉంటుంది. అవినీతి నిర్మూలన జరుగుతుంది. సకాలంలో పనులు జరుగుతాయి.

-రాపాక రవీందర్, జనగాం

### పునర్విభజన చట్టంలో లొసుగులు

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఉన్న లొసుగుల కారణంగా సమస్యలు నానాటికీ జఠిలమవుతూనే ఉన్నాయి. విభజన ప్రక్రియ పూర్తయిపదేళ్లు కావస్తున్నా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు హక్కుల భంగం, ఆర్థిక నష్టమే మిగిలింది. గతంలో కొన్ని సందర్భాల్లో రెండు రాష్ట్రాలు సఖ్యతతోముందడుగు వేసినప్పటికీ కేంద్రప్రభుత్వం సహకరించని కారణంగా చట్టంలోని అనేక అంశాలు అపరిష్కృతంగానే మిగిలాయి. ఈ చట్టంలో అత్యంత కీలకమైన 9వ, 10వ షెడ్యూల్డ్‌లో పేర్కొన్న సంస్థలు ఇంకా యుద్ధ వాతావరణంలోనే కొనసాగుతున్నాయి.

-ఆర్. శివకుమార్, సిద్దిపేటజిల్లా

### బకాయిలకు మోక్షం ఎప్పుడు?

దాదాపు సంవత్సర కాలం నుండి ఉపాధ్యాయులకు చెల్లించవలసిన సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చేటటువంటి 90శాతం నగదు డిఏ మూడు విడతలుగా ఇచ్చే బకాయిలు, సంవత్సరకాలమైన ఇంకా మంజూరు కాలేదు. పిఆర్‌సి బకాయిలు కేవలం నాలుగు విడతలుగానే ఇచ్చారు. దాదాపు అవి కూడా పెండింగ్ ఉద్యోగులకు ఇచ్చే మెడికల్ బిల్లులు, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. వీటి చెల్లింపులు ఎప్పుడు? అర్థంకాని పరిస్థితి ఉంది. ట్రెజరి అధికారులు కూడా సమాచారం ఇవ్వడం లేదు. ఆర్థికశాఖ నుండి క్లియరెన్స్ వచ్చినా కూడా బిల్లులు చెల్లించడం లేదు. ఎన్నికలు తరముకొస్తున్నవేళ, ఇకనైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా అధికారులు స్పందిస్తే బాగుంటుంది.

-యాడవరం చంద్రకాంత్ గౌడ్, హైదరాబాద్

### మండల కేంద్రాల్లో బస్టాండ్లు?

తెలంగాణలో ఈమధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆర్టీసీ కార్మికులను పర్మినెంట్ చేయడం జరిగింది. ఇంతకాలం ఒక సంస్థగానే సేవలందించిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే క్రమంలో రాష్ట్రగవర్నర్ తమిళిసై బిల్లును మొదటిగా ఆపినతర్వాత ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మండల కేంద్రంలో తప్పనిసరిగా ప్రయాణికుల సౌకర్యార్థం తప్పనిసరిగా బస్టాండ్‌ఉండే విధంగాచూడాలి. బస్టాండ్ లేని మండలాలను గుర్తించి, నిధులు మంజూరు చేయాలని ప్రయాణికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతిపల్లెకు బస్సు సౌకర్యం కల్పించాలి. ప్రయాణికులకు సంబంధించిన రాయితీ కల్పించాలి. విద్యార్థులకు, వికలాంగులకు, వృద్ధులకు రాయితీ కల్పించాలి. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్ సహకారంతో బస్ షెల్టర్ కూడా నిర్మించే విధంగా కృషి చేయాలి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ఆర్థికవృద్ధిరేటు ఎక్కువే!

జాతీయ గణాంక కార్యాలయం గత ఆర్థిక సంవత్సరంలో మన దేశఆర్థికవృద్ధి రేటు ఏడుశాతంగా ఉంటుందని వేసిన అంచనాలకు మించాయని, మనదేశం ప్రపంచం లోనే అత్యంత వేగవంత వృద్ధిని నమోదు చేస్తున్న వర్ధమాన దేశంగా మారిందని ఇటీవల విడుదల చేసిన అధికార గణాంకాలు స్పష్టం చేశాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్పందిస్తూ భవిష్యత్తులోనూ ఆర్థిక వ్యవస్థకు డోకా ఉండదని దీమా వ్యక్తం చేయడం చాలా హర్షణీయం.

-డి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'నాలెడ్జ్ సొసైటీ' దేశసమగ్రాభివృద్ధికి గీటురాయి

**ఉన్నత విద్యతోపాటు పారిశ్రామిక అవసర నైపుణ్యాలను కల్పించడంలో మన యూనివర్సిటీలు వెనుకబడి ఉన్నాయనే అపవాదును మూటకట్టుకుంటున్నాయి. ఆధునిక ఉద్యోగసాధన నైపుణ్యాలను అందివ్వని ఉన్నతవిద్య వాసనలేని మల్లెపువ్వు లాంటిందని, నిష్ప్రయోజనమైన విజ్ఞానమని గమనించాలి. అపార యువశక్తి అనబడే మానవ వనరుల ఆస్తిని కలిగి ఉన్న భారతంలో ఉన్నత విద్య పూర్తి చేసిన యువతలో కార్పొరేట్ ఆశిస్తున్న టెక్నికల్, నాన్‌టెక్నికల్ స్కిల్స్ పెంపొందిస్తే రానున్న దశాబ్దకాలంలో ప్రపంచ దేశాలకు ఇండియా యువ నైపుణ్య వితరణ కేంద్రంగా నిలుస్తుందన డంలో అతిశయోక్తి లేదు.**

డా.బుర్ర మధుసూదన్‌రెడ్డి

సామాజిక, ఆర్థిక, సాంకేతిక అభివృద్ధికి ఉన్నత విద్య మాత్రమే పునాది అని, ఆ విజ్ఞాన సమాజ (నాలెడ్జ్ సొసైటీ) కృషి మాత్రమే దేశ సమగ్రాభివృద్ధికి గీటురాయని మానవాళి గత చరిత్ర రుజువు చేస్తున్నది. గత 76 ఏళ్లుగా స్వతంత్ర భారతంలో ఉన్నత విద్యారంగంలో పలు సకారాత్మక మార్పులు జరిగినప్పటికీ ప్రయోగశాల నైపుణ్యాలు, అనువర్తిత శాస్త్ర వైజ్ఞానిక విజ్ఞానం, ఇన్నోవేషన్, సృజనశీలత (క్రియేటివిటీ), నూతన ఆవిష్కరణ (డిస్కవరీ) లాంటి ముఖ్యమైన రంగాల్లో అభివృద్ధి చెందిన దేశాలకన్నా దిగువన యువభారతం ఉందని విశ్లేషణలు తెలుపుతున్నాయి. ఉన్నత విద్యారంగంలో సమూల మార్పుల లక్ష్యంగా అనేక కమిటీలు, కమిషన్స్ ఏర్పాటు కావడం, నివేదికలు సమర్పించడం, అందులో కొన్నింటిని అమలుచేయడం, సకారాత్మక మార్పుల ఫలితాలు బయటపడుతూనే ఉన్నాయి. 1948-59లో సర్వేపల్లి రాధాకృష్ణన్ నేతృత్వంలో 'యూనివర్సిటీ విద్యా కమిషన్' 1964-66లో 'కొఠారీ విద్యా కమిషన్', 2013లో రాష్ట్రీయ ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ (రూసా)' లాంటివి మన ఉన్నత విద్యకు కాలానుగుణ మార్పులను చూపడం జరిగింది. రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగానికి జిడిపిలో ఇజ్రాయిల్ 4.3 శాతం, కొరియా 4.2 శాతం, అమెరికా 2.8 శాతం, చైనా 2.1 శాతం నిధులు వెచ్చిస్తుండగా ఇండియాలో మాత్రం 0.7శాతం వరకు మాత్రమే నిధులు కేటాయించడం జరుగుతున్నది. ఉన్నత విద్యలో పరిశోధనలు, అధ్యయనాలు, ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్య బోధనలు, పేటెంట్లు, జర్నల్స్‌లో ముద్రిత పరిశోధన వ్యాసాలు, పిహెచ్‌డి పట్టాల సంఖ్య లాంటివి కొలమానాలుగా నిలుస్తున్నాయి. నేటికీ చైనాలో 6,07,758 (37.8 శాతం) పేటెంట్లు గ్రాంట్ కాగా, యూయస్‌లో 2,86,205 (17.8 శాతం) పేటెంట్లు, జపాన్‌లో 2,56,890 (16.0 శాతం) పేటెంట్లు, దక్షిణ కొరియాలో 1,56,972 (9.8శాతం) పేటెంట్లు గ్రాంట్ అయ్యాయి. ఇప్పటి వరకు ఇండియాలో 31,261 పేటెంట్లు మాత్రమే గ్రాంట్ కావడం మన ఉన్నత విద్యలో లోపంగా తోస్తున్నది. 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 5.14 మిలియన్ల పరిశోధనా వ్యాసాలు వివిధ జర్నల్స్‌లో ముద్రితం కాగా అందులో చైనాలో 7,44,042 పేపర్స్/వ్యాసాలు, యూఎస్‌లో 6,24,554 పేపర్స్, యూకెలో 1,98,500 వ్యాసాలు, ఇండియాలో 1,19,590 పరిశోధనా వ్యాసాలు ముద్రితం అయ్యాయి. ప్రపంచంలో దాదాపు 206 దేశాలుండగా అందులోని 15 దేశాల్లో మాత్రమే 76 శాతం వరకు పరిశోధన వ్యాసాలు ముద్రితమవుతున్నాయి. ప్రజా సమస్యలను శాస్త్రీయంగా అర్థం చేసుకొని, తమ పరిశోధనల ద్వారా చక్కటి పరిష్కారాలు చూపడంలో నూతన ఆవిష్కరణల్లో అత్యున్నత డాక్టరేట్ పట్టాలు పొందిన శాస్త్రజ్ఞులు ముందంటారు. ఉన్నత విద్యపొందిన జనాభాలో పిహెచ్‌డి పూర్తి చేసిన శాస్త్రజ్ఞుల సంఖ్యలో స్లోవియా (దాదాపు ఐదుశాతం జనాభా)స్విట్జర్లాండ్ (3 శాతం జనాభా), లగ్జెంబర్గ్ (2 శాతం), యూయస్ (2 శాతం జనాభా), స్వీడెన్ (2శాతం జనాభా) యూకె (2శాతం), జర్మనీ (2 శాతం),



ఆస్ట్రేలియా (2శాతం), ఇజ్రాయిల్ (2శాతంలోపు) ఫిన్‌లాండ్ (2శాతం లోపు) తొలి పదిస్థానాల్లో ఉండగా, ఇండియాలో ప్రతియేటా దాదాపు 24వేల డాక్టరేట్ పట్టాలు మాత్రమే (జనాభాలో అతి తక్కువ శాతం) పొందిన విద్యావంతులు ఉంటున్నారు. అదే కాకుండా ఇండియాలో డాక్టరేట్ కోర్సుల్లో నమోదైన యువతలో 10 శాతం వరకు మాత్రమే పూర్తి చేసి అత్యుత్తమ విద్య పట్టాలైన పిహెచ్‌డిలు పొందుతున్నారు. అత్యధిక సంఖ్యలో పిహెచ్‌డి పట్టాలు పొందిన జాబితాలో అమెరికా 68వేలతో తొలిస్థానంలో ఉండగా, ఇండియా 24వేలతో 4వస్థానంలో ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. మనదేశంలో 2019-20 విద్యాసంవత్సరంలో 2,02,550 మంది యువత పిహెచ్‌డిలో ప్రవేశం పొందగా అందులో 38,986 మంది మాత్రమే కోర్సును పూర్తి చేసి డాక్టరేట్ పట్టాలు పొందారని తెలుస్తున్నది. మనదేశంలో 1043 విశ్వవిద్యాలయాలు, 43,343 స్వయం ప్రతిపత్తి కళాశాలలు, 11,779 ఇతర విద్యాసంస్థలు ఉండగా అందులో 2.7శాతం ఉన్నత విద్యా సంస్థల్లో మాత్రమే పిహెచ్‌డి ప్రోగ్రామ్స్ అనుమతించబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల్లో 29.8 శాతం, ఐఎన్‌ఐ సంస్థల్లో 23.2 శాతం, డీమ్డ్ యూనివర్సిటీల్లో 13.9 శాతం, సెంట్రల్ యూనివర్సిటీల్లో 13.6 శాతం యువత మాత్రమే పిహెచ్‌డి పట్టాలు పొందుతున్నారు. భారత ఉన్నత విద్యాసంస్థలు తమ సిలబస్‌కు పరిమితమై విద్యాబోధనతోనే చేతులు దులుపుకుంటున్నట్లు కార్పొరేట్/ పరిశ్రమలతో అనుసంధానానికి దూరంగా ఉంటూ అనువర్తిత విద్యకు సమాధులు కడుతున్నాయి. ఉన్నత విద్యతోపాటు పారిశ్రామిక అవసర నైపుణ్యాలను కల్పించడంలో మన యూనివర్సిటీలు వెనుకబడి ఉన్నాయనే అపవాదును మూటకట్టుకుంటున్నాయి. ఆధునిక ఉద్యోగసాధన నైపుణ్యాలను అందివ్వని ఉన్నతవిద్య వాసనలేని మల్లెపువ్వు లాంటిందని, నిష్ప్రయోజనమైన విజ్ఞానమని గమనించాలి. అపార యువశక్తి అనబడే మానవ వనరుల ఆస్తిని కలిగి ఉన్న భారతంలో ఉన్నత విద్య పూర్తి చేసిన యువతలో కార్పొరేట్ ఆశిస్తున్న టెక్నికల్, నాన్‌టెక్నికల్ స్కిల్స్ పెంపొందిస్తే రానున్న దశాబ్దకాలంలో ప్రపంచ దేశాలకు ఇండియా యువ నైపుణ్య వితరణ కేంద్రంగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు. నూతన విద్యావిధానం 2020లో నిర్దేశించిన పరిశోధనలు/ఇన్నోవేషన్స్ ప్రాధాన్యాలకు అనుగుణంగా పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు నాణ్యమైన ప్రయోగశాలలు/ పరిశోధనలకు ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, గుణాత్మక పరిశోధనలు, ఇన్నోవేషన్‌సెంటర్లు, క్రియేటివిటీ కౌన్సిల్స్, ఇండస్ట్రీ, అకడమియా అనుసంధానాలు లాంటివి తక్షణావసరాలని గమనించి, ప్రభుత్వాలు ఉదారంగా నిధులు కేటాయించి, దేశ నాలెడ్జ్ సొసైటీ ఏర్పాటులో కృషి చేయాలి. విశ్వాన్నే కుగ్రామంగా మార్చిన అంతర్జాల విప్లవంలో భారతీయ విశ్వవిద్యాలయాలకు పరిమిత స్వేచ్ఛలను కల్పిస్తూ విదేశాల్లో స్టార్ట్-అప్ ఇంక్యుబషన్ సెంటర్లు, టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్లు, నవ్యవిజ్ఞాన సృష్టికి పరిశోధనా కేంద్రాల ఏర్పాటుకు నూతన దారులు తెరవాల్సిన సమయం ఆసన్నమైనది. కేంద్రప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడాస్థానిక సమస్యల పరిష్కారాలకు ఉన్నత విద్యలో పరిశోధనలకు భారీ నిధులను కేటాయిస్తూ, నాలెడ్జ్ సొసైటీ స్థాపనలో తమవంతు కర్తవ్యాలను నిర్వహించాలి. ప్రపంచ మానవాళి సుఖసరళ జీవనానికి, విలక్షణ ఆలోచనలు అంకురించడానికి సృజనను జోడించి ప్రపంచ గమనాన్ని మార్చడానికి 'నాలెడ్జ్ స్కిల్ సొసైటీ' మాత్రమే ఏకైక మార్గమని ఇప్పటికైనా కళ్లు తెరిచి యువత భారతానికి వెలుగుల భవితను ప్రదానం చేయాలి. ●

# మద్యం మత్తుకు చిత్తవుతున్న యువత!

మోటె చిరంజీవి

ప్రస్తుత పరిస్థితుల్లో మనదేశ యువత మద్యం మత్తుతోపాటు ధూమపానం, గంజాయి, ఇతర హానికర పదార్థాలను సేవించడం వల్ల ఆరోగ్యాలు చిన్నతనంలోనే చిత్తవుతున్నాయి. 15-24 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న యువతపై మద్యం, మత్తుపదార్థాలు, ధూమపానం తదితర వ్యసనాల ప్రభావం గూర్చి ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. డబ్ల్యూహెచ్‌వో అంచనాల ప్రకారం 15-19 మధ్య వయస్సు ఉన్న యువతలో ప్రతి నలుగురిలో ఒకరు మద్యం ఆల్కాహాల్ సేవిస్తున్నారు. 15-19 ఏళ్లమధ్య వయస్సులో డ్రగ్స్ తీసుకునే వారిలో ఎక్కువగా గంజాయిని సేవిస్తున్నారు. ఇక 15-16 వయస్కుల్లో ప్రతి 20 మందిలో ఒకరు అంటే ఐదు శాతం మేర గంజాయి సేవిస్తున్నారు. 13-15 ఏళ్ల వయసు ఉన్న వారిలో 10 మందిలో ఒకరు ధూమపానం చేస్తున్నారు. అనేక ఆరోగ్య సమస్యల బారినపడి 14-19 మధ్య అమ్మాయిల్లో ప్రతి వెయ్యి మందిలో 41 మంది గర్భందాలుస్తున్నారు. దాంతో అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దేశంలో సుమారు 100 మిలియన్ల మంది మాదకద్రవ్యాలకు బానిసలు కాగా గత ఎనిమిదేళ్లలో భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం 70 శాతం పెరిగింది. సాంప్రదాయక అంచనా ప్రకారం ఐక్యరాజ్యసమితి భారతదేశంలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి గురైన వారిలో 13 శాతం మంది 20 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నారని కనుగొంది. మితమైన మద్యపానం చేసేవారిని ప్రొఫైలింగ్ చేస్తూ పరిశోధకులు వారు 'సంపన్నులుగా ఉంటారు, వ్యాయామం చేయడానికి, ఆరోగ్యకరమైన ఆహారం తినడానికి ఎక్కువ అవకాశం ఉంది. అధిక బరువు కలిగి ఉంటారు. వారికి మంచి దంతాలు కూడా ఉంటాయి. మితమైన, లేదా తక్కువ స్థాయి మద్యపానం ప్రయోజనకరమైన ప్రభావాలకు ఎటువంటి మంచి ఆధారాలు లేవు.



ప్రస్తుత పరిస్థితుల్లో మనదేశ యువత మద్యంమత్తుతోపాటు ధూమపానం, గంజాయి, ఇతర హానికర పదార్థాలను సేవించడం వల్ల వాళ్ల ఆరోగ్యాలు చిన్నతనంలోనే చిత్తవుతున్నాయి. 15-24 ఏళ్లమధ్య వయస్సు ఉన్న యువతపై మద్యం, మత్తు పదార్థాలు, ధూమపానం, తదితర వ్యసనాల ప్రభావం గూర్చి ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. ఐక్యరాజ్యసమితి భారతదేశంలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి గురైన వారిలో 13 శాతం మంది 20 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నారని కొనుగొంది. ఎక్కువ శాతం విద్యార్థులు మద్యానికి బానిసై తమ కుటుంబాలకు దూరమవుతున్నారు. చేతికందిన కొడుకు చేజారుతున్నాడని బాధపడుతున్నారు. మత్తు మాదకద్రవ్యాలకు అలవాటుపడి వాటిని పొందడానికి ఎంతకైనా బరితెగిస్తూ డబ్బులు దొరకనప్పుడు చోరీల బాటపడి జీవితాన్ని జైలుపాలు చేసుకుంటున్నారు. మద్యం మత్తుకు అలవాటైనటువంటి వారు కన్న తల్లిదండ్రులను, భార్యను, పిల్లలను ఇబ్బందులు పెట్టి ఆ క్షణికావేశంలో వారి ప్రాణాలను సైతం తీస్తున్నారు. తల్లిదండ్రులు మాదకద్రవ్యాల, మద్యపానం అలవాట్ల నుండి పిల్లలను దూరం ఉంచాలి. పిల్లలు ఇంట్లో ఏం చేస్తున్నారో నిఘా ఉంచాలి. బీడీ, సిగరెట్, పొగాకు వంటి వాటికి కూడా దూరం ఉంచాలి. చెడు వ్యసనాలకు పోకుండా, చెడుదోస్తానాలకు పోకుండా చూసుకోవాలి. క్రీడలు, పఠనం, మ్యూజిక్ వంటి వాటికి ప్రోత్సహించాలి. ఆటలు ఆడితే ఫిట్‌నెస్ పెరుగుతుంది. ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటే మనసు రిలాక్స్ అవుతుంది. టార్గెట్ పెట్టుకొని చదువులో ముందుకు వెళ్లాలి తప్ప టార్గెట్ లేకుండా ముందుకు వెళ్లకూడదు. సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలి. వాటిని ఆచరించాలి. భవిష్యత్ కోసం ప్రణాళికబద్ధంగా కష్టపడితే వారు అనుకున్న విధంగా గమ్యాలను చేరి వారి భవిష్యత్తుకు వారే విధాతలవుతారు. ●

# భారత్, పాక్ మధ్య చిచ్చుపెట్టిన సరిహద్దు విభజన

రామ కిష్టయ్య సంగన భట్ల

రాడ్ క్లిఫ్ రేఖ అంటే చాలా మందికి తెలియకపోవచ్చు. అది భారత, పాకిస్థాన్ మధ్య విభజనరేఖ. సర్ సిరిల్ రాడ్ క్లిఫ్ నేతృత్వంలోని సరిహద్దుల కమిషన్ ఈ రేఖను నిర్ధారించింది. రాడ్ క్లిఫ్‌రేఖ 1947 ఆగస్టు 17న భారత దేశ విభజన అనంతరం భారత్, పాకిస్థాన్‌ల నడుమ సరిహద్దురేఖగా ఏర్పరచారు. భారత్‌లో బ్రిటిష్ రాజ్యం మరో నెల రోజుల్లో, అంటే 1947 ఆగస్టు 15న ముగుస్తుందని భారత స్వాతంత్ర్యం చట్టం, 1947 ద్వారా బ్రిటిష్ పార్లమెంట్ 1947 జులై 15న పేర్కొంది. భారతదేశాన్ని రెండు భాగాలుగా విభజించాలని కూడా అది వివరించింది. పాకిస్థాన్ ముస్లింల రాజ్యంగా కొనసాగాలని, అదే సమయంలో భారత్ హిందూ మెజారిటీతో కూడిన లౌకిక రాజ్యంగా ఉండాలని ఉద్దేశించారు. ఉత్తరాదిన ఉన్నముస్లిం ప్రాబల్య ప్రాంతాలు పాకిస్థాన్‌గా రూపుదిద్దుకోవాలని నిర్ణయించారు. బలూచిస్థాన్ (విభజనకు ముందు 91.8 శాతం ముస్లిం జనాభా) సింధ్ (72.7 శాతం ముస్లిం జనాభా) ప్రావిన్సులను పూర్తిగా పాకిస్థాన్‌కు కేటాయించారు. అయితే ఈశాన్య బెంగాల్ (54.4 శాతం ముస్లింలు), వాయవ్యాన పంజాబ్ (55.7 శాతం)ప్రావిన్సుల్లో పూర్తిగా ముస్లిం మెజారిటీ లేకపోయింది. దాంతో పంజాబ్ పశ్చిమభాగం పశ్చిమ పంజాబ్‌గా మారింది. తూర్పు ప్రాంతం పంజాబ్‌రాష్ట్రం పేరుతో భారత్‌లో అంతర్భాగమైంది. బెంగాల్ కూడా అదేమాదిరిగా తూర్పు బెంగాల్ పాకిస్థాన్‌లో పశ్చిమ బెంగాల్లో భారత్‌లో విలీనమైంది. ఇక పంజాబ్‌లో జనాభా విస్తృతి సంక్లిష్టంగాఉంది. దాంతో దాన్ని హిందూ, ముస్లిం, సిక్కుల ప్రాంతాలుగా స్పష్టంగా విభజించలేని పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా మహ్మదాలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్, జవహర్‌లాల్‌నెహ్రూ, పటేల్ సారథ్యంలోని భారత జాతీయ కాంగ్రెస్, బ్రిటిష్ వారందరినీ సంతృప్తిపరిచే విభజన ప్రణాళిక కూడా ఏదీ లేకపోయింది. వీలైనంత త్వరగాభారత జాతీయ కాంగ్రెస్, బ్రిటిష్ వారందరినీ సంతృప్తిపరిచే విభజన ప్రణాళిక కూడా ఏదీ లేకపోయింది. వీలైనంత త్వరగా భారత్‌ను విడిచి వెళ్లిపోవడమనే బ్రిటిష్ ప్రభుత్వ తక్షణావసరాల కారణంగా ఐక్యరాజ్య సమితి వంటి బయటి సంస్థల నిపుణులకు సరిహద్దు నిర్ణయ ప్రక్రియలో భాగస్వామ్యం లేకపోయింది. భారత్ వైస్రాయిగా పనిచేసిన లార్డ్ వేవెల్, అంతకుముందు 1947 ఫిబ్రవరిలో లార్డ్ లూయిస్ మౌంట్బాటెన్అప్పటికే ఒక సరిహద్దు రేఖను సిద్ధం చేశారు. రెండు దేశాలకు ఏయే ప్రాంతాలను అప్పగించాలో ఇదమిత్థంగా నిర్ధారించేందుకు 1947 జూన్‌లో సర్ సిరిల్ రాడ్ క్లిఫ్‌ను బెంగాల్, పంజాబ్ సరిహద్దు కమిషన్ల రెండింటికి ఛైర్మన్‌గా బ్రిటన్ నియమించింది. పంజాబ్‌లో ముస్లిం, ముస్లిమేతర మెజారిటీ ప్రాంతాలను వీలైనంత స్పష్టంగా విడదీస్తూ ఇరు ప్రాంతాల మధ్య సరిహద్దులను నిర్ధారించాల్సిందిగా కమిషన్‌కు సూచనలందాయి. 1947 జులై 8న ఢిల్లీలో అడుగు పెట్టిన రాడ్ క్లిఫ్ ఆగస్టు 12 నాటికి పూర్తిచేశారు. భారత్ గురించి ఏ మాత్రం తెలీకుండా చివరకు బెంగాల్, పంజాబ్ ప్రాంతాలు ఎక్కడ ఉంటాయో కూడా తెలీకుండానే రాడ్ క్లిఫ్ దేశ విభజనను పూర్తి చేయడం



విశేషం. భారత్ గురించి ఏమాత్రం అవగాహన లేని వ్యక్తి, తనకు చెప్పిన పనిని చెప్పినట్లుగా చేయడం, అందుకు తనకున్న అవగాహనతో గీసిన గీతలు, నిర్ణయించిన హద్దులు, కోట్లాది మంది ప్రజల బతుకుల్ని, భవిష్యత్తును నిర్దేశించాయి. భారీ మారణహోమానికి కారణమయ్యాయి. జులై 8న భారత్ వచ్చాక రాడ్ క్లిఫ్‌కు సరిహద్దు నిర్ణయానికి కేవలం ఐదు వారాలు మాత్రమే ఇచ్చారు. అంత తక్కువ కాలవ్యవధి ఇవ్వడాన్ని ఆయన అభ్యంతరం పెట్టారు. కానీ ఆగస్టు 15న భారత్ నుంచి బ్రిటిష్ వారు వెళ్లిపోయేలోపే ఈ పని పూర్తవ్వాలని ఇరు వర్గాలూ పట్టుబట్టాయి. దాంతో మరో అవకాశం లేకపోయింది. ఈ తక్కువ డెడ్‌లైన్ షరతు మీదే మౌంట్బాటెన్ భారత వైస్రాయి పదవిని అంగీకరించారు. ఈ నిర్ణయాన్ని బ్రిటిష్‌వారు వెళ్లిపోవడానికి కేవలం రెండురోజుల ముందే తీసుకున్నారు. కానీ రాజకీయ కారణాలవల్ల ఆగస్టు 17 దాకా అంటే భారత్, పాకిస్థాన్లకు స్వాతంత్ర్యం ఇచ్చిన రెండు రోజుల దాకా దాన్ని బయట పెట్టలేదు. రాడ్ క్లిఫ్ తన నియామకానికి ముందు భారత్‌ను ఒక్కసారి కూడా సందర్శించలేదు. ఆయన వ్యక్తిగత కార్యదర్శి క్రిస్టోఫర్ బీమంటకు మాత్రమే పంజాబ్ జీవన విధానం, అక్కడి యంత్రాంగాన్ని గురించిన అవగాహన ఉంది. తన వ్యవహారాల్లో పూర్తి పారదర్శకత ఉందని నిరూపించుకోవడానికి గాను కనీసం వైస్రాయి మౌంట్బాటెన్ కూడా కలవకుండా రాడ్ క్లిఫ్ పూర్తి దూరం పాటించారు. రాడ్ క్లిఫ్‌కు కేవలం నెల రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో అనుకూలంగా గ్రామాలను విభజించడానికి జాగ్రత్తలు తీసుకునే అవకాశం చిక్కలేదు. ఆయన నిర్ధారించిన సరిహద్దు అస్తవ్యస్తమైంది. కొన్ని ప్రాంతాల మధ్య నుండి కాకనేరుగా వాటి మీదుగా వెళ్లింది. విభజన రేఖ ఒకేఇంట్లో కొన్ని గదుల్ని భారత్‌కు, మరికొన్ని గదుల్ని పాకిస్థాన్‌కు కూడా కేటాయిస్తూ సాగిన ఉదంతాలు కోకొల్లలుగా ఉండటం గమనార్హం. రాడ్ క్లిఫ్ తాను భారత్ నుంచి వెళ్లేముందు ఈ ప్రక్రియకు సంబంధించిన అన్ని పత్రాలనూ నాశనం చేశాడు. ఆయన స్వాతంత్ర్యం దినం రోజునే భారత్ విడిచి వెళ్లిపోయాడు. తాను నిర్ణయించిన సరిహద్దులను సాధికారికంగా ప్రకటించడానికి కూడా ముందేదేశాన్ని వదిలాడు. విభజన అనంతరం సరిహద్దు రేఖల నిర్ణయాన్ని అమలు చేసుకోవాల్సిన బాధ్యత భారత, పాకిస్థాన్ ప్రభుత్వాలపై పడింది. 1947 ఆగస్టు 15న తాము సరిహద్దులకు ఏవైపుకు చెందామన్నది అక్కడి గిరిజనుల్లో చాలామందికి తెలియకపోవడాన్ని బట్టి ఎంత అవగాహనారాహిత్యంతో విభజించారో అర్థం చేసుకోవచ్చు. చివరికి విభజన అమలు సందర్భంగా ఉపఖండంలో దాదాపు 1.4 కోట్ల మంది ప్రజలు సొంత ఇళ్లను వదులుకున్నారు. బస్సులు, రైళ్లు, విమానాలు, కార్లు, లారీలు, ఎడ్లబళ్లు, ఇంకా అత్యధికులు కాలినడకన తమ సొంతవారితో కలిసి ఆవాసాన్ని వెతుక్కునేందుకు బయల్దేరారు. వారిలో చాలా మంది అవతలి పక్షం వారి చేతుల్లో హత్యకు గురయ్యారు. మరికొందరు ఆకలికి తాళలేక ప్రాణాలు విడిచారు. ఇంకా కొంతమంది ప్రాణాంతక వ్యాధులకు బలయ్యారు. ఈ మొత్తం ప్రక్రియలో మరణించిన వారి సంఖ్య కనీసం రెండు లక్షలనుంచి 20లక్షల దాకా ఉంటుందని అంచనా వేశారు. అంతిమంగా ఈ సరిహద్దు వివాదాలే భారత్, పాకిస్థాన్ మధ్య 1947, 1965, 1971ల్లో యుద్ధాలకు కూడా దారితీశాయి. 1998 మేలో కూడా ఇరు దేశాలూ అణ్వాయుధ పరీక్షలు జరిపేందుకు 1999లో కార్గిల్ యుద్ధానికి కూడా అవే కారణమయ్యాయి. నాటి తొందరపాటు చర్యలతో అస్తవ్యస్త విభజన ఫలితంగా నేటికీ భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య వివాదాలు కొనసాగుతూ పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థితి నెలకొని ఉంది. ●

# కృష్ణ జన్మభూమిలో కూల్చివేతలపై ఆంక్షలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** ఉత్తరప్రదేశ్‌లోని మథురలో గత కృష్ణ జన్మభూమి సమీపంలో రైల్వే అధికారులు చేపట్టిన అక్రమ కట్టడాల కూల్చివేతలపై సుప్రీం కోర్టు బుధవారం కీలక ఆదేశాలు వెలువరించింది. పది రోజుల పాటు ఎలాంటి కూల్చివేతలు చేపట్టకుండా రైల్వే శాఖను ఆదేశించింది. దీనిపై కేంద్రానికి నోటీసులు జారీచేసిన సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. వందేభారత్ లాంటి అధునాతన రైల్వేల రాకపోకలకు వీలుగా మథుర నుంచి బృందావన్ వరకు 21 కిలోమీటర్ల ట్రైన్‌ను నిర్మించాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఆగస్టు 9న కృష్ణ జన్మభూమి సమీపంలో ఉన్న అక్రమ కట్టడాల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా కృష్ణ జన్మభూమి వెనకవైపు ఉన్న నయీ బస్తీలో ఇప్పటి వరకు 135 ఇళ్లను కూల్చివేశారు. అయితే ఇదంతా కుట్ర పూరితంగా చేస్తున్నారని ఆరోపించిన బస్తీ వాసులు దీనిపై కోర్టును ఆశ్రయించారు. కూల్చివేతలను వ్యతిరేకంగా స్థానిక కోర్టులో పిటిషన్ వేశారు. అయితే యుపిలో న్యాయవాదుల ఆందోళన కారణంగా ఈ పిటిషన్‌పై విచారణ జరగలేదు. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ ప్రాంతంలో నగానికిపైగా ఇళ్లను కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఈ బస్తీవాసులకు తాత్కాలిక ఊరటనిచ్చింది. పది రోజుల పాటు కూల్చివేతలు చేపట్ట కుండా ఆదేశాలిచ్చింది. ఇదిలా ఉండగా, కృష్ణ జన్మభూమి-షాహీ ఈద్గా మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే నిర్వహించాలని కోరుతూ సుప్రీంకోర్టులో శ్రీకృష్ణ జన్మభూమి ముక్తి నిర్మాణ్ ట్రస్ట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం త్వరలో విచారణ జరపనుంది.

# దేశ అభివృద్ధికి వాజ్‌పేయి గణనీయ కృషి

## వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ఇతర ప్రముఖ నేతలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** భారత్ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి బుధవారం. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తదితరులు వాజ్‌పేయికి నివాళులు అర్పించారు. దేశరాజధాని ఢిల్లీలోని సదైవ్ అటల్ మెమోరియల్ పార్క్‌లో దివంగత నేత సమాధి వద్ద ప్రధాని, రాష్ట్రపతి పుష్పాంజలి ఘటించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, వాజ్‌పేయి పెంపుడు కుమార్తె నమితా కౌట్ భట్టాచార్య వాజ్‌పేయి సమాధి వద్ద నివాళులు అర్పించారు. ఎన్డీయే నేతలు కూడా అటల్ బీహారీ వాజ్‌పేయికి నివాళులు అర్పించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు ఆయనకు ఘన నివాళులు అర్పించినట్లు ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ట్వీట్ చేశారు. వాజ్‌పేయి నాయకత్వంలో భారతదేశం చాలా వృద్ధి చెందిందన్నారు. దేశాభివృద్ధికి ఆయన గణనీయంగా కృషి చేశారని పేర్కొన్నారు. 21వ శతాబ్దపు భారతదేశానికి పునాది వేయడంలో కీలక పాత్ర పోషించారని కీర్తించారు ప్రధాని నరేంద్ర మోడీ. అటల్ బిహారీ వాజ్‌పేయి 5వ వర్ధంతి సందర్భంగా అటల్ సమాధి వద్దకు బిజెపి నేతలు మాత్రమే కాకుండా ఎన్డీయే కూటమి నేతలు కూడా వచ్చారు. అనుప్రియా పటేల్, ప్రఫుల్ పటేల్, తంబిదురై, జితన్ రామ్ మాంఝీ, సుదేష్ మహతో, అగాథ సంగమ సహా ఇతర నేతలు వాజ్‌పేయి ఘాట్ వద్దకు చేరుకుని నివాళులు అర్పించారు. అయితే 2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి వేదికపైనా ఎన్డీయే కూటమి ఐక్యత ప్రదర్శిస్తోంది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 93 యేళ్ల వయసులో 6 ఆగస్టు 2018న తుదిశ్వాస విడిచిన విషయం విదితమే. చాలా కాలం పాటు అనారోగ్యంతో బెడ్‌కే పరిమితం అయిన ఆయన. ప్రాణాలు విడిచారు. అటల్ బిహారీ వాజ్‌పేయి 1998 నుంచి 2004 వరకు మూడుసార్లు ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రిగా తన పదవీకాలాన్ని పూర్తిచేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి బిజెపి అగ్ర నాయకులలో ఒకరిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. 2 సార్లు రాజ్యసభ ఎంపీగా, తొమ్మిది సార్లు లోక్‌సబ ఎంపీగా ఎన్నికైన వాజ్‌పేయి, మూడుసార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మొట్టమొదటి అటల్ బిహారీ వాజ్‌పేయి 1996లో 13 రోజులు, 1998లో 13 నెలలు ఆ తర్వాత 1999లో 5 సంవత్సరాలు దేశ ప్రధానిగా ఉన్నారు.

# నెహ్రూ మ్యూజియం పేరుమార్పుపై కాంగ్రెస్ ధ్వజం

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** నెహ్రూ మెమోరియల్‌మ్యూజియం లైబ్రరీ పేరును ప్రధానమంత్రుల మ్యూజియం లైబ్రరీ సొసైటీగా పేరు మార్చడంపై కాంగ్రెస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు.నెహ్రూ అన్నా, ప్రధానిగా నెహ్రూ ప్రాభవం అన్నా ప్రధానిమోడీకి భయం పట్టుకుందని అందుకే ఇపుడు నెహ్రూ మ్యూజియంను కూడా పేరు మారుస్తున్నారని ఆక్షేపించారు. తీన్‌మూర్తి మార్గ్‌లో ఉన్న నెహ్రూ మ్యూజియంను అధికారికంగా ప్రధానమంత్రుల మ్యూజియం, లైబ్రరీ సొసైటీగా మారుస్తున్నారు. జూన్‌లోనే పేరుమార్పుకోసం నిర్ణయం తీసుకున్నారు. బ్రిటిష్ కాలంనుంచి ఈభవనానికి పేరుంది. బ్రిటిష్ దళాల కమాండర్ ఇన్‌ఛీఫ్‌కునివాసంగా ఈభవనం వినియోగించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ భవనం ప్రధానినెహ్రూ అధికారిక నివాసంగా మారింది. ఆయన మరణం అనంతరం ఈ భవనాన్ని ఒక లైబ్రరీ మ్యూజియంగా మార్చారు.అప్పటినుంచి అలాగే కొనసాగుతున్న ఈ భవనం పేరును నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతప్రధానమంత్రి సంగ్రహాలయంగా ఏర్పాటుచేసారు. మొత్తం అందరుప్రధానుల చరిత్ర, వారి కృషి కార్యాచరణం వివరించారు. నెహ్రూనుంచి నేటిప్రధాని మోడీవరకూ ఈ మ్యూజియంలో వివరాలను ఏర్పాటుచేసి గత ఏడాదే ప్రారంభించారు. ఈరోజునుంచి ప్రపంచ ప్రఖ్యాత నెహ్రూమ్యూజియం పేరును ప్రధానుల స్మారకమ్యూజియంగా వెలుగులోకి వచ్చిందని కాంగ్రెస్ ఎంపి సీనియర్‌నాయకుడు జైరామ్‌రమేష్ ట్వీట్‌చేసారు. ప్రధానిమోడీ ఇపుడు సింగిల్ పాయింట్ అజెండాతో ఉన్నారని, తిరస్కరించడం, విధ్వంసంచేయడం, అవమానించడం, పాడుచేయడం వంటివాటిని అజెండాగా అమలుచేస్తున్నారన్నారు. ఎన్ పదాన్ని తొలగించి పి పదాన్ని వాడుతున్నారని పి అంటే చిన్నతనంగాను, చిరాకుగాను భావించడమేనని జైరామ్‌రమేష్ ఎద్దేవాచేసారు. అయితే స్వాతంత్ర్యోద్యమ కాలంలో నెహ్రూ దేశానికి చేసిన సేవలను కొనియాడలేరని ప్రజాస్వామ్య, సెక్యులర్, శాస్త్రీయ, సరళీకృత పునాదుల నిర్మించారని, వీటన్నింటిపైనా ఇపుడు మోడీ దాడులుచేస్తున్నారని ఆరోపించారు. ప్రపంచంలోజనే నెహ్రూ చరిత్ర నిలిచిపోతుందని భావితరాలకు ఆదర్శనీయంగా మారుతుందన్నారు. జైరామ్‌రమేష్ ట్వీట్‌పై బిజెపి ప్రతినిధి షెహజాద్‌పూనావాల్లా వీడియోసందేశం విడుదలచేసారు. కాంగ్రెస్‌కే చెప్పినట్లుగా పి అంటే ప్రజలు కావని, పరివార్ అని పరివార్ అంటే గాంధీ కుటుంబమేనని ఎద్దేవాచేసారు. లాల్‌బహదూర్‌శాస్త్రినుంచి పివిఎ నరసింహారావువరకూ, హెచ్ దేవెగౌడనుంచి ఇందర్‌కుమార్ గుజ్రాల్‌వరకూ అందరుప్రధానులు కూడా దేశం అభ్యున్నతికి ఎన్నో సేవలందించారని, ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని అన్నారు. కేవలం ఒక కుటుంబంనుంచి వచ్చిన ప్రధాని పేరును తొలగించడంవల్లనే బాధపడిపోతోందని ఎద్దేవాచేసారు. అందరుప్రధానుల చరిత్రతోపాటు నెహ్రూ ప్రాభవాన్ని చేరిస్తే నీరసించిపోతుందని, లేగా నెహ్రూ గొప్పతనం తగ్గిపోతుందన్న దుగ్ధతోనే కాంగ్రెస్ ఈఆరోపణలుచేస్తోందని ప్రతివిమర్శలు చేసారు.



# నుహ్ మత ఘర్షణల నిందితుడు, గో రక్షకుడు బిట్టూ అరెస్ట్

**చండీగఢ్, ఆగస్టు 16:** గురుగ్రామ్‌లోని నుహ్‌లో గత నెలలో రేకెత్తిన మత ఘర్షణల కేసులో బజరంగ్‌దళ్‌కు చెందిన గో రక్షకుడు బిట్టూ బజరంగీని పోలీసులు అరెస్టు చేశారు. బిట్టూ బజరంగీతో పాటు బజరంగ్‌దళ్ కార్యకర్త మోను మనేసర్ చేసిన కామెంట్ల కారణంగానే మత కలహాలు చెలరేగినట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఘర్షణలు జరిగిన 20 రోజుల తర్వాత ఫరీదాబాద్ సమీపంలో అతడిని అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి సిసిటివిలో రికార్డయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సివిల్ డ్రెసుల్లో తుపాకులు, చేతిలో కర్రలతో ఉన్న పోలీసులు ఛేజింగ్ అనంతరం నిందితుడిని పట్టుకున్నారు. అల్లర్లు రేకెత్తించడం, హింస, బెదిరింపులు, ప్రభుత్వ పనికి అడ్డంకులు సృష్టించడం, ప్రభుత్వాధికారిని విధుల్లో అడ్డుకుని ఆయుధంతో దాడి చేయడం ఆరోపణలు నిందితుడు ఎదుర్కొంటున్నాడు.



# కోర్టుల్లో లింగ వివక్షకు తావు లేకుండా సుప్రీంకోర్టు 'హ్యాండ్‌బుక్'

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** న్యాస్థానాల్లో కేసుల విచారణ, తీర్పుల్లో భాగంగా మహిళల పట్ల లింగ వివక్ష లేకుండా చూసే విషయంలో కీలక ముందడుగు పడింది. విచారణ సందర్భంగా మహిళల ప్రస్తావనలో వాడాల్సిన పదాలు, వాక్యాలకు సంబంధించి సుప్రీంకోర్టు ఓ హ్యాండ్‌బుక్‌ను విడుదలచేసింది. కోర్టు తీర్పుల సమయంలో అనుచిత పదాలు వాడకుండా ఉండేందుకు న్యాయమూర్తులకు తగు సూచనలు చేసింది. 'హ్యాండ్‌బుక్ ఆన్ కంబాటింగ్ జెండర్ స్టీరియోటైప్స్' పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్ర చూడ్ పుస్తకాన్ని విడుదల చేశారు. న్యాయస్థానాలు గతంలో ఇచ్చిన తీర్పుల్లో మహిళలను ప్రస్తావిస్తూ చేసిన అనేక అనుచిత పదాలను అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'కోర్టు తీర్పుల్లో మహిళలపై వివక్ష చూపే విధంగా వాడే పదాలు సరైనవి కావు, అయితే ఆ తీర్పులను విమర్శించడం ఈ పుస్తకం ఉద్దేశం కాదు. లింగత్వానికి సంబంధించి మూసపద్ధతులు ఎలా ఆచరణలో ఉన్నాయో చెప్పేందుకే ఈ పుస్తకం' అని జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. లింగ వివక్షకు నిర్వచనం, న్యాయాధికారుల్లో అవగాహన పెంచడమే ఈ హ్యాండ్‌బుక్ లక్ష్యమని జస్టిస్ డివై చంద్ర చూడ్ పేర్కొన్నారు. మహిళలపై మూసధోరణిలో వాడే పదాలను గుర్తించేందుకు న్యాయమూర్తులకు ఇది ఉపయోగ పడుతుందన్నారు. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఇది అందు బాటులో ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి వెల్లడించారు.



# కోటలో వరుస ఆత్మహత్యలు.. మరో విద్యార్థి బలవన్మరణం

**కోటా, ఆగస్టు 16:** రాజస్థాన్‌లోని కోటలో విద్యార్థుల వరుస ఆత్మ హత్యలు కలవరపెడుతున్నాయి. మంగళవారం రాత్రి ఐఐటి జెఇఇకి సిద్ధమవుతోన్న మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో ఈ యేడాదిలో ఇప్పటివరకు ఆత్మ హత్య చేసుకున్న వారి సంఖ్య 20కి చేరింది. ఈ నెలలో ఇది నాలుగోది కావడం ఆందోళన కలిగించే అంశం. బిహార్‌లోని గయ ప్రాంతానికి చెందిన 18యేళ్ల వాల్మీకి జాంగిడ్, ఇంజినీరింగ్ ప్రవేశపరీక్షకు సిద్ధమవుతున్నాడు. దానికోసం గత యేడాది కోటాలోని శిక్షణా కేంద్రంలో చేరాడు. ప్రవేశపరీక్షకు సిద్ధమవుతోన్న అతడు, మంగళవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే అతడి మృతికి గత కారణాలు తెలియాల్సి ఉంది. వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన 'కోటా'లో పొరుగు రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు. ఈ యేడాది దాదాపు 2.5 లక్షల మంది అక్కడ శిక్షణ తీసుకుంటున్నట్లు అంచనా. ఈ క్రమంలోనే అక్కడ విద్యార్థుల ఆత్మ హత్యలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది 15 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడగా, ఈ యేడాది ఇప్పటికే ఆ సంఖ్య 20కి చేరడం విశేషం. అంతకు ముందు కూడా పదుల సంఖ్యలో ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. వీటితో పాటు అనేక ఘటనల్లో విద్యార్థులు ఆత్మహత్యకు యత్నించిన సందర్భాలూ ఉన్నాయి. అయితే ఒత్తిడితోనే ఇలా బలవన్మరణానికి పాల్పడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ ఆత్మ హత్యలు తగ్గించేందుకు రాజస్థాన్ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. కోటాలోని విద్యార్థుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచింది.

# చైనా చేతికి అమెరికా కాంగ్రెస్ ప్రతినిధి రహస్యాలు!

**వాషింగ్టన్, ఆగస్టు 16:** తన ఇ-మెయిల్స్‌ను చైనా గూఢచారులు హ్యాక్ చేశారని ఎఫ్‌బిఐ వెల్లడించినట్లు అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు డాన్ బేకన్ వెల్లడించారు. దీంతో వ్యక్తిగత, ప్రచారానికి సంబంధించిన సున్నితమైన సమాచారం చోరీకి గురైనట్లు సోషల్ మీడియా వేదికగా ఆయన తెలిపారు. డేటా అంతా హ్యాక్ అయినట్లు ఎఫ్‌బిఐ తనను హెచ్చరించినట్లు బేకన్ పేర్కొన్నారు. దాదాపు నెల నుంచి చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ తన ఖాతాలను యాక్సెస్ చేసిందని తెలిపారు. తమ సాఫ్ట్‌వేర్‌లోని కొన్ని లోపాలను హ్యాకర్లు వినియోగించుకొంటున్నారని మైక్రోసాఫ్ట సంస్థ గత నెలలో ప్రకటించిన సమయంలో తన మెయిల్స్ కూడా హ్యాక్ అయినట్లు బేకన్ చెప్పారు. హ్యాక్ అయిన మెయిల్స్‌లో బ్యాంకింగ్, రాజకీయ వ్యూహాలు, విరాళాల సేకరణ ప్రచార కార్యక్రమాల వివరాలు ఉన్నట్లు వెల్లడించారు. 'ఈ సైబర్ ఆపరేషన్‌లో ఇతర బాధితులు కూడా ఉన్నారు. చైనాలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వంతో మాకు స్నేహం లేదు. వారు చాలా ఎక్కువగా సైబర్ గూఢచర్యానికి పాల్పడుతున్నారు' అని బేకన్ అన్నారు. తైవాన్‌కు బహిరంగంగా మద్దతు ఇవ్వడం కారణంగా చైనా తమను లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. అమెరికా ప్రతినిధుల మెయిల్ ఖాతాలకు లక్ష్యంగా చేసుకున్నట్లు గతంలోనూ కూడా కథనాలు వచ్చాయి. దేశ వాణిజ్య కార్యదర్శి గినా రైమోండో, చైనాలోని అమెరికా రాయబారి నికోలస్ బర్న్స్‌తో సహా సీనియర్ అధికారులకు సంబంధించిన వేలాది మెయిల్స్‌ను హ్యాక్ చేసిన విషయం ఇటీవల వెలుగులోకి వచ్చింది. తాజాగా డాన్ బేకన్ చేస్తున్న ఆరోపణలను చైనా రాయబార కార్యాలయం తోసిపుచ్చింది. అగ్రరాజ్యం తమపై నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని, తైవాన్‌కు ఇటీవల ఆయుధాలను ఎగుమతి చేసి చైనా సార్వభౌమాధికారాన్ని భంగపర్చే ప్రయత్నం చేస్తోందని వ్యాఖ్యానించింది.



# రైల్వేప్రాజెక్టులకు రూ.32,500 కోట్లు

## కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 32,500 కోట్ల రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ప్రధాని అధ్యక్షతన జరిగిన కేబినెట్‌సమావేశంలో రైల్వేశాఖలోని ఏడు కీలకప్రాజెక్టులకు అనుమతినిచ్చింది. నూరుశాతం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఈప్రాజెక్టులు అమలవుతాయి. రైళ్ల రాకపోకల రద్దీని క్రమబద్ధీకరించి మల్టీ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసే ప్రతిపాదనలున్నాయి. మొత్తం తొమ్మిది రాష్ట్రాల్లోని 35 జిల్లాలపరిధిలో ఈ కొత్త ప్రాజెక్టులుంటాయి. ఉత్తరప్రదేశ్ బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలపరిధిలో మొత్తం 2339 కిలోమీటర్లమేర ఈప్రాజెక్టులు అమలవుతాయి. ఈ ప్రాజెక్టులవల్ల 7.06 కోట్ల పనిదినాలు కార్మికులకు కల్పించవచ్చని కేబినెట్ తెలిపింది. గోరఖ్‌పూర్ కంటోన్మెంట్ వాల్మీకినగర్ ట్రాక్ డబ్లింగ్, సోన్‌నగర్; అండల్ మల్టీట్రాకింగ్‌ప్రాజెక్టు, నెర్గుండి బారంగ్ ఖుర్దారోడ్ విజయనగరం, ముధ్కేడ్, మేడ్చల్, మహబూబ్‌నగర్ ధోన్ డబ్లింగ్‌పనులు, గుంటూరు బీబీనగర్ డబ్లింగ్, చోపాన్ చునార్ డబ్లింగ్, సమాఖియాలి, గాంధీధామ్‌వద్ద లైన్ల ట్రిప్లింగ్ వంటి వాటికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టువల్ల ఆహార ధాన్యాలు, ఎరువులు, బొగ్గు, సిమెంట్; ఫ్లైయాష్, ఇనుము, శుద్ధిచేసిన ఉక్కు, క్లింకర్లు, ముడిచమురు, లైమ్‌స్టోన్, వంటనూనెలు వాటి రవాణా సులభతరం అవుతుంది.

# హిమాచల్, ఉత్తరాఖండ్‌లో కుంభవృష్టి, 66 మంది మృతి



**డెహ్రాడూన్, ఆగస్టు 16:** ఉత్తరాదిన వర్షాలు, వరదలు మరోసారి ముంచెత్తుతున్నాయి. వీటికి తోడు కొండచరియలు విరిగిపడడంతో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 66 మంది మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. వారిని రక్షించడానికి, శిథిలాల నుంచి మృతదేహాలను బయటకు తీయడానికి సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. వర్షాల కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో అత్యధిక మరణాలు సంభవించాయని, ఈ నెల 13న భారీ వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి 60 మంది మరణించారని ఆ రాష్ట్ర సిఎం సుఖ్వందర్ సింగ్ సుఖు తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్‌లో మరో నాలుగు రోజుల్లో ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అంచనావేసింది. దాంతో ప్రజలంతా బిక్కుబిక్కుమంటున్నారు. కాగా సిమ్లా, జోషిమఠ్‌లో ఇళ్ల నేలకూలి అధిక ప్రాణనష్టం జరుగుతోంది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో శిథిలాల నుంచి మూడు మృతదేహాలను రెస్క్యూ సిబ్బంది వెలికితీశారు. సిమ్లాలో కూలిన శివాలయం శిథిలాల నుంచి ఒక మృతదేహాన్ని బయటకు తీశారు. నగరంలో కొండచరియలు విరిగిపడడంతో తాజాగా మరో ఇద్దరు మరణించారని అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరం కారణంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు విద్యాశాఖ సెలవు ప్రకటించింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీతో పాటు పోలీసులు సమ్మర్‌హిల్ వద్ద రెస్క్యూ ఆపరేషన్‌లను తిరిగి ప్రారంభించాయని సిమ్లా డిప్యూటీ కమిషనర్ ఆదిత్య నేతి తెలిపారు.



# కేజ్రీవాల్‌కు బర్త్‌డే విషెస్ చెప్పిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ పుట్టిన రోజు ఆగస్టు 16. ఈ యేడాది ఆయన 56వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కేజ్రీవాల్‌కు పలువురు రాజకీయ నేతలు బర్త్‌డే విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ సిఎంకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేజ్రీవాల్ ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు జీవించాలని ప్రధాని ఆకాంక్షించారు. అయితే మోడీ ట్వీట్‌కు కేజ్రీవాల్ బదులిచ్చారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినందుకు ధన్యవాదాలు తెలియచేశారు. ఇక ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, పంజాబ్ సిఎం భగవంత్ మాన్, ఆదిత్య ఠాక్రే, రాజీవ్ శుక్లాతో తదితరులు కేజ్రీవాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మనీష్ సిసోడియాను మిస్ అవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'ఈ రోజు నా పుట్టిన రోజు. చాలా మంది నాకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అందరికీ ధన్యవాదాలు. కానీ నేను మనీష్‌ను చాలా మిస్ అవుతున్నాను. ప్రస్తుతం అతను తప్పుడు కేసులో జైలులో ఉన్నారు. ఈ రోజు మనమందరం ప్రతిజ్ఞ చేద్దాం. భారత్‌లో పుట్టిన ప్రతి బిడ్డకు ఉత్తమమైన, నాణ్యమైన విద్యను అందించడానికి మా శక్తి మేర ప్రయత్నిస్తాం. అది పటిష్ట భారత్‌కు పునాది వేస్తుంది. అది భారత్‌కు నంబర్ వన్‌గా తీర్చిదిద్దాలనే మన కలను సాకారం చేసుకోవడంలో సహాయపడుతుంది. అది మనీష్‌ను కూడా సంతోష పరుస్తుంది' అని పేర్కొన్నారు. కాగా ఢిల్లీలోని ప్రభుత్వం అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై నియంత్రణ కోసం తీసుకొచ్చిన చట్టం కారణంగా కేజ్రీవాల్ సర్కార్, కేంద్ర ప్రభుత్వం మధ్య కొంతకాలంగా ఘర్షణ వాతావరణం నెలకొన్న విషయం విదితమే. ఇప్పటికే గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ కేపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ బిల్లు- 2023' లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం పొందింది. ఇక రాష్ట్రపతి సంతకంతో బిల్లు చట్టరూపం దాల్చనుంది.

# అమెరికా సైనికుడే

## మా శరణుకోరివచ్చాడు: ఉత్తరకొరియా

**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 16:** ఉభయ కొరియాల మధ్య ఉన్న సంయుక్త గస్తీ నిర్వహణ ప్రాంతం నుంచి అక్రమంగా తమ దేశంలోకి ప్రవేశించిన అమెరికా సైనికుడు ట్రావిస్ టి.కింగ్‌పై ఉత్తరకొరియా ఆసక్తికర ప్రకటన చేసింది. అమెరికా సైన్యంలోని అమానవీయ ప్రవర్తన, జాతి వివక్ష కారణంగానే తాను సరిహద్దులు దాటి ఉత్తర కొరియాలోకి ప్రవేశించినట్లు ట్రావిస్ కింగ్ చెప్పాడని పేర్కొంది. ఈ మేరకు ఉత్తరకొరియా తొలిసారి అమెరికా సైనికుడిపై అధికారిక ప్రకటన చేసింది. ట్రావిస్ ఉద్దేశపూర్వకంగానే ఉత్తరకొరియాలో నివసించేందుకు సరిహద్దులు దాటినట్లు ప్యాంగ్యాంగ్ దర్యాప్తు బృందాలు కూడా నిర్ధారించాయి. 'అతడు అమెరికా సైన్యంలో అమానవీయ పరిస్థితులు, వివక్షతో బాధపడిన ఉత్తరకొరియాలో ఉండేందుకు సరిహద్దులు దాటినట్లు దర్యాప్తులో తేలింది. అతడు డిపిఆర్‌కె (ఉత్తరకొరియా)లో లేదా మరేదైనా మూడో దేశంలో శరణార్థిగా ఉండేందుకు సానుకూలంగా ఉన్నాడు' అని పేర్కొన్నారు. అతడి విషయంలో ప్యాంగ్యాంగ్ ఏం నిర్ణయం తీసుకుందో మాత్రం వెల్లడించలేదు. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన అతడిని విచారించి శిక్షిస్తారా అనే విషయంలో స్పష్టత లేదు. జులై 18వ తేదీన కొందరు సందర్శకుల బృందంతో కలిసి 23యేళ్ల ట్రావిస్ సంయుక్త గస్తీ ప్రాంతానికి చేరుకొన్నాడు. అక్కడి నుంచి అతడు ఉత్తరకొరియాలోకి పారిపోయాడు. అతడిని ఉత్తరకొరియా నుంచి విడిపించేందుకు ఐక్యరాజ్యసమితి కమాండ్ సాయంతో అమెరికా యత్నాలు చేస్తోంది. ఈ సంస్థే సరిహద్దు ప్రాంతాన్ని నిర్వహిస్తోంది. దీనికి ఉత్తరకొరియా సైనిక దళాలతో నేరుగా ఫోన్‌లైన్లు ఉన్నాయి. తాజాగా ఉత్తరకొరియా ప్రకటనపై పెంటగాన్ అధికారి మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను వాడి ట్రావిస్‌ను సురక్షితంగా ఇంటికి చేర్చడమే తమ ప్రాధాన్యమని తెలిపారు.



# వరదప్రాంతాల్లోపర్యటించాలని మంత్రులకు పంజాబ్ సిఎం ఆదేశం


**ఛండీఘర్, ఆగస్టు 16:** వరద పీడితప్రాంతాల్లోపర్యటించి ప్రజలకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల అమలుతీరును పరిశీలించాలని పంజాబ్‌ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ తన కేబినెట్‌మంత్రులను ఆదేశించారు. రక్షణ,పునరావాస కార్యక్రమాలపై నివేదిక ఇవ్వాలనికోరారు. హోషియార్‌పూర్, రూప్‌నగర్, గురుదాస్‌పూర్ జిల్లాల్లో తీవ్రంగా వరదలు సంభవించిన సంగతి తెలిసిందే. వీటికితోడు భారీ వర్షాలతో వరదలు మరింత ఉధృతం అయ్యాయి. హోషియార్‌పూర్,రూప్‌నగర్, గురుదాస్‌పూర్‌జిల్లాలు భాక్రా, పాంగ్ రిజర్వాయర్లనుంచి అదనపు నీరు రావడంతో ఈజిల్లాలు వరదనీటితో నిండిపోయాయి. సట్లెజ్‌నదిపై ఉన్న భాక్రా డ్యామ్, బియాస్‌నదిపై ఉనన పాంగ్ డ్యామ్‌లు రెండూ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉన్నాయి. భారీ వర్షాలకు ఈరెండు డ్యామ్‌లనుంచి వరదనీరు వెల్లువలా వచ్చిపడింది. అధికారులు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో రక్షణ చర్యలుప్రారంభించారు. ముఖ్యమంత్రిమాన్ తన మంత్రులను ఈ వరదపీడితప్రాంతాల్లో పర్యటించాలని, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను పర్యవేక్షించాలని సూచించారు. అలాగే గురుదాస్‌పూర్, అమృత్‌సర్, హోషియార్‌పూర్; కపర్తులా, తరన్‌తరన్ జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల వాసులు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. డ్యామ్‌లనుంచి నీరు విడుదలయిన త్వాత లోతట్టుప్రాంతాల్లోకి వస్తుందని, అనేక గ్రామాలు బియాస్, సట్లెజ్‌నది పరీవాహకప్రాంతంలోమునిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం హెచ్చరించింది. కేబినెట్‌మంత్రులు హర్భజన్‌సింగ్, బ్రామ్‌శంకర్ జింపా తాండా ఉర్మార్, హోషియార్‌పూర్ జిల్లాల్లో పర్యటించి వరదపరిస్థితిని పరిశీలించారు.



# త్రిపోలి ఘర్షణల్లో 27 మంది మృతి

## 106 మందికి తీవ్ర గాయాలు

**త్రిపోలి(లిబియా), ఆగస్టు 16:** రాజధాని నగరం త్రిపోలిలో రెండు సాయుధ గ్రూపులమధ్య తలెత్తిన ఘర్షణల్లో 27 మంది చనిపోగా సుమారు వందమందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. దేశ అత్యవసర సర్వీసుల విభాగం ఒక ప్రకటనచేస్తూ ఘర్షణల్లో 106 మంది గాయపడినట్లు తెలిపింది. రెండురోజులక్రితం ఈఘర్షణ ప్రారంభం అయింది 444 బ్రిగేడ్ కమాండర్ మహ్మద్ హంజాను అదుపులోనికి తీసుకున్నారు. త్రిపొఒలిలోని ప్రధాన మిటిగా ఎయిర్‌పోర్టునుంచి ఆయన ప్రయాణించేందుకు వెళుతుండగానే ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ బ్రిగేడ్‌కు ప్రధానప్రత్యర్థిగా ఉన్న స్పెషల్ డిటర్రెన్స్ ఫోర్స్ ఎయిర్‌పోర్టులో హంజాను అదుపులోకి తీసుకుంది. హంజాను అదుపులోకి తీసుకోవడానికి గల కారణాలను మాత్రం వెల్లడించారు. దీనితో ఒక్కసారిగా ఘర్షణలు వెల్లువెత్తాయి. ఘర్షణలు పెరిగి పెద్దవయి పోయాయి. త్రిపోలిలో అన్ని మిలిటరీ కార్యకలాపాలను నిలిపివేయాలని మిలిటరీయూనిట్లను తమ బ్యారక్‌లకు పంపించేయాలన్న డిమాండ్ వస్తోంది. అలాగే ప్రభుత్వ ప్రైవేటు ఆస్తుల విధ్వంసంపూఐ నివేదిక ఇవ్వాలని నేషనల్ యూనిటీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇందుకు సంబంధించి పరిహారం కూడా చెల్లించాలనినిర్ణయించింది. త్రిపోలిలో జరుగుతున్న ఘర్షణల సంఘటనలను అదుపులోకి తీసుకువచ్చామని, పరిస్థితి అదుపులో ఉందన్నారు.



# మంత్రిపై ఆరోపణలు చేసిన మహిళాకోచ్ సస్పెన్షన్



**ఛండీఘర్, ఆగస్టు 16:** హర్యానా మంత్రి సందీప్‌సింగ్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులు చేసిన మహిళా కోచ్‌ను విధులనుంచి సస్పెండ్‌చేసారు. నియమ నిబంధనలను అతిక్రమించి వ్యవహరించారని సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. హర్యానా క్రీడల విభాగం డైరెక్టర్ యశేంద్రసింగ్ ఈనెల 11వ తేదీ ఈ ఉత్తర్వులు జారీచేసారు. అయితే సస్పెన్షన్‌కు అసలు కారణం మాత్రం వివరించలేదు. అయితే అధికార వర్గాలు మాత్రం ఆమను సస్పెన్షన్‌లో ఉంచడానికి కారణం క్రమశిక్షణా రాహిత్యమని, విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆమె పేర్కొన్నారు. జూనియర్ అథ్లెటిక్‌కోచ్ సేవలు సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లోపేర్కొన్నారు. సస్పెన్షన్‌కాలంలో నిబంధనల ప్రకారం ఆమెకు రావాల్సిన అలవెన్సు అందుతుందని పేర్కొన్నారు. తనను విధులనుంచి తొలగించినాకూడా తాను తనకు జరిగిన అన్యాయంపై పోరాటంచేస్తానని మహిళా కోచ్‌ప్రకటించింది. సస్పెన్షన్‌పై కోర్టుకు వెళతానని ప్రకటించింది. మీడియాకు మొత్తం తెలుసునని, తన సస్పెన్షన్‌కు కారణం కూడా చెప్పలేదన్నారు. నేను ఏ ఒక్కరి బానిసను కాదని, ఒక్క అడుగు కూడా వెనక్కి వేయనని, నన్ను విధులనుంచి తొలగించినా సరే తన హక్కులకోసం పోరాటంచేస్తానని ఆమె ప్రకటించింది. హాకీ ఇండియా మాజీకెప్టెన్, మొదటిసారి ఎమ్మెల్యే అయిన సందీప్‌సింగ్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఈ మిహిళాకోచ్ ఆరోపించింది. గత ఏడాదే ఐపిపి 354, 354ఎ, 354బి, 342, 506 సెక్షన్లకింద మంత్రిపై కేసులు నమోదు చేసారు. తర్వాతపోలీసులు ప్రత్యేక దర్యాప్తుబృందం సిట్‌ను నియమించారు. సింగ్ తనకు కేటాయించిన క్రీడల శాఖను వదులుకున్నారు. నైతికంగా మంచిది కాదనే తాను వదులుకున్నట్లు తెలిపారు.

# తెలంగాణ వైతాళికుడు సురవరం

## సంఘసంస్కర్త, పరిశోధకునిగా మేటి వ్యక్తి: మంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 16 ప్రభాతవార్త:** తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప్‌రెడ్డి పాత్రికేయుడిగా, పరిశోధకుడిగా సాహితీవేత్తగా, కవిగా, రచయితగా, న్యాయవాదిగా, సంఘసంస్కర్తగా, ఎమ్మెల్యేగా ఇలా ఎన్నో పాత్రలు తన్మయ సమయంలో పోషించిన గొప్ప మహనీయుడని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కొనియాడారు. అనేక రకాల దక్షతలను ఏకకాలంలో కలిగిన వ్యక్తి సురవరమని, ఇలాంటి వారు తెలుగు నేలపై మరొకరు లేరని ఆయన అన్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లో పునర్నిర్మించిన టీయూడబ్ల్యూజే కార్యాలయం, సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియం ప్రారంభోత్సవంలో మంత్రి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలశాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ 58 యేళ్లకే సురవరం మృతి చెందడం దురదృష్టకరమన్నారు. ఆయన దృష్టికోణంపై రెండు సంకలనాలు తీసుకువచ్చామని, మూడో సంకలనంలో మలి దశ తెలంగాణ ఉద్యమం, సాంఘిక రాజకీయ చైతన్యాన్ని ఇందులో పొందుపరచడం జరిగిందన్నారు. ఆయన సేవా కార్యక్రమాలు తర్వాత తరానికి అందించేలా చేయడంలో ఆనాటి వారు విఫలం చెందారని చెప్పారు. 12 మంది కవులు, సాహిత్యకారులతో కలిసి సురవరం సమాచారం సేకరించి సంకలనాలలో పొందుపరిచామని మంత్రి చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టుల యొక్క భవితవ్యం వారి కర్తవ్య నిర్వహణ కత్తిమీద సాములాంటిదని విచారం వ్యక్తం చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు, భావజాల వ్యాప్తికి ఈ సురవరం ప్రతాప్‌రెడ్డి హాల్ ఉపయోగపడే కేంద్రమన్నారు. రాష్ట్ర మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తనమీద ఎంతోమంది కుట్రలు, కుతంత్రాలు పన్నారని అవి వారికే తగులుతాయన్నారు. నిజాయితీగల వ్యక్తులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని ఇందుకు తానే నిదర్శనమన్నారు. తాను మాత్రం ఆనాటి నుంచి నేటి వరకు సీఎం కేసీఆర్‌ను నమ్ముకుని ఉన్నానని, ప్రాణం ఉన్నంతవరకు కేసీఆర్ వెంటే తన పయనమని మంత్రి స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ళు, ఇండ్ల స్థలాల విషయంలో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ ప్రసంగిస్తూ ఇక్కడి సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియం భావప్రకటన స్వేచ్ఛకు గౌరవం ఇచ్చే వేదికని చెప్పారు. సభకు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించగా సభలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి కుమారుడు కృష్ణవర్ధన్ రెడ్డి, రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్ అశోక్‌రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్రఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నంగునూరి శేఖర్, విరాహత్‌అలీ, సీనియర్ జర్నలిస్టులు సోమసుందర్, వై.నరేందర్‌రెడ్డి, కల్లూరి సత్యనారాయణ, ఐ.వి.సుబ్బారావు, చందుజనార్ధన్, మాజీద్‌లు పాల్గొన్నారు.


బుధవారం బషీర్‌బాగ్‌లో ప్రతాప్‌రెడ్డి హాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

## ఈ వానాకాలం నుంచే ధాన్యం లారీలకు జిపిఎస్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రైతుల నుండి ధాన్యం సేకరణను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు అవసరమైన రవాణా వ్యవస్థకు జీపీఎస్ ట్యాగింగ్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం తరలింపు కోసం, తదుపరి అక్కడ మిల్లింగ్ చేసిన బియ్యాన్ని గోదాములకు తరలించేందుకు వినియోగించే లారీలు తదితర వాహనాలకు ప్రదీదానికి జీపీఎస్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుల్ల ధాన్యం, బియ్యం విషయంలో పక్కదారి పట్టకుండా చూడొచ్చని భావిస్తోంది. దీన్ని ఈ వానాకాలం మార్కెటింగ్ సీజను నుంచే అమల్లోకి తీసుకురావాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## పెండింగ్ వేతన బకాయిలు మంజూరు చేయాలి

### మంత్రి హరీష్ రావుకు టీటీజీడీఏ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనా సుపత్రుల్లో పనిచేస్తున్న టీచింగ్ డాక్టర్ల పెండింగ్ వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యుల సంఘం(టీటీజీడీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ నేతలు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకి విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యఓఉలు డాక్టర్ అన్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జలగం తిరుపతి రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కిరణ్ మాదాల బుధవారం మంత్రి హరీష్ రావును కలిసి తమకు పెండింగ్‌లో ఉన్న 56 నెలల వేతన పెండింగ్ బిల్లులను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బోధనాసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులకు 2016 జనవరి నుంచి 2020 ఆగస్టు వరకు 56 నెలల వేతన బకాయిలు రావల్సి ఉందని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ఫైల్ ఆర్థిక శాఖ మరియు వైద్య, ఆరోగ్య శాఖలో మంత్రి సంతకం అయిన తరువాత ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లిందని తెలిపారు. గత 8 నెలలుగా ఫైలు అక్కడే ఉండటంతో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావును కలిసి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి సీఎం గారితో తానే స్వయంగా మాట్లాడి వేతన బకాయిలు ఖచ్చితంగా ఇప్పిస్తానని వైద్యులకు హామీ ఇచ్చారని సంఘం నేతలు తెలిపారు.

## మత్స్యశాఖలోని ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### సిఎం కేసిఆర్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యశాఖలో వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కూనంనేని రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు లేఖ రాశారు. రాష్ట్రంలోని మత్స్య శాఖలో వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న 193 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీఎంకి రాసిన లేఖలో కోరారు. మత్స్య శాఖలో ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్(ఎఫ్ఎఫ్ఓ) ఫిషరీస్ అసిస్టెంట్(ఎఫ్ఏ), ఫిషర్‌మెన్(ఎఫ్ఎం) డాటా ఎంట్రీ ఆపరేటర్(డీఈఓ) గతంలో విడుదల చేసిన నోటిఫికేసన్ ద్వారా మెరిట్ ఆధారంగా నియమితులయ్యారని కూనంనేని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లలు, రొయ్య పిల్లల పంపిణీ, సమీక1త మత్స్య, అభివృద్ధి పథకం, బీఆర్పఈఎంఎంఎస్ 5 మంది మత్స్యకార సంఘల సభ్యులకు సుమారు 38 లక్షల మత్స్య కుటుంబాలకు 4000 మంది మత్స్య రైతులను తయారుచేయడంలో 5100 మత్స్య సకార సంఘాలు ఏర్పాటు చేయడంలో వీరు కీలక పాత్ర పోషించారని తెలిపారు. తొలి ఏడాది రూ. 2,252 కోట్ల విలువైన మత్స్య సంపదను సృష్టించగా అదికాస్త 2022-23లో రూ. 6656 కోట్లకు పెరిగిందని తెలిపారు. ఏడేళ్లల్లో 22.5 లక్షలకు పెరిగిన చేపల ఉత్పత్తి తద్వారా రూ.32వేల కోట్ల మత్స్య సంపద మత్స్యకారులకు అందజేయడంలో కీలక భూమిక పోషించారని ఆయన తెలిపారు. వారి ప్రాధ్యానతను కృషిని గుర్తించి వెంటనే రెగ్యులరైజ్ చేయుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేయాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కూనంనేని కోరారు.

## ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్ల ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్లను ఏర్పాటున చేసే దిశగా తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేసినట్లగానే రాష్ట్రంలో మత్స్య సంపదను పెంచేందుకు, మత్స్యకారులకు ఉపాధి కల్పించే ధ్యేయంగా ఈ ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్ల విధానానికి శ్రీకారం చుడుతోంది. ప్రధానంగా వరద కాలులను కేంద్రంగా చేసుకుని ఈ అభివృద్ధి మండళ్లను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ మత్స్యశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా తొలి దశలో శ్రీరాంసాగర్, మిడ్ మానేరు వరద కాలువను ఎంపిక చేశారు. ఎప్పుడూ నీటితో కళకళలాడే ఈ కాలువ చేపల పెంపకానికి అనుకూలమని భావిస్తోంది. ఈ ప్రాజెక్టుతో నిర్మల్, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలోని దాదాపు 12 వేల మంది మత్స్య కారులకు ఉపాధి లభించడంతో పాటు, 350 కోట్ల రూపాయల విలువైన మత్స్య సంపదను సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది విజయవంతం అయిన తదుపరి కాకతీయ కెనాల్‌కు విస్తరించాలని అధికారులు ప్రతిపాదించారు. కాగా మిడ్ మానేరును ఫిషరీష్ హబ్‌గా మార్చేందుకు అమెరికాకు చెందిన ఫిష్‌ఇన్ అనే సంస్థ 1,000 కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెట్టేందుకు సైతం ముందుకు వచ్చింది. దీంతో ఇక్కడ మత్స్య అభివృద్ధి మండలితో పాటు, కేజ్ కల్చర్‌ను ప్రారంభించేందుకు కసరత్తు జరుగుతోందని మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు.

## నేడు ఎంసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్

### రేపు సర్టిఫికెట్ వెరిఫికేషన్, 23న సీట్ల కేటాయింపు

### సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎంసెట్-2023 స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను నేడు(గురువారం) నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వారికి శుక్రవారం సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని తెలి పారు. అలాగే 19 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించినట్టు పేర్కొన్నారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 23న సీట్ల కేటాయింపు చేయనున్నారు. స్పెషల్ ఫేజ్‌లో మొత్తం45కోర్సుల్లో 19,049సీట్లు అందుబాటులో ఉన్నట్టు ప్రకటించారు. అందులో అత్యధికంగా సీఎస్ఈలో 3034 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## టిక్కెట్ హామీతో నేడు మళ్లీ గులాబీ గూటికి తెల్లం

### పొంగులేటికి బిగ్ షాక్


డా.తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలంలో ప్రముఖ వైద్యనిపుణుడు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆది నుండి ప్రధాన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ నాయకుడు తెల్లం వెంకట్రావు కార్యకర్తల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీని వీడి గురువారం సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు స్వయంగా ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కార్యదర్శి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి బిగ్ షాక్ ఇచ్చినట్లయింది. 2014వ సంవత్సరం ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో డా.తెల్లం వెం కట్రావు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. అప్పటి నుండి ఒక పక్క వైద్య వృత్తిని నిర్వహిస్తూ, మరోపక్క తనదైన శైలిలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడిగా రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాడు. 2018వ సంవత్సరం సార్వత్రిక ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. ఆనాటి నుండి బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ నియోజకవర్గ ఇంచార్జ్‌గా పని చేశారు. ఇటీవల కాలంలో పొంగులేటి బీఆర్ఎస్ పార్టీని విభేదించి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తను కూడా పొంగులేటితో కలిసి గత రెండు నెలల క్రితం ఖమ్మంలో జరిగిన జనగర్జన బహిరంగ సభలో రాహూల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన స్థానికంగా డీసీసీ అధ్యక్షులు, సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను కాదని తనకు ఎమ్మెల్యే టిక్కెట్ రాదని ఆవేదన చెందుతున్న వెంకటరావును మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెంట పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దకు తీసుకెళ్ళి సంప్రదిం పులు జరిపారు. అనంతరం హరీశ్‌రావుతో సంప్రదింపులు జరిపి భద్రాచలం అసెంబ్లీకి టిక్కెట్ ఇస్తామని స్పష్టం చేసినట్లు సమాచారం. అదేవిధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్యను కూడా తిరిగి బీఆర్ఎస్ పార్టీకి రావాలని సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్‌గా పనిచేసిన అపారమైన అనుభవం ఉన్న తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలోకి ఆనాడు వందలాది మంది కార్యకర్తలు చేరారు. అయితే ఇటీవలే పార్టీమారిన అనేక మంది కార్యకర్తలు వెంకట్రావు నిర్ణయంతో అయోమయానికి గురవుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా అనేకమంది సీని యర్ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు పార్టీ విడిచేటప్పుడు ఎవరిని సంప్రదించారు?మరలా పార్టీలోకి రావడానికి ఎవరిఅనుమతి కోరారు?అని ఆగ్రహంవ్యక్తంచేస్తున్నారు. దీనికిసం బంధించి నేడుభద్రాచలం డివిజన్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.

### కార్యకర్తల అభీష్టం మేరకే బీఆర్ఎస్‌లోకి: తెల్లం

భద్రాచలం నియోజకవర్గ మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా.తెల్లం వెంకట్రావు ఇటీవల రాహూల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని రెండు నెలలు గడువకముందే కార్యకర్తల అభీష్టం మేరకు తిరిగి గురువారం సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగడానికి కార్యకర్తలు సహకరించడం లేదని, కార్యకర్తల అభీష్టం మేరకే నడుకుంటేనే నాయకుడిగా కొనసాగుతానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలకు కార్యకర్తలు, ప్రజలు ఆకర్షితులయ్యారని ప్రజాభీష్టం బీఆర్ఎస్ వైపునే ఉందని, అంత ప్రజాదరణ కలిగిన పార్టీని విడిచి తప్పు చేశానని తన తప్పును సరిచేసుకుని కార్యకర్తల అభీష్టం మేరకు తిరిగి సొంత గూటికి చేరుతున్నట్లు తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ పట్ల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సహించలేనివి: మందకృష్ణ మాదిగ



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణమాదిగ

**సికింద్రాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ విషయంలోనే కాకుండా మాదిగల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన పీసీసీ అధ్యక్షుడి తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. పార్సీగుట్టలోని జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కొన్ని రోజుల కిందట రేవంవంత్‌రెడ్డి ఎదుగుదలకు ఒక సందర్భంలో అయన మాటా్లడుతూ సొంత జాతికంటే కంటే మాదిగలే ఎక్కువ అండగా నిలబడ్డారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని అన్నారు. జెడ్‌పీసీ, ఎమ్మెల్సీ, కొడం గల్‌లో మాదిగజాతి అండతోనే గెలిచానని, పీసీసీ అధ్యక్షుడిగా కూడా మాదిగల మద్దతోనే సాధించానని చెప్పారని మందకృష్ణ మాదిగ తెలిపారు. అలాంటి రేవం త్‌రెడ్డి తమపట్ల అవమానకరంగా, అనుచితంగా మాట్లాడడం దారుణమన్నారు. ఎస్సీ వర్గీకరణ జరుపడం కోసం చొరవతీసుకోవాలని కోరడానికి గాంధీభవన్‌కు వెళ్లి వినతి పత్రం సమర్పించిన సందర్భంలో ఎలాంటి సమాధానం చెప్పకుండా తాజాగా ఎస్సీవర్గీకరణ జరుపుతామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వడం విచిత్రంగా ఉందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేయడం రాష్ట్ర ప్రభుత్వం పనికాదని, అది జరగాల్సింది కేంద్రంలోనని తెలిపారు. పార్లమెంట్‌లో మాట్లాడి వర్గీకరణ జరుపడంలో సహకరించకుండానే నేరుగానే వర్గీకరణ జరుపుతామని చెప్పడం విచిత్రమన్నారు. రేవంత్‌రెడ్డి హామీఇస్తే నమ్మడానికి మెము చెవిలో పువ్వులు పెట్టుకోలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోతే రేవంత్‌రెడి కాంగ్రెస్‌లోనే ఉండరని అన్నారు. అనేక పార్టీలు మార్చే రేవంత్‌రెడ్డి వర్గీకరణ కోసం హామీ ఇవ్వడం నవ్వులాటగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి మరోపార్టీ నాయకుడి సహకారంతో సాధించుకోమని సలహ ఇవ్వడం కూడా సమంజసం కాదన్నారు. ఎస్సీవర్గీకరణకు ఏ పార్టీ మాకు సహకరిస్తుందో ఆపార్టీకి అనుకూలంగా ఉంటామని, వర్గీకరణపట్ల సానుకూలంగా లేని పార్టీల తీరును కూడా ఎప్పటికప్పుడు ఎండగడతామని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ అంటే కులం కోసం మాత్రమే ఉద్యమాలు చేయలేదని, మానవీయ కోణంలో అనేక ఉద్యమాలు చేశామని తెలిపారు. కులాలు, మాతాల ప్రస్తావన లేకుండానే ఉద్యమం చేశామన్నారు. పార్లమెంట్‌లో ప్రస్తామిస్తామనో, పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెడతామనో, రాహుల్‌గాంధీతో లేఖ రాయిస్తామని చెప్పి ఉంటే సమంజసంగా ఉండేదన్నారు.కార్యాక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు

## ముగిసిన టెట్ దరఖాస్తుల ప్రక్రియ

### బుధవారం రాత్రి వరకు 2,83,620 దరఖాస్తులు

### సెప్టెంబర్ 15న పరీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)కి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ బుధవారం అర్ధరాత్రి 12 గంటలతో ముగిసింది. టెట్‌కు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చిన నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా 6 జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను బ్లాక్ చేయగా.. బుధవారం మరో 2 జిల్లాలను బ్లాక్‌న చేశారు. మంగళవారం హైదరాబాద్‌తోపాటు వికారాబాద్, ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, గద్వాల జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను బ్లాక్ చేయగా.. బుధవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు జిల్లాల్లో బ్లాక్ చేశారు. బుధవారం రాత్రి 9 గంటల వరకు 2,83,620 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో పేపర్-1కి 80,990 రాగా.. పేపర్-2కి 20,370 వచ్చాయి. రెండు పేపర్లకు 1,82,260 దరఖాస్తులు వచ్చాయి. ఆగస్టు 1న టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 2 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. టెట్ పరీక్షను సెప్టెంబరన 15న నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్ జారీ చేసిన సమయంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 15న పేపర్-1 పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించనున్నారు. ఇక పేపర్-2ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు.

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అరెస్టు

### సమగ్ర శిక్షా ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 16 ప్రభాతవార్త:** నాలుగున్నర దశాబ్ధాలుగా అలుపెరగని పోరాటాలు చేసి అనేక విజయాలను సాధించిన జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తొలిసారిగా హైదరాబాద్‌లో అరెస్టు అయ్యారు. బుధవారం తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సైఫాబాద్‌లోని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగులనుద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తుండగా పోలీసులు అడ్డుకుని బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టు సందర్భంగా పోలీసులకు ఉద్యోగులు, బిసి నాయకులు మధ్య వాగ్వివాదం కొద్దిసేపు తొక్కిసలాట జరిగింది. పోలీసులు జులుం నశించాలని, అక్రమంగా అరెస్టులు చేయడం అన్యాయమని, ఆర్.కృష్ణయ్య నాయకత్వం వర్ధిల్లాలని కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అరెస్టయిన వారిలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జెఏసి చైర్మన్ నీల వెంకటేష్, తెలంగాణ పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, బిసి నాయకులు రాజ్‌కుమార్, భూపేష్‌సాగర్ తదితరులు ఉన్నారు. వీరిని బోల్లారం, సైఫాబాద్ పోలీస్ పోలీస్‌స్టేషన్‌లకు తిప్పినట్లు తెలిసింది. ముట్టడిలో ఉద్యోగులనుద్దేశించి ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సమ గ్ర శిక్షా ప్రాజెక్టులో జిల్లా, మండల, స్కూల్ కాంప్లెక్స్, పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఐఈఆర్‌పిలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు తదితరులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం చెల్లించాలని, మహిళాకాంట్రాక్ట్ ఉద్యోగులందరికి వేతనంతో కూడిన 180రోజులు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలని, విద్యా శాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో వేయిటేజి కల్పించాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, దురదృష్టవశాత్తు మరణిస్తే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.


ఆర్.కృష్ణయ్యను అరెస్టు చేస్తున్న పోలీసులు

## ఎన్టీపీసీ విద్యుత్‌కు నెలాఖరుకు గ్రిడ్‌కు అనుసంధానం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఎన్టీపీసీ నిర్మిస్తున్న 1600 మెగావాట్ల తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు తొలి దశ 800 మెగావాట్ల యూనిట్‌ను ఈ నెలాఖరుకు గ్రిడ్‌కు అనుసంధానం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలి యూనిట్ ద్వారా గత రెండు వారాలుగా 650 మెగావాట్ల వరకూ నిరంతరం విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. ఈ నెల 27వ తేది నుండి 800 మెగావాట్ల పూర్తి స్థాయి సామర్థ్యంతో తొలి యూనిట్‌లో విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు ఎన్టీపీసీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్లాంట్‌లో ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ఈ నెల 27నుండి గ్రిడ్‌కు సరఫరా చేసేందుకు తెలంగాణ లోడ్ డిస్పాచ్ సెంటర్‌నుండి ఇప్పటికే స్లాట్‌ను కూడా పొందింది. ఈ ఎన్టీపీసీ తొలి 800మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్ అందుబాటులోకి వస్తే తెలంగాణలో నిరంతరం పెరుగుతున్న రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చేందుకు వీలుంటుందని విద్యుత్‌పంపిణీ సంస్థలు భావిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో డిమాండ్ పెరగడంతో పవర్‌ఎక్స్ఛేంజీల నుండి విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నాయి. ఎన్టీపీసీ తొలి యూనిట్ ఉత్పత్తిచేసే విద్యుత్ అందుబాటులోకి వచ్చినట్లయితే పవర్‌ఎక్స్ఛేంజీల నుండి కొనుగోలుచేసేఅవసరముండదని తెలంగాణవిద్యుత్‌పంపిణీసంస్థలు భావిస్తున్నాయి.

## ఎస్‌బిఐకి కొత్తగా మరో 300 బ్రాంచ్‌లు: సంస్థ చైర్మన్ దినేష్ ఖరా

**హైదరాబాద్,ఆగస్టు 16, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వ్యాప్తంగా ఎస్‌బిఐ మరో 300 కొత్త బ్రాంచ్‌లను ప్రారంభించనుంది. ప్రస్తుతం ఎస్‌బిఐకు దేశ వ్యాప్తంగా 22,405 బ్రాంచ్‌లు, 235 విదేశీ బ్రాంచ్‌లు, కార్యాలయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎస్‌బిఐ చైర్మన్ దినేష్ ఖరా ఒక ప్రకటనలో తమ సంస్థ డిజిటల్ కార్యకలాపాలను విస్తరించాలని చూస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దాదాపు మరో 300 బ్రాంచ్‌లను తెరవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అవి ఎక్కడ అవసరం అనేది త్వరలోనే గుర్తించి, తగు నిర్ణయాన్ని తీసుకుంటామని చెప్పారు. మరింత మంది బిజినెస్ కరస్పాండెంట్‌లను కూడా నియమించుకుంటామని వివరించారు. కాగా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బి నికర వడ్డీ మార్జిన్ దాదాపు 3.5 శాతంగా ఉంటుందని తెలిపారు. ఎన్‌పీఏలు తగ్గడం, రుణాలు పెరగడం, అధిక వడ్డీ రేటు కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 16,884కోట్ల లాభాన్ని సాధించిందని వెల్లడించారు. ప్రస్తుత 2023-24 ఆర్థికసంవత్సరంలో జూన్‌నెలతో ముగిసిన మొదటి త్రైమాసికానికిగాను 16,884కోట్ల రూపాయల నికరలాభంతో సరికొత్త రికార్డు నెలకొల్పిందన్నారు గత ఆర్థిక సంవత్సరం 2022-23లో ఇదే కాలానికి 6,068 కోట్ల రూపాయల మేర నికరలాభం రాగా, దాంతో పోలిస్తే ఈ ఏడాది దాని కంటే రెండింతలకు పైగా 178 శాతం చొప్పున నికర లాభంలో వృద్ధి కనపరచినట్లు పేర్కొన్నారు. గత నెలతో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ ఏకీకృత నికర లాభం 18,537 కోట్ల రూపాయలుకాగా, ఆదాయం 1,32,333కోట్ల రూపాయలుగా నమోదైందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ నెల వరకూ బ్యాంక్ మొత్తం ఆదాయం 1,08,039 కోట్ల రూపాయలకు పెరిగినట్లు చెప్పారు. గత ఏడాది ఇదే కాలానికి గడించిన రాబడి 74,989 కోట్ల రూపాయలుగా నమో దైంది. ఇక బ్యాంక్ స్థూల వడ్డీ ఆదాయం 95,075 కోట్ల రూపాయలకు చేరింది. గతఏడాది ఇదే కాలానికి 72,676కోట్ల రూపాయలుగా ఉంది. నికర వడ్డీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 24.7శాతం వృద్ధితో 38,905కోట్ల రూపాయలుగా, నికర వడ్డీ మార్జిన్ 0.24 శాతం పెరుగుదలతో 3.47శాతానికి ఎగబాకినట్లు చైర్మన్ ఖారా తెలిపారు.

## బిఆర్ఎస్‌ది పేగు బంధం..ప్రతిపక్షాలది ఓటు బంధం: బోధన్‌లో కవిత

**నిజామాబాద్, ఆగస్టు16, ప్రభాతవార్త:** ప్రజలతో బిఆర్ఎస్ పార్టీది పేగుబంధమని, ఇతర పార్టీలు, ప్రతిపక్షాలది కేవలం ఓటు బంధం మాత్రమేనని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బుధవారం బోధన్ నియోజకవర్గంలోని వివిధ కార్యక్రమాల్లో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి బాటలు వేసిన షకీల్ అహ్మద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఉద్యోగ ప్రకటనలు ఇచ్చే కేసీఆర్‌కావాలా, నిరుద్యోగులను పెంచే కాంగ్రెస్‌పార్టీ కావాలో యువత తేల్చుకోవాలని ఆమె సూచించారు. తాము కంటివెలుగు ఇస్తే కాంగ్రెస్ పార్టీ కరెంటు కోతలు ఇస్తారని ఆమె విమర్శించారు. దశాబ్దాలు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్, పేద ప్రజలకు ఏమి చేసిందో రాహుల్ గాంధీ చెప్పాలని ఆమె అన్నారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు 750 రూపాయలు మాత్రమే పింఛన్‌గా ఇస్తున్నాయని, తెలంగాణలో నాలుగు వేల రూపాయలు అందిస్తున్నట్లు చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర చేయడం వెయ్యి ఎలుకలను తిన్న పిల్లి హజ్ యాత్రకు వెళ్లినట్లుందని ఆమె అన్నారు. బోధనలో కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం చూస్తుంటే షకీల్ విజయయాత్రలా ఉందని పేర్కొన్నారు . బోధన్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కవిత పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఎఆర్ఆర్ గార్డెన్స్ నుంచి కవిత, ఎమ్మెల్యే షకీల్, బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎఫ్ గ్రాండ్ ప్రాంగణంలో జరిగిన బిఆర్ఎస్‌కార్యకర్తలసమావేశంలో కవిత, షకీల్ తదితరనేతలు పాల్గొన్నారు.

## సామాన్యులు సైతం తలెత్తుకొని తిరగాలని కోరుకున్న గద్దర్

### సంస్మరణ సభలో ఆచార్య కొలకలూరి ఇనాక్



బుధవారం జరిగిన గద్దర్ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న కొలకలూరి ఇనాక్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 16 ప్రభాతవార్త:** సామాన్యులు సైతం తలెత్తుకొని తిరగాలని కోరుకున్న వ్యక్తి గద్దర్ అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. తెలంగాణ పోరాట సమితి, తెలంగాణ అమరవీరుల జెఏసి, ప్రజ్ఞాగ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో గద్దర్ సంస్మరణ సభ బుధవారం చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయంలో జరి గింది. ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ సామాన్యులు ఎల్లకాలం సామా న్యులుగా ఉండిపోకూడదు, అందరితో పాటు తలెత్తుకుని తిరగాలనే భావనతో గద్దర్ ఉండేవారని, అసమానతలు, పీడనలు, దోపిడి లేని సమాజాన్ని గద్దర్ కోరుకున్నాడని అన్నారు. సాహితీ సంపన్నులైన గద్దర్ మన మధ్యలేక పోయినా ఆయన పాటలు, జ్ఞాపకాలుంటాయని, ఆయన స్ఫూర్తితో దేశసేవలో పనిచేద్దామన్నారు. గద్దర్‌ను తలచడం అంటే మనలను మనం తలుచుకోవడమేనని అన్నారు. సమాజ మనుగడ సాగాలంటే అందరం బాగుండాలని, కుల మతాల హెచ్చుతగ్గులు ఉండరాదని, దోచుకునేవారు ఉండకూడదని గద్దర్ భావించి దాన్నే తన పాటల్లో చెప్పారనిఅన్నారు. దళితసేన జాతీయ నాయకులు డాక్టర్ జేబీ.రాజు, నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, నిర్వా హకులు కోళ్ళ సుధాకర్, పాత శివకుమార్(జగన్), ప్రఫుల్‌రాంరెడ్డి, తేజాస్వరూప్ ప్రతాపనేని, జానకీ సుధాకర్, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శాగంటి అయోధ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### మంత్రి హరీష్ రావుకు పీఆర్‌టీయూ టీఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో గత 14 నెలలుగా ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని పీఆర్‌టీయూ టీఎస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి వైద్య, ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి టి హరీష్ రావుకు ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయులకు సంబంధించి గత 14 నెలలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్స్, మెడికల్ బిల్స్, సెలవు వేతనాలు, జడ్‌పీజీపీఎఫ్ అండ్ టీఎస్ జీఎల్ఐ బిల్లులు, పెండింగ్ డీఏ ఏరియర్స్, సీపీఎస్ పీఆర్‌సీ పెండింగ్ ఏరియర్స్ లాంటి అన్ని పెండింగ్ బిల్లులను ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సంఘం నేతలు మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి హరీష్ రావు అతి తొందరలోనే అన్ని పెండింగ్ బిల్లులను ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల ఖాతాల్లోకి జమ చేస్తామని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని సంఘం నేతలు తెలిపారు. అతి త్వరలోనే ముఖ్యమంత్రి ఆమోదంతో నూతన హెల్త్ స్కీమ్ ఉత్తర్వులు విడుదల చేస్తామని ఆర్థిక శాఖ మంత్రి హామీ ఇచ్చారని పీఆర్‌టీయూ టీఎస్ నేతలు తెలిపారు.

# 'నడకదారి'లో కంచెపై సందిగ్ధమే!

### ఊతకర్రలతో భక్తుల స్వయం 'ఆత్మ'రక్షణ!





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం అటవీప్రాంతంలో కలియుగవైకుంఠం ఏడుకొండలను ఎంతో పవిత్రంగా...భక్తితో కాలినడకన వచ్చే భక్తులకు నడకమార్గాల్లో క్రూరమృగాల నుంచి పూర్తి రక్షణ కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం పూర్తిస్థాయి రక్షణ కల్పించలేకపోయింది. సుమారు 8కిలోమీటర్ల దూరం దట్టమైన కొండల మధ్య ఉన్న కాలినడక మార్గం మెట్లమార్గానికిరువైపులా అటవీప్రాంతమే. మెట్లమార్గానికి రెండువైపులా ఎత్తయిన రక్షణ గోడలు లేకపోవడం, అడవికి అనుకుని ఉండటంతో ఎటువైపు నుండి ఎప్పుడు,ఎక్కడ ఎలా చిరుతలు, ఎలుగుబంట్లు భక్తులపై దాడిచేస్తాయో తెలియని భయం. ఈ నేపథ్యంలో భక్తుల రక్షణకు మెట్లమార్గంలో బలమైన ఇనుపకంచే ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనలు ఏళ్లతరబడి భక్తుల నుంచి వస్తున్నా ఆ దిశగా ఇప్పటి వరకు అటు అటవీశాఖఅధికారులు ఇటు టిటిడి అధికారులు కార్యరూపం దాల్చలేదు. జీవీఆ ఆలోచిన్నారో లక్షిత చిరుతపులి దాడిలో దారుణంగా ప్రాణాలు కోల్పోవడంతో అందరిలోనూ ఆందోళనకలిగించే విషయంగా రచ్చగా మారింది. ఈ సమయంలో భక్తుల రక్షణకు ప్రాథమికంగా చేతులకు 'ఊతకర్రలు'ఇవ్వాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. ఇందుకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సానుకూలంగా ఆలోచన చేసి భక్తుల భద్రతే ధ్యేయంగా వెల్లడించారు. ఈ కోణంలో ఇది రెండురోజుల్లో కార్యరూపం దాల్చడానికి చర్యలు తీసుకుంటున్నారు.

తిరుమలకొండలు రిజర్వుఫారెస్టు ప్రాంతంలో ఉన్న కాలినడక మార్గాల్లో వన్యప్రాణుల సంచారం యధేచ్ఛగా ఉండేలా చూడటం అటవీశాఖ చట్టంలోని అంశం. అయితే అందుకు భిన్నంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకొండకు దారులు పూర్తిగా దట్టమైన అడవిని చీల్చి మధ్యలో ఏర్పాటుచేసినవేకావడం విశేషం. ఇప్పుడు అడవుల్లోని చిరుతపులులు, ఎలుగుబంట్లు, ఏనుగులు ఏకంగా ఆహారం,నీటికోసం ఏకంగా జనసంచారం ఉండే నడకమార్గాలు, ఘాట్‌రోడ్లపైకి వచ్చేస్తున్నాయి. భక్తులను భయబ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవింద అంటూ ఎంతో భక్తితో వేలాదిమెట్లెక్కి దేవునిపై విశ్వాసంతో వస్తున్న 20వేలమంది వరకు భక్తులు ఆత్మరక్షణపై ఆందోళన పెరిగింది. తరచూ చిరుతలు కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో భక్తులను వెంబడించడం, దాడిచేయడం,గాయాలతో విడిచిపెట్టడం జరుగుతున్నాయి. తాజాగా వారంరోజులు క్రిందట 11వతేదీ శుక్రవారం రాత్రి ఓ చిరుతపులి అలిపిరి కాలినడక మార్గంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో నెల్లూరుజిల్లా కోవూరుకు చెందిన లక్షిత అనే ఆరేళ్లబాలికపై దాడి చేసి చంపి తలభాగం పూర్తిగా దారుణంగా తినేసిన విషాద ఘటన తెలిసిందే. ఈ ఘటనతో జూన్ 22వతేదీ కాలినడక మార్గంలోనే 7వ మైలు వద్ద కర్నూలు జిల్లా ఆత్మకూరుకు చెందిన నాలుగేళ్ల కౌశిక్ బాలుడిపై చిరుత దాడిచేసి తీవ్ర గాయాలతో వదిలిపెట్టింది. చిరుతల దాడులు పెరగడంతో ఇప్పుడు నడకమార్గం భక్తులకు పూర్తిస్థాయిలో భద్రత, ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు. తిరుమల రిజర్వుఫారెస్టులో కాలినడక మార్గం ఆనుకుని ఇరువైపులా ఇనుపకంచే ఏర్పాటు చేయాలనేది టిటిడి అధికారుల ప్రతిపాదనలు. భక్తుల నుంచి వస్తున్న విజ్ఞప్తులు కూడా. అయితే దీనిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అటవీశాఖ ఉన్నతాధికారులతో టిటిడి అధికారులు సమాలోచనలు చేసే దిశగా అడుగులేస్తున్నారు. కంచె ఏర్పాటు చేస్తే భక్తులకు రక్షణ కల్పించవచ్చనేది కొందరి అభిప్రాయం అయితే ఈ కంచె ఏర్పాటుచేసినా చిరుతలు మెట్లమార్గంలో ప్రవేశిస్తే భక్తుల ప్రాణాలు కాపాడటం అసాధ్యమైన పని అని మరికొందరు వాదనలు వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాలినడక భక్తులను గుంపులుగా గోవింద నామస్మరణ చేసుకుంటూ చేతుల్లో కర్రలతో కొండెక్కడం మంచిదని, భద్రత సిబ్బంది, అడవుల్లోని వన్యప్రాణులు జనంలోకి రాకుండా నియంత్రించే సిబ్బంది నియామకం అవసరమని గమనించారు. శేషాచలఅడవిలో వందకుపైగా చిరుతలు సంచరిస్తున్నా దాదాపు 10వరకు చిరుతలు ఇటు ఘాట్‌రోడ్లలో,కాలినడక మార్గాల్లో సంచరిస్తున్నాయనేది ఇటీవల తెలిసిన విషయం. అయితే నడకమార్గాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసిన ట్రాప్ సిసికెమెరాల నిఘాతో నాలుగు చిరుతలు మాత్రమే అడవిలో ఇటు ఘాట్‌రోడ్లు, అటు నడకమార్గాల వైపు సంచరిస్తున్నట్లు గుర్తించారనేది సమాచారం. ఏది ఏమైనా జీవీఆ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి హైలెవల్ కమిటీలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఘాట్‌లో అడవివైపు 30అడుగుల వరకు ఫోకస్‌లైట్లు ఏర్పాటు, 500ట్రాఫ్ సిసికె మెరాలు,మరింతమంది భద్రత సిబ్బందిని త్వరిత గతిన నియమించడం దిశగా కార్యాచరణ రూపొందించడం భక్తుల్లో మరింత రెట్టింపు ఆత్మస్థైర్యం కల్పించారు.

## నీట్ రద్దుచేయాలని అన్ని జిల్లా కేంద్రాల్లో డిఎంకె రిలే దీక్షలు



**చెన్నై:** అధికారంలోని తమిళనాడు డిఎంకె పార్టీ నీట్‌కు వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా రిలే దీక్షలునిర్వహించాలని పిలుపునిచ్చింది. నీట్‌రద్దుకోసం కేంద్రం, గవర్నర్‌లు అంగీకరించకపోవడంపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ ఈనిర్ణయం తీసుకుంది. యాంటీ నీట్‌బిల్లును అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్‌కు పంపించిన సంగతి తెలిసిందే. అయితే గవర్నర్ ఆర్ఎన్ రవి ఈ బిల్లును ఎప్పటికీ ఆమోదించబోనని స్పష్టంచేయడంపై అధికార డిఎంకె పార్టీతీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇందుకు సంబంధించి డిఎంకె రోజుమొత్తం నిరాహారదీక్షలు రాష్ట్రం మొత్తంగా అన్ని జిల్లాకేంద్రాల్లోను నిర్వహించాలని నిర్ణయించింది. మంత్రి ఉదయనిధి స్టాలిన్ మూడు విభాగాల కార్యదర్శులు మాట్లాడుతూ ఈ బిల్లుకు ఆమోదం లభించేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో విద్యాశాఖను రాష్ట్ర అంశంగా చేర్చాలని డిమాండ్‌చేశారు. ఇప్పటికే నీట్ కారణంగా రాష్ట్రంలో పలువురు విద్యార్థినీ విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని డిఎంకె ఆందోళన వ్యక్తంచేసింది. ముఖ్యమంత్రిసైతం నీట్‌ను తమ రాష్ట్రంలో అనుమతించబోమని స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని గవర్నర్‌ద్వారా కేంద్రానికి పంపించడంలో గవర్నర్ తన ఆమోదం తెలపకపోవడంపైనా డిఎంకెప్రభుత్వం తీవ్రనిరసన వ్యక్తంచేసింది.

## వైద్యవిద్యార్థి యశ్వంత్‌ది బలవన్మరణమే

### ఆత్మహత్య కింద కేసు నమోదు

### ప్రత్యేక విమానంలో విజయవాడ వచ్చిన విద్యార్థి తండ్రి

**విజయవాడ క్రైం,ఆగస్టు 16,ప్రభాతవార్త:** వైద్య విద్యనభ్యసిస్తున్న కె.యశ్వంత్ మృతిపై మిస్టరీ వీడింది. అతను ఆత్మహత్య చేసుకున్నట్లుగా పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. పటమట సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఎన్ఆర్ఐ కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్న కె.యశ్వంత్ పటమట లంక,ట్రెండ్‌సెట్ అపార్ట్‌మెంట్‌లో అమ్మమ్మ,తాతయ్య వద్ద ఉంటున్నాడు. ఇతనికి 2వ,3వ సంవత్సరం సబ్జెక్టులు మిగిలిపోయాయి. ఇతని మానసిక స్థితి సరిగా లేకపోవడంతో నగరం లోని ఖుషీ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఇతని తల్లి తండ్రి అమెరికాలో ఉంటున్నారు. యశ్వంత్ పరిస్థితి బాగోలేక పోవడంతో అమెరికాలో వైద్యునిగా మంచి ప్రాక్టీసు ఉన్న అతని తండ్రి విజయవాడ లోని అతని అమ్మమ్మ,తాత వద్ద ఉంచారు. అయితే ఇక్కడ కూడ అతని పరిస్థితి మారకపోవడంతో ఇతనిని ఖుషీ ఆస్పత్రిలో తాత,అమ్మమ్మలు చికిత్స చేయిస్తున్నారు. సోమవారం రాత్రి తన తాత,అమ్మమ్మతో కలిసి భోజనం చేసిన అనంతరం తన గదిలో నిద్రించిన యశ్వంత్ మంగళవారం ఉదయం ఎంత కొట్టినా తలుపులు తీయకపోవడంతో తాత,అమ్మమ్మలు వెంటనే తమ వద్ద ఉన్న మరో తాళంచెవితో తలుపులు తెరిచి చూడగా యశ్వంత్ తన గదిలో ఫ్యానుకు ఉరి వేసుకొని మృతి చెందాడు.సమాచారం తెలిసిన యశ్వంత్ తండ్రి స్పెషల్ ఛాప్టర్ ఫ్లైట్‌లో విజయవాడకు చేరుకున్నారు. సమాచారం మేరకు ఆత్మహత్య కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పటమట సిఐ తెలిపారు. యశ్వంత్‌కు సంబంధించిన కేసు వివరాల ఫైల్‌ను సేకరించినట్లు ఆయన తెలిపారు.



బుధవారం వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా రాజ్‌భవన్‌లో ఆయన చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న గవర్నర్ తమిళసై

# యూరియా సబ్సిడీ బంద్: నిలిచిన రూ.774 కోట్లు

### రాష్ట్రంలో భారీగా నిల్వలు

### రైతుల నుండి పాయింట్ ఆఫ్ సేల్ నిల్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణకు యూరియా సరఫరా చేయాలని ఎరువుల కంపెనీలపై రాష్ట్ర సర్కార్ వత్తిళ్లు పెరుగుతున్నాయి. ఇంకో పక్క రైతుల నుండి పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) కాకపోవడంతో కేంద్రం నుండి రావాల్సిన కోట్లాది రూపాయల సబ్సిడీ నిలిచిపోతోంది. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఇప్పటికే నిల్వ ఉన్న యూరియాకు సంబంధించి 774 కోట్ల రూపాయల మేర సబ్సిడీ నిలిచిపోగా, మరో 16 కోట్ల రూపాయల చొప్పున రవాణా సబ్సిడీకి కూడా ఆటంకం ఏర్పడింది. ఈ విధంగా మొత్తంగా కేంద్రం నుండి యూరియా సబ్సిడీ కింద దాదాపు 790 కోట్ల రూపాయల మేర ఉత్పత్తిదారులైన రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్‌పై భారం పడింది. మరోపక్క రామగుండం ఫెర్టిలైజర్స్ కంపెనీపై యూరియా సరఫరాకు రాష్ట్రం నుండి ఒత్తిళ్లు పెరుగుతున్నట్లు తెలియవచ్చింది. ప్రస్తుత వానాకాలం సాగు సీజనుకు అనుగుణంగా యూరియా నిల్వలు పేరుకుపోతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ గోదాముల్లో 1.7 లక్షల టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయి. వానాకాలం సాగును దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగా పెద్దఎత్తున యూరియాను నిల్వ చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో అవసరాలకు మించి యూరియా నిల్వలు ఉండటంతో దీని ప్రభావం యూరియా ఉత్పత్తి కంపెనీలపై పడుతోంది. దీనికి తగినట్లుగా రాష్ట్రానికి సరఫరా చేసిన యూరియా మార్కెట్‌కు వెళ్లకపోవడం, రైతుల నుండి పాయింట్ ఆఫ్ సేల్ కాకపోవడంతో కేంద్రం నుండి రావాల్సిన సబ్సిడీ 790 కోట్ల రూపాయలు నిలిచిపోయింది. ప్రస్తుత వానాకాలం సీజనులో 8.5 లక్షల టన్నుల యూరియా డిమాండ్ ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది సీజన్ ప్రారంభంలోగానే విత్తనాలు, ఎరువులు, డీఏపీ 20/20, యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖకు స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా 32 శాతం ఎరువుల నిల్వలను ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకోవాల్సి ఉంటుంది. అయితే వ్యవసాయ శాఖ మాత్రం 60 శాతంకు పైగా ముందస్తుగా నిల్వ చేసుకుంటున్నట్లు కంపెనీలు చెబుతున్నాయి. మార్క్‌ఫెడ్, వ్యవసాయ శాఖ ఆధీనంలోని గోదాముల్లో భారీగా యూరియా నిల్వలు ఉన్నాయి. ఈ సీజనులో 6 లక్షల టన్నులు నిల్వ ఉంచాలని తొలుత భావించినా ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అది 4.5 లక్షల టన్నులకు కుదించారు. ఇందులో 1.6 లక్షల టన్నులు రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ నుండి సరఫరా అయిన యూరియా ఉండటం విశేషం. రామగుండం కర్మాగారంలో గడచిన నాలుగు నెలల్లో 4 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి అయితే ఇందులో 1.71 లక్షల టన్నులు రాష్ట్రానికే సరఫరా చేసింది. వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశాలతో జూలై నెలలో దాదాపు ఉత్పత్తి అయిన మొత్తం యూరియా 37,500 టన్నుల యూరియాను రాష్ట్రానికే సరఫరా చేసింది. కాగా రామగుండంలో ఉత్పత్తి అయిన యూరియాను మార్కెటింగ్ చేసి కేంద్ర ప్రభుత్వానికి వాటి పాయింట్ ఆఫ్ సేల్ వివరాలను అందిచేస్తే దానికి సంబంధించిన సబ్సిడీని ఇస్తుంది. ఈ విధంగా ఒక టన్ను యూరియాకు కేంద్రం 47,618 రూపాయలు చొప్పున సబ్సిడీని ఇస్తుంది. కాగా రామగుండంలో ఉత్పత్తి అయిన యూరియాలో సగం రాష్ట్రానికే సరఫరా చేస్తోంది.

గత ఏడాది 8,45 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి కాగా, 50.97 శాతం మేర 4,30,801 టన్నులు రాష్ట్ర ప్రభుత్వానికే సరఫరా చేసినట్లు ప్లాంట్ అధికారులు చెబుతున్నారు. వ్యవసాయ శాఖ వద్ద ఉన్న ఈ యూరియా మార్కెటింగ్ జరిగితేనే రామగుండం ఎరువుల కర్మాగారానికి కేంద్రం నుండి సబ్సిడీ సొమ్ము అందుతుంది. రామగుండం నుండి ఆరు రాష్ట్రాలకు యూరియా సరఫరా జరుగుతుండగా మొత్తంగా 3.04 లక్షల టన్నుల నిల్వలు ఉన్నాయి. ఇందులో ఒక్క తెలంగాణలో 1.62 లక్షల టన్నుల నిల్వల ఉన్నాయి. రైతులకు మార్కెటింగ్ లేక సబ్సిడీ సొమ్ము 774 కోట్ల రూపాయలు పెండింగ్‌లో పడిపోయినట్లు సంబంధిత అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

# కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

## ఎస్ఆర్ గార్డెన్ నుండి భారీ ర్యాలీ నిర్వహించిన రైతు జెఏసి

- నాగపూర్ టూ అమరావతి హైవే అలైన్‌మెంట్ మార్చాలి
- పోలీసులకు అఖిలపక్ష నాయకులు, రైతులకు మధ్య తోపులాట
- కలెక్టరేట్ గేట్లు ఎక్కేందుకు ప్రయత్నించిన పలు పార్టీల నాయకులు, రైతులు
- రైతుల పట్ల నిర్భందం ప్రయోగిస్తే చూస్తూ ఊరుకునేది లేదు
- సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు హెచ్చరిక

**ఖమ్మం , ఆగస్టు 16, ప్రభాతవార్త:** నాగపూర్ టూ అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం గతవారం ఖమ్మం జిల్లా పరిధిలోని రఘునాథపాలెం మండలంలో చేపట్టిన నిర్బంధ సర్వేని వ్యతిరేకిస్తూ, అంత క్రితం కొదుమూరు, వందనం గ్రామాల్లో పోలీస్ పహారా మధ్య నిర్వహించిన సర్వేకి వ్యతిరేకంగా నాగపూర్ టూ అమరావతి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అలైన్‌మెంట్ మార్చాలని భూనిర్వాసిత జేఏసీ అఃలపక్ష పార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. నిర్భంద సర్వేస్ సిగ్గుచేటు అంటూ ఎస్ఆర్ గార్డెన్ నుండి నినాదాలు చేస్తూ రైతు జేఏసీ ఆధ్వర్యంలో అఃలపక్ష పార్టీల నాయకలు , రైతులు పెద్ద ఎత్తున ప్రదర్శనగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. ఒక్కసారిగా రైతులు కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్ళేందుకు యత్నించారు. అప్పటికే పోలీసులు కలెక్టరేట్ వద్ద బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. టార్కెట్లు పెట్టి కలెక్టరేట్ గేట్లను మూసివేశారు. కలెక్టరేట్ లోనికి వెళ్ళే అందుకు యత్నించిన రైతులను రాజకీయ పార్టీల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. తోపులాటకు దారితీసింది. కలెక్టరేట్ గేటు బయట ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావులు మాట్లాడుతూ.... రైతుల భూ పోరాటం తీవ్ర స్థాయికి చేరిందని రైతులు చూపించే తెగువ, ధైర్యంతోనే పోరాటం విజయం సాధిస్తుందన్నారు. రైతుల పోరాటానికి సీపీఎం పార్టీ పూర్తిగా మద్దతిస్తుందన్నారు. రైతులు చట్ట విరుద్ధంగా వ్యవహరించడం లేదని, ప్రభుత్వమే చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తోందన్నారు. రైతు పోరాట వీధి పోరాటం కాదని, చట్టబద్ధమైన పోరాటమన్నారు. 90శాతం మంది రైతులు అంగీకరిస్తేనే ప్రభుత్వం రైతుల నుండి భూమిని తీసుకోవాలని చట్టంలో ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అలైన్‌మెంట్ మార్పు విషయంలో చొరవ తీసుకోని రైతులకు న్యాయం చేయాలని అన్నారు. రైతు పోరాటం ఎవ్వరికి వ్యతిరేకం కాదన్నారు. రైతను చిన్నచూపు చూస్తున్నారని పోలీసులతో ఇబ్బంది పెడితే ఖమ్మంను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళనకు ఖమ్మంలో రైతుల జోలికొస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఖమ్మం ఫౌరుషం చూపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్ల కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా నాయకులు కొండపాల కరుణాకర్‌లు రైతులకు మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు భాగం హేమంతరావు, సీపీఎం, సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శిలు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘాల నాయకులు కొడపర్తి గోవిందరావు, బొంతు రాంబాబు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ నవీన్‌రెడ్డి, రైతు జేఏసీ నాయకులు తక్కెలపాటి భద్రయ్య, వేములపల్లి సుధీర్, నాగండ్ల శ్రీదర్, మందనపు రవీందర్, వేముల సతీష్, పెంట్యాల వెంకటేశ్వర్లు, నగర కాంగ్రెస్ నాయకులు ఎస్‌డి జావిద్, కార్పొరేటర్ మిక్కిలినేని నరేంద్ర, రైతు సంఘాలు, మహిళాసంఘాలు,నగర కాంగ్రెస్ కార్పొరే టర్లు, యువజన సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.



బుధవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో మాట్లాడుతున్న నేతలు

## స్వామినారాయణ్ ట్రస్టు సభ్యులు ఎపి సిఎం జగన్‌తో భేటీ

**విజయవాడ, ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని స్వామినారా యణ్ గురుకుల్ ట్రస్ట్ సభ్యులు, ప్రతినిధులు బుధవారం కలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌ను ఆయన కార్యాలయంలో స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ సభ్యులు సుఖ్‌వల్లభ్ స్వామి, ధర్మ్‌సాగర్ స్వామి,మాజీ మంత్రి జలగం ప్రసాదరావు కలుసుకుని తిరుపతిలో వచ్చే నెలలో



బుధవారం ముఖ్యమంత్రి జగన్‌ను సన్మానిస్తున్న స్వామినారాయణ్ ట్రస్టు సభ్యులు

నారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్ శంకు స్థాపనకు ఆహ్వానించారు.స్వామినారాయణ్ గురు కుల్ ట్రస్ట్ ఎపిలో విశాఖపట్టణం, పులివెందుల, తిరుపతిల్లో అంతర్జాతీయ స్థాయిలో సంప్రదాయక విధానంలో పాఠశాలల ఏర్పాటుకు సిద్ధమైంది.వీటి గురించి ట్రస్టు సభ్యులు సిఎం జగన్‌తో కొద్ది సేపు మాట్లాడారు. తిరుపతి పాఠశాల శంకుస్థాపనకు తప్పని సరిగా రావాలని కోరారు. సిఎం జగన్‌ను కలిసిన అనంతరం గురుకుల్ ట్రస్ట్ సభ్యులు సుఖ్‌వల్లభ్ స్వామి, ధర్మ్‌సాగర్ స్వామి మీడియితో మాట్లాడుతూ తమ గురుకుల్ గ్రూప్‌కి ఎపి, తెలం గాణ, మహారాష్ట్ర, గుజరాత్,చత్తీస్‌గఢ్, రాజస్థాన్, న్యూఢిల్లీ,యూఎస్ఎ, యూకే, కెనడా, ఆస్ట్రేలియా లలో 53కుపైగా విద్యా సంస్థలు, 40 వేలమందికి పైగా విద్యార్థులు ఈ గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.తమ పాఠశాలల్లో ఆధునీక విద్యతో పాటు, విలువలతో కూడిన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి బోధించడమే లక్ష్యంగా పెట్టు కున్నామన్నారు.

# గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో అభివృద్ధి పనులు..

## భారీ స్థాయిలో రైళ్ల రద్దు, మరికొన్ని పాక్షికం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16 ప్రభాతవార్త:** దక్షిణాది నుంచి తూర్పు వెళ్లే గ్రాండ్ ట్రంక్‌ప్రధాన రైలు మార్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టినందున, దక్షిణాది ప్రాంతాల నుంచి తూర్పు వైపు వెళ్లే అనేక రైళ్ల రాకపోకలను రైల్వే శాఖ రద్దు చేసింది. అలాగే మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తూర్పు తీర రైల్వే జోన్, ఖుర్దా రోడ్డు డివిజన్ పరిధిలోని.. భువనేశ్వర్-మాంచేశ్వర్, హరిదాస్ పూర్-ధన్ మండల్ రైల్వే స్టేషన్‌ల మధ్య తాజా నిర్మాణం పూర్తి చేసిన మూడవ (ట్రిప్లింగ్) రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే ప్రీ-ఇంటర్ లాకింగ్/ ఇంటర్ లాకింగ్ పనుల వల్ల రైళ్ల రాకపోకల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. ఈ నెల 24 నుంచి 30 వరకు భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే నెంబర్ 11020 కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 22 నుంచి 28 వరకు ముంబై నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 11019 కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 24 నుంచి 30 వరకు భువనేశ్వర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17015/16 విశాఖ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23 నుంచి 29 వరకు విశాఖపట్నం నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 22820 ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24 నుంచి 30 వరకు భువనేశ్వర్ నుంచి విశాఖ పట్నం వెళ్లే నెంబర్ 22810 ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను భువనేశ్వర్-ఖుర్దారోడ్ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. అలాగే ఈ నెల 16 నుంచి 29 వరకు సికింద్రాబాద్ నుంచి హౌరా వెళ్లే నెంబర్ 12704 ఫలక్ నుమా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 17 నుంచి 30 వరకు హౌరా నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12703 ఫలక్ నుమా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను బరంపురం-హౌరాల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

ఈ నెల 16, 19, 20, 23, 26 తేదీల్లో అమృతసర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20808 హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18, 19, 22, 25, 26, 29 తేదీల్లో విశాఖపట్నం నుంచి అమృతసర్ వెళ్లే నెంబర్ 20807 హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను సంభల్పూర్, తిత్లాఘర్, రాయగడ, విజయనగరంల మీదుగా మళ్లించారు.

## పెళ్లికొడుకు కాబోతున్న వంగవీటి రాధాకృష్ణ

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఎంఎల్ఎ వంగవీటి రాధాకృష్ణ ఇంట పెళ్లి భజాలు మ్రోగబోతున్నాయి. దివంగత కాంగ్రెస్ నేత, విజయవాడ తూర్పు దివంగత శాసన సభ్యుడు వంగవీటి మోహనరంగా కుమారుడు రాధాకృష్ణ. ఇన్నాళ్లకు రంగా పెళ్లికి సిద్ధమయ్యా రంటున్నారు.సెప్టెంబరు 6న ఆయన నర్సాపురం పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ జక్కం అమ్మాణి, బాబ్జీల చిన్నకుమార్తె జక్కం పుష్పవల్లిని ఆయన వివాహం చేసుకుంటున్నట్లు చెబుతున్నారు. ఆమె రాధా కుటుంబానికి సన్నిహిత బంధువురాలంటున్నారు. కుటుంబ పెద్దల ప్రమే యంతోనే రాధా ఈ పెళ్లికి అంగీకరించారంటు న్నారు. వాస్తవానికి రాధా పెళ్లి నిశ్చితార్థం ఈ నెల 19వ తేదిన జరుగవలసివుంది. అయితే కారణాంతరాల వలన నేరుగా వివాహ కార్యక్రమం జరుగుతుందంటున్నారు.ఇందుకు సంబంధించి ఇప్పటికే వంగవీటి రాధా అభిమానులు భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నారు.

## వరలక్ష్మీవ్రతం పూజకు స్వయంగా, వర్చువల్‌లో రేపు ఆన్‌లైన్ టికెట్లు

### 25న తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వేడుకలు



**తిరుమల,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆల యంలో శ్రావణమాసంలో వచ్చేతొలిశుక్రవారం "వరలక్ష్మీవ్రతం"ఘనంగా నిర్వహిం చనున్నారు. 25వతేదీ ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వరలక్ష్మీవ్రతం నిర్వహిస్తారు. ఆరోజు సాయంత్రం 6 గంటలకు పద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ మాడవీధులలో ఊరేగి భక్తులకు దర్శన మిస్తారు. ఈ వ్రతంలో పాల్గొనేందుకు 18న రేపు (శుక్రవారం)ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో 150 టికెట్లు జారీ చేస్తారు.అలాగే తిరుచానూరు ఆలయం వద్ద ఉన్న కుంకుమార్చన కౌంటర్‌లో ఈనెల 24 వ తేదీ ఉదయం 9గంటలకు కరెంట్ బుకింగ్‌లో 150 టికెట్లు విక్రయిస్తారు. భక్తులు 1000రూపాయలు చెల్లించి టికెట్లు కొనుగోలు చేయవచ్చు. ఒక టికెట్‌పై ఇద్దరు గృహస్తులను అనుమతిస్తారు. శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా వర్చువల్ విధానంలో భక్తులు పాల్గొనేందుకు వీలుగా ఆగస్టు 18న ఉదయం 9 గంటలకు టిటిడి ఆన్‌లైన్ టికెట్లను విడుదల చేయనుంది. వర్చువల్ టికెట్లు పొందిన భక్తులకు ఈ నెల 26 నుంచి 90 రోజులలోపు అమ్మవారి దర్శనానికిఅనుమతిస్తారు.

## ఎపిలో సిపిఎస్ ఉద్యోగులకు 50 శాతం పెన్షన్

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** సిపిఎస్ (కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్) ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త ఉందని తెలిపింది. ప్రభుత్వం అమలు చేసే గ్యారంటీ పెన్షన్ స్కీం(జీపీఎస్)లో మరిన్ని ప్రయోజనాలు కలగనున్నాయి.రిటైర్‌మెంట్ నాటి బేసిక్ పేలో 50శాతం పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగి వార్షిక చెల్లిం పుల్లో లోటు ఉంటే ప్రభుత్వమే భర్తీ చేయాలని నిర్ణయించింది. జిపిఎస్ ఉద్యోగులు జీవిత భాగ స్వామికి 60 శాతం పెన్షన్,యాన్యుటిలో లోటు ఉంటే ప్రభుత్వమే భర్తీ చేయాలని నిర్ణయించింది. ద్రవ్యోల్బణం,అప్పటి ధరల ఆధారంగా బేసిక్ పే నిర్ధారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సిపిఎస్ (కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్) ఉద్యోగులు తమకు గతంలో మాదిరిగా ఓటీఎస్‌ను వర్తింపచేయాలని ఆందోళన చేస్తున్నారు.ఈ క్రమంలో వారు ఓటిఎస్‌ను తిరిగి అమలు చేయాలని వారికి సిఎం జగన్ పాదయాత్ర సందర్భంలో విజ్ఞప్తి చేసారు.ఈ విషయంలో వారికి సిపిఎస్ రద్దు చేస్తామని సిఎం జగన్ వాగ్దానం చేసారు. దీనికి సంబంధించి గతంలో ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాలు జరిపిన సమావేశంలో ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తామని వెల్లడించింది.

## రామ్‌చరణ్‌చే 'బెదురులంక 2012' ట్రైలర్

2012, డిసెంబర్ 21.... ప్రపంచమంతా యుగాంతం వస్తుందని భయపడిన రోజు... ఆ రోజు యుగాంతం రాలేదు.. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని లంక గ్రామాల్లో ఓ గ్రామమైన బెదరులంకలో కొందరు కేటుగాళ్ల ప్రజల్లో భక్తిని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని యుగాంతం అంటూ భయపెట్టి దేవుడి పేరుతో దోపిడీకి తెర తీశారు.. వాళ్ల మాయమాటలు నమ్మిన శివశంకర వర ప్రసాద్ ఏంచేశాడు? అనేది ఆగస్టు 25న వెండితెరపై చూడాలి.. ఎందుకంటే శివశంకర్ వరప్రసాద్ పాత్రలో యువ హీరో కార్తికేయ గుమ్మకొండ ఆ రోజు నుంచి థియేటర్లలో సందడి చేయనున్నారు.





కార్తికేయ, డీజే టిల్లు ఫేమ్ నేహాశెట్టి జంటగా నటించిన సినిమా 'బెదురులంక 2012' . లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.,యువరాజ్ సమర్పణలో రవీంద్రరెడ్డి (బెన్నీ) ముప్పానేని నిర్మించారు. ఈసినిమాలో క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆగస్టు 25న థియేటర్లలో విడుదల కానుంది.. ఈ చిత్రం ట్రైలర్‌ను మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ చేతులమీదుగా విడదల చేశారు. ట్రైలర్ విడుదల అనంతరం సినిమా విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కార్తికేయకు, యూనిట్‌కు రామ్‌చరణ్ శుభాకాంక్షలు తెలిపారు. రామ్‌చరణ్ మాట్లాడుతూ, కార్తికేయ, నేహాశెట్టి జంట చాలా బాగుందన్నారు. ఇద్దరూ చూడముచ్చటగా ఉన్నారని తెలిపారు. ట్రైలర్‌లో చెప్పిన కథ చాలా బాగుందన్నారు. సంగీతం కూడ కొత్తగా అన్పించిందన్నారు. ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కాగా కామెడీ, రొమాన్స్, యాక్షన్, డ్రామా బెదురులంక 2012లో ప్రేక్షకులు కోరకునే అంశాలన్నీ ఉన్నాయని ట్రైలర్ ద్వారా యూనిట్ తెలిపింది.. ట్రైలర్ విడుదలైన కొద్ది క్షణాల్లోనే అనూహ్యమైన స్పందన వచ్చిందని దర్శక, నిర్మాతలు బెన్నీ, క్లాక్స్ సంతోషం వెలిబుచ్చారు. ఇప్పటికే విడుదలైన పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈచిత్రం ప్రేక్షకులను కొత్తప్రపంచంలోకి తీసుకెళ్తుందన్నారు. గోదావరి నేపథ్యంలో సినిమాలకు ఇదొక బెంచ్‌మార్క్ సెట్ చేస్తుందని దర్శక, నిర్మాతలు తెలిపారు.

## 'ప్రేమ దేశపు యువరాణి' ఐటెం సాంగ్



యామిన్‌రాజ్, విరాట్ కార్తీక్, ప్రియాంక రేవ్రి కీలక పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'ప్రేమదేశపు యువరాణి'.. ఏజీఈ క్రియేషన్స్, ఎస్2హెచ్2 ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకం పై ఆనంద్ వేమూరి, హరిప్రసాద్ సిహెచ్ నిర్మిస్తున్నారు.. సాయి సునీల్ నిమ్మల దర్శకుడు. ఈచిత్రంలోని మసక తడి..అనే ప్రత్యేక గీతాన్ని మణికొండలోని తాగేసిపో..అనే బార్‌అండ్ రెస్టారెం ట్‌లో విడుదల చేశారు.. ఈసందర్భంగా హీరో యామిన్ మాట్లాడుతూ,ఓపెన్ బార్‌లో ప్రేక్షకుల సమక్షంలో పాటను విడుదల చేయటం , వారి నుంచి చక్కటి స్పందన రావటం చక్కని అనుభూతి కల్గించిందన్నారు.. దర్శకుని ఐడియాకు ధన్యవాదాలు అని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఎమోషనల్‌గా సాగే లవ్‌స్టోరీ అన్నారు. బార్‌లో పాట విడుదల చేయటం తప్పని అనుకున్నా.. ఇలా కొత్తగా పబ్లిసిటీ చేస్తేనే చిన్న సినిమాలు జనాల్లోకి వెళతాయని అన్నారు. అంతా కొత్తవాళ్లు ఓ మంచి ప్రయత్నం చేశామని అన్నారు. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

## 'బాయ్స్ హాస్టల్' నుంచి మరో సాంగ్ రిలీజ్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్‌తో కలిసి కన్నడ బ్లాక్‌బస్టర్ 'హాస్టల్ హుడుగారు బేకగిద్దరే'ని బాయ్స్ హాస్టల్ పేరుతో తెలుగు ప్రేక్షకుల కోసం తీసుకొస్తోంది... నితిన్ కృష్ణమూర్తి ఈచిత్రానికి దర్శకత్వం వహించారు.. ప్రజ్వల్ బిపి, మంజునాథ్ నాయక, రాకేష్ రాజ్‌కుమార్, శ్రీవత్స, తేజస్ జయన్న ఉర్స్ నటించిన ఈచిత్రంలో రిషబ్‌శెట్టి, పవన్‌కుమార్ , షైన్‌శెట్టి అతిథి పాత్రల్లో నటించారు. దర్శకుడు నితిన్



కృష్ణమూర్తి ఒక నిర్మాతగా, వరుణ్‌గౌడ్, ప్రజ్వల్ బిపి, అరవింద్ ఎస్, కశ్యప్‌లతో కలిసి గుల్ మెహర్ ఫిల్మ్స్, వరుణ్‌స్టూడియోస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మించారు.. పరంవా పిక్చర్స్ బ్యానర్‌పై రక్షిత్‌శెట్టి సమర్పిస్తున్నారు. ఈచిత్రం గత నెలలో కన్నడలో విడుదలై బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. తాజాగా ఈచిత్రం నుంచి ప్రొటెస్ట్ సాంగ్‌ను విడుదలచేశారు.. హాస్టల్ బాయ్స్ కష్టాలను ఎంటర్‌టైనింగ్‌గా ప్రజెంట్ చేసిన ఈ పాటను అజనీష్ లోక్‌నాథ్ క్యాచీట్యూన్‌గా కంపోజ్‌చేశారు. ఈచిత్రం ఆగస్టు 25న విడుదల కానుంది.

## ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌గా 'ఎలెవన్' ప్రారంభం

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ నెంబ3గా అజ్మల్ ఖాన్, రేయా హరి ఓ రేసి ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌ను నిర్మిస్తున్నారు.. ఈచిత్రాని 'ఎలెవన్' అనే టైటిల్‌ను ఖరారుచేశారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. ప్రముఖ దర్శకుడు సుందర్.సి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్ ఈచిత్రానికి దర్శకత్వం



వహిస్తున్నారు.. ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతోంది.. ఈచిత్రంలో రేయా హరి హీరోయిన్‌గా నటిస్తోంది. అభిరామ్, దిలీపన్, రిత్విక కీలకపాత్రల్లో కన్పించనున్నారు. డి.ఇమ్మాన్ సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఇది ఒక ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మూవీ అన్నారు. అందరినీ నచ్చుతుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ఆగస్టు 23 నుంచి ప్రారంభం అవుతుందన్నారు.

# మీ ప్రేమకోసం హెల్దీగా తిరిగి వస్తా..బ్లాక్‌బస్టర్ ఇస్తా

విజయ్ దేవరకొండ, సమంత హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'ఖుషి'.. సినిమా మ్యూజిక్ కన్సర్ట్‌ను తాజాగా యూనిట్ నిర్వహించింది.. ఆద్యంతం మ్యూజిక్ లవర్స్‌ను మెస్మరైజ్ చేసింది.. ఈ మ్యూజిక్ కన్సర్ట్‌లో ఖుషి సినిమాలో బ్యూటిఫుల్ సాంగ్స్‌ను సిం గర్స్ జావెద్ ఆలీ, సిద్ శ్రీరామ్, మంజూష, చిన్మయి, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ పాడి ఆకట్టుకున్నారు.. ఖుషి టైటిల్ సాంగ్‌లో విజయ్ దేవరకొండ, సమంత లైవ్ పెర్ఫా మెన్స్‌కు ఆడియెన్స్ స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు.



### 'ఖుషి' ఈవెంట్‌లో స్టార్‌భామ సమంత

మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మాణంలో దర్శకుడు శివ నిర్వాణ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో సెప్టెంబరన 1న రిలీజ్‌కు రెడీ అవుతోంది.. ఈసందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, సెప్టెంబర్ 1న నా తరపున మీ అందరికీ 'ఖుషి' తీసుకొస్తున్నానని అన్నారు. మీరు ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ .. ఏభాషలో మాట్లాడేవారైనా మీ దగ్గరకు ఖుషి పంచేందుకు వచ్చేస్తామన్నారు. మీరు అందరూ సెలబ్రేట్ చేసుకునే మూవీ అన్నారు.. ఈసినిమాను శివ ఎంతో ప్రేమించి చేశాడో రేపు సెప్టెంబర్ 1న థియేటర్లలో సినిమా చూస్తున్న మీ అందరికీ తెలుస్తుందన్నారు.. ఈ సినిమా సక్సెస్ సంతోష్ నా ఫేస్‌లోకాదు హీరోయిన్ సమంత లో చూడాలన్నారు.. ఆమె ఈసినిమా కోసం ఎంత కష్టపడిందో చెప్పలేనని అన్నారు.. ఏప్రిల్‌లో ఎంతో హ్యాపీ గా సినిమాను స్టార్ట్‌చేశామని అన్నారు. జూలైలో 30 రోజులు షూట్ మిగిలినపుడు సమంత తనకు ఆరోగ్యం బాగా లేదని చెప్పిందన్నారు. నువ్వు ఇంత బ్యూటిఫుల్‌గా ఉన్నావ్ నువ్వు హెల్దీ గా ఉంటావ్ అని నేను, శివ సమంతకు తెలిపామని అన్నారు. ఇప్పటికీ ఆమె ఆరోగ్యం బాగోలేదని అయినా ఇక్కడు వచ్చిం దన్నారు. మాతో డ్యాన్స్ చేసిందన్నారు.. సెప్టెంబర్1న సమంతకు హిట్ ఇవ్వాలన్నారు.. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, విజయ్‌గారు మా సంస్థలో డియర్ కామ్రేడ్ చేశారని, ఈసినిమా మేం ఎక్స్‌పెక్ట్‌చేసినంత హిట్ కాలేదన్నారు. కానీ ఖుషి సినిమాపై చాలా నమ్మకంతో ఉన్నానని అన్నారు. ఈసినిమా పెద్ద హిట్ కాబోతోందని అన్నారు. సమంతగారు మా సంస్థలో చేసిన ప్రతి సినిమా బ్లాక్‌బస్టర్ అయ్యిందన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లా డుతూ, విజయ్, సమంత మా సంస్థలో మరోసారి పనిచేయటం సంతోషంగా ఉందన్నారు. మేం ఎంజాయ్ చేస్తూ ప్రొడ్యూస్ చేసిన సినిమాల్లో ఖుషి ది బెస్ట్ అని అన్నారు. దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ, ఈసినిమా చూసేందుకు థియేటర్స్‌కు వెళ్లిన పెళ్లైన జంటలు, పెళ్లికాని వారు, పెళ్లి లైఫ్‌లో చేసుకోవద్దు అనుకునేవారు.. అందరూ ఈసినిమా చూశాక తమ లవ్ లైఫ్‌లోని మెమొరీస్‌ను షేర్ చేసుకుంటారని అన్నారు.. ప్రేమగా హగ్ చేసుకుంటారని చెప్పారు. ఇదొక కొత్త కథ అని ట్విస్టులు, టర్న్‌లు ఉంటాయని నేను చెప్పనని, కానీ మీ మనసులకు హత్తుకునేలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ సమంత మాట్లాడుతూ, షూటింగ్ టైమ్‌లో పాటలు విని ఖుషి ఆల్బమ్ లవ్‌లో పడిపోయానని అన్నారు. సెప్టెంబర్ 1న మీ అందరితో కలిసి మూవీ చూడాలని ఉందన్నారు. మేమెప్పుడూ మీ అందరికీ నచ్చే సినిమా ఇవ్వాలని కోరుకుంటామని, ఈసినిమాతో అలాంటి ప్రయత్నమే చేశామన్నారు..మైత్రీ ప్రొడ్యూసర్స్ నా ఫేవరేట్ ప్రొడ్యూసర్స్ అని అన్నారు. నా ఫేవరేట్ హ్యూమన్ బీయిగ్స్ కూడ వాళ్లే అని అన్నారు. గత ఏడాదిగా నాకు వాళ్లు ఇస్తున్న సపోర్ట్ మర్చిపోలేనని అన్నారు. కెరీర్‌లో గుర్తుండి పోయే మూవీ 'ఖుషి' అని అన్నారు. ఇందులో నటించే అవకాశం ఇచ్చిన శివ నిర్వాణగారికి థాంక్స్ అన్నారు. ఖుషిలోచాలా మంది సీనియర్ ఆర్టిస్టులు ఉన్నారని, వారి కాంట్రిబ్యూషన్ సినిమాకెంతో బలాన్నిచ్చిందన్నారు. మీరు చూపించే ప్రేమకోసం హెల్దీగా తిరిగి వస్తానని, బ్లాక్‌బస్టర్ ఇస్తానని అన్నారు.కార్యక్రమంలో ఆనంద్ దేవరకొండ, సినిమాటోగ్రాఫర్ జి.మురళి, మైత్రీ సిఇఒ చెర్రీ, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్, సారేగమా మ్యూజిక్ లేబుల్ నుంచి విక్రమ్ మెహ్రా తదితరులు మాట్లాడారు.




## జాతర నేపథ్యంలో 'గణగణ మోగాలిరా..' సాంగ్



ఆర్ఎక్స్ 100, మహాసముద్రం చిత్రాల తర్వాత అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందు తున్న చిత్రం 'మంగళవారం'. పాయల్‌రాజ్‌పుత్ ఒకప్రధాన పాత్రలో నటిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. ఈచిత్రాన్ని ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతిరెడ్డి గునుపాటి, సురేష్ వర్మ.ఎం. నిర్మిస్తున్నారు. బుధవారం ఈసినిమా లోని తొలిపాట గణగణ మెగాలిరా.. విడుదల చేశారు. జాతర నేపథ్యం లో పాటను తెరకెక్కిం చారు. పాన్‌ఇండియా హిట్ కాంతారా , తెలుగు లో విరూపాక్ష సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టు కున్న బి.అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.. భాస్కరభట్ల సాహిత్యం అందించారు. విఎం మహాలింగం ఆలపించారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ కథలో కీలక సందర్భంలో ఈపాట వస్తుందన్నారు. సినిమా చిత్రీకరణ పూర్తయిందని, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతు న్నాయని తెలిపారు. త్వరలోట్రైలర్, సినిమా విడుదల తేదీని వెల్లడిస్తామన్నారు.

## హైదరాబాద్‌లో మెరిసిన నోరా ఫతేహి



మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ తొలిపాన్‌ఇండియా మూవీ 'మట్కా'.. పలాస ఫేమ్ దర్శకుడు కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో టాలీవుడ్ హీరోయిన్, డ్యాన్సర్ నోరా ఫతేహి ఒక హీరోయిన్‌గా నటిస్తున్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీస్థాయిలో నిర్మించనున్న ఈచిత్రం ప్రారంభోత్సవ వేడుక ఇటీవల ఘనంగా జరిగింది. నోరా ఫతేహికి డ్యాన్స్ నంబర్ ఉంటుంది.. తర్వాత పాత్ర ప్రిపరేషన్ కోసం వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.. సబ్జెక్టును ఇష్టపడి, తన పాత్రను పోషించటానికి సిద్ధంగా ఉన్న నోరా, మేకింగ్ దశలో తప్పులు జరగకూడదని, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ సరసన మీనాక్షి చౌదరి మరోహీరోయిన్‌గా నటిస్తున్నారు.. ఇందులో నవీన్ చంద్ర, కన్నడ కిశోర్ నటిస్తున్నారు. ఈసినిమా కోసం 60వ దశకంలో వైజాగ్‌ను తలపించే భారీ వింటేజ్ సెట్‌ను నిర్మించనున్నారు. అప్పటి వాతావరణాన్ని, అనుభూతిని అందించటానికి యూనిట్ అన్నిజాగ్రత్తలు తీసుకుంటోంది.

## 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' రిలీజ్ డేట్

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ బ్యానర్లు గోదావరి డెల్టా నేపథ్యంలో పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రూపొందుతున్న చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి..కోసం యువ కెరటం విశ్వక్‌సేన్‌తో చేతులు కలిపారు.. మాస్‌కాదాస్ విశ్వక్‌సేన్ మునుపెన్నడూ చూడని గ్రే పాత్రలో కన్పించనున్నారు. క్రూరమైన, నేరపూరితమైన చీకటి సామ్రాజ్యంలోన సామాన్యుడి నుంచి సంపన్నుడిగా ఎదగాలని కోరుకునే వ్యక్తి కథగా ఈచిత్రం రూపొందుతోంది.. సితార ఎంటర్‌టైన్



మెంట్స్ నిర్మించిన డీజే టిల్లు చిత్రంతో రాధికగా ఎంతో పాపులారిటీ సంపాదించుకున్న నేహాశెట్టి ఈచిత్రంలో కథానాయికగా నటిస్తునారు. ప్రముఖ నటి అంజలి కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈసినిమా , రచయిత, దర్శకుడు కృష్ణచైతన్య మస్తిష్కంలో పుట్టిన ఆలోచన.. కథ పట్ల ఎంతో నమ్మకంగా ఉన్న ఆయన సృజనాత్మకతతోన ఈచిత్రాన్ని ఎంతో అందంగా మలుస్తున్నారు.. వైవిధ్యభరిత చిత్రాలతో తమ అభిరుచిని చాటుకున్న నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈచిత్రాన్ని ప్రేక్షకులను గొప్ప అనుభూతిని పంచే చిత్రంగా మలచటానికి ఏమాత్రం వెనకడుగు వేయకుండా రూపొందిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.. విద్యార్థుల కోలాహలం మధ్య ఈ మ్యూజికల్ మెలోడీని ఆవిష్కరించారు.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి వెంకట్ ఉప్పులూరి, గోపీచంద్ ఇన్నమూరి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రాన్ని డిసెంబర్ 8న విడుదల చేయటానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. మరిన్ని అప్‌డేట్స్ త్వరలో అందిస్తామన్నారు.

## అంతా కలిసి చూడాల్సిన సినిమా

మైక్ మూవీస్ బ్యానర్‌పై వైవిధ్య మైన సినిమాలను నిర్మిస్తూ అభి రుచిగల నిర్మాతలుగా పేరు తెచ్చుకు న్నారు అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెనడ్డి, రవీందర్‌రెడ్డి సజ్జల. వీరు నిర్మించిన మరో న్యూ కాన్సెప్ట్ మూవీ 'మిస్టర్ ప్రెగ్నెంట్'.. శ్రీనివాస్ వింజనంపాటి దర్శకత్వంలో సయ్యద్ సోహైల్ రియాన్, రూపా కొడవాయుర్ జంటగా నటించారు. ఈనెల 18న



'మిస్టర్ ప్రెగ్నెంట్' మూవీ నిర్మాతలు అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి, రవీందర్‌రెడ్డి సజ్జల

ఈచిత్రం విడుదల కానుంది.. నైజాం ఏరియాలో ఈసినిమాను ప్రముఖ పంపిణీ సంస్థ మైత్రీ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. ఈసందర్భంగా నిర్మాతలు మీడియాతో మాట్లాడారు.అప్పిరెడ్డి మాట్లాడుతూ, మా సంస్థలోప్రతి సినిమా కొత్తగా ఉండేలా చూసుకుంటున్నామని అన్నారు. మేం సినిమాను చూశామని, అవుట్‌పుట్ ఊహించినట్టే వచ్చిందన్నారు. ఇటీవల మైత్రీ డిస్ట్రిబ్యూషన్ వాళ్లు చూశారని, సినిమా చాలా బాగుందని అన్నారని తెలిపారు. నిర్మాత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, మా సంస్థలో ఇప్పటిదాకారా నాలుగు సినిమాలను సక్సెస్‌ఫుల్‌గా రిలీజ్ చేశామన్నారు.. ఈ సినిమాను కమర్షియల్ మూవీ ఫార్మాట్‌లో చూడకూడదని, మిస్టర్ ప్రెగ్నెంట్ చూశాకా చాలా మంది తమ ఎక్స్‌పీరియనన్స మాతో షేర్ చేసుకున్నారని అన్నారు. నిర్మాత రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ, మా బ్యానర్‌లో ముగ్గరం నిర్మాతలం కలిసేసినిమాలు చేస్తున్నామని అన్నారు. ఈచిత్రం ట్రైలర్‌ను నాగార్జునగారు విడుదల చేయటంతో మంచి బూస్టింగ్ వచ్చిందన్నారు.

## 'రోటరీ' బ్రాండ్ అంబాసిడర్‌గా కృష్ణచైతన్య

వందేళ్లకుపైగా ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది 'రోటరీ'. తాజాగా ఈసంస్థ మెంటల్ హెల్త్‌పై ప్రజల్లో అవగాహన కల్గించేందుకు మనోజ్ఞ పేరుతో వరుస కార్యక్రమాలు చేపట్టింది.. ఈ మనోజ్ఞ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా యంగ్ యాక్టర్ కృష్ణచైతన్య ఎంపిక య్యారు. ఒక మంచి సమాజికి సేవా కార్యక్రమానికి ప్రచారకర్తగా ఎంపిక కావటం సంతోషంగా ఉందని అన్నారు. మనోజ్ఞ




కార్యక్రమం ప్రారంభోత్స వంలో రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ బి. శంకర్‌రెడ్డి, కార్యక్రమం కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న డిస్ట్రిక్ట్ చైర్ మెంటర్ హెల్త్ రోటరేరియస్ డాక్టర్ వాసుప్రద కార్తీక్, సపోర్టింగ్ పార్టనర్‌గా వ్యవహరిస్తున్న సిఎండీ మా హాస్పిటల్స్ రోటరేరియస్ మిస్ సునీత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తృణధాన్య వంటకాలను అందిస్తూ..



నల్లబియ్యం, ఎర్రబియ్యం వంటివి ఆరోగ్యానికి మంచిదని తెలిసినా అవి ఎక్కడ దొరుకుతాయి? తృణధాన్యాలతో చేసిన వంటకాలు తినాలనున్నా వండుకొనే ఓపిక కూడా ఉండాలిగా! అరుదైన ఆహార ధాన్యాలనీ, స్వచ్ఛమైన సేంద్రియ పదార్థాలనీ, తృణధాన్య వంటకాలని అందిస్తూ.. వ్యాపారంలో ముందు కెళ్తోంది విశాఖపట్నానికి చెందిన నాత్ర లక్ష్మీ తేజస్వి. గోవుల్ని కాపాడే క్రమంలో వచ్చిన ఈ వ్యాపార ఆలోచన గురించి తెలుసుకుందాం..

తానొకటి తలిస్తే, దైవమొకటి తలిచింది అంటారు కదా. నా విషయంలోనూ అలానే జరిగింది. నేనో జంతు ప్రేమికురాలిని. వీధుల్లో తిరిగే జంతువుల్ని చేర దీసేదాన్ని. ఈ క్రమంలోనే ఆర్గానిక్ ఉత్పత్తుల గురించి తెలుసుకున్నా. అదే నా వ్యాపారానికి నాందైంది. మాది విశాఖపట్నం దగ్గర మధురవాడ. నాన్న రఘునాథ రాజు లెక్చరర్. అమ్మ సుజాత. నాకో అక్క, ఎంటెక్ పూర్తిచేసి బెంగళూరుకు చెందిన సంస్థలో ఆపరేషనల్ మేనేజర్‌గా పని చేసేదాన్ని. ఖాళీ సమయాల్లో జంతు సంరక్షణ చేసేదాన్ని. ఒక రోజు ఆఫీస్‌కి వెళ్లే దారిలో ఆవులను కబేళాకు తరలించే వ్యాన్ ఒకటి కనిపించింది. వెంటనే పోలీసులకి సమాచారమిచ్చా. గోవులను సురక్షిత ప్రదేశానికి పంపించా. కొన్ని రోజుల తర్వాత వెళ్తే అవి అక్కడ లేవు. అడిగితే చనిపోయాయన్నారు. వీల్లూ ఆవుల్ని చంపేవాళ్లతో ఏకమయ్యారని అర్థమైంది. పోలీసులకు చెబితే పట్టించుకోలేదు. అప్పుడే వీటిని అమ్మే ప్రాంతం గురించి తెలుసుకున్నా. విజయనగరం దగ్గర ఆల్లమండ గ్రామంలో విక్రయిస్తున్నారని తెలిసి అక్కడికి వెళ్లాను. రైతులతో మాట్లాడితే.. పెంచలేక పోతున్నామని కొందరు, ముసలివి అయిపోయాయని ఇంకొందరు చెప్పారు. అప్పుడే వాళ్లకి పశు వ్యర్థాలతో చేసే పంచగవ్య ఉత్పత్తుల గురించి చెప్పి.. అవగాహన కల్పించా. అంతావిని.. మార్కెటింగ్ లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆవుల విక్రయాల్ని ఎలానూ ఆపలేకపోయా. కనీసం ఆసక్తి ఉన్న వీళ్లనైనా ప్రోత్సహిస్తే కొన్ని గోవులనైనా రక్షించొచ్చు అనిపించింది. అలా పంచగవ్య ఉత్పత్తులతో నా వ్యాపారం ప్రారంభమైంది.

**నేనే అందుకు సాక్ష్యం...** 19 ఏళ్లకే నాకు థైరాయిడ్, పిసిఓడి సమస్య ఉన్నాయి. దాంతో అధిక బరువు. చాలా ఒత్తిడికి లోనయ్యా, మందులు వాడినా ప్రయోజనం లేకుండా పోయింది. ఆన్‌లైన్‌లో పరిష్కార మార్గాలు వెతికా. అప్పుడే నాకు రసాయనాలు వాడని సేంద్రియ ఉత్పత్తుల గురించి తెలిసింది. సిద్ధ జొన్నలను నా ఆహారంలో భాగంగా చేసుకున్నాక మంచి ఫలితాలు వచ్చాయి. ఆ ప్రయోజనాలని అందరికీ చెప్పాలనుకున్నా. అప్పుడే స్టోర్ పెట్టాలన్న ఆలోచన వచ్చింది.

**బంకమట్టితో కట్టా...** మా దుకాణాన్ని పర్యావరణహితంగా ఉండేలా బంకమట్టి, గాజుసీసాలు, గడ్డి ఉపయోగించి నిర్మించా. దీనికి ఆరునెలల పట్టింది. నేను ఉద్యోగం చేసి దాచిపెట్టిన మొత్తాన్ని దీనిపైనే పెట్టా. నాన్న కొంత మొత్తం ఇచ్చినా సరిపోలేదు. నా స్నేహితులతో చెబితే.. ఇద్దరు పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చారు. రూ.25 లక్షలతో 2021లో స్వచ్ఛా నేచరల్స్ ప్రారంభమైంది. అన్ని రకాల చిరుధాన్యాలు, ఎర్ర, నల్ల, చిట్టి ముత్యాలు, సిద్ధ జొన్నలు ఇలా అరుదైన ఆహారధాన్యాల్ని దుకాణంలో ఉంచాం. డ్రైఫ్రూట్ లడ్డూలు, తృణధాన్యాలతో చేసిన నూడుల్స్, చపాతీలు, పరోటా వంటి రెడీటుకుక్ వంటకాలు అమ్మేవాళ్లం. మొదటి ఆరునెలలూ అంతగా కొనుగోళ్లు లేవు. నేను డీలా పండిన ప్రతిసారి అక్క, నాన్న ధైర్యం చెప్పారు. అన్ని ఒడుదొడుకులు దాటి సంవత్సరం తిరిగేలోపే మా పెట్టుబడి మాకు వచ్చేసింది. ప్రస్తుతం రూ.60 లక్షల వరకూ టర్నోవర్ చేస్తున్నాం. స్టోర్‌కి వచ్చిన పెద్దవాళ్లు అప్పట్లో మా ఇళ్లు ఇలానే బంకమట్టితో ఉండేవంటూ గుర్తుచేసుకుని నాకు చెబుతుంటే సంతోషంగా అనిపించేది. వాళ్ల ప్రశంసలే నాకు కొత్త ఉత్తేజాన్నిస్తున్నాయి. దీనంతటికి కారణమైన గోవులను రక్షించడానికి మంచి ప్రదేశాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా. ఇప్పటికే చుట్టుపక్కల ఏడు గ్రామాల్లో వీటిని రక్షించడానికి అవగాహనా కార్యక్రమాలు చేస్తున్నా. ❑



# సర్వశుభకరం 'శ్రావణం'

**శ్రీమహావిష్ణువు** జన్మ నక్షత్రంమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో వ్రతాలు, పూజలు ఆచరించడం ఎంతో శుభకరమని మన పురాణాలు చెబుతున్నాయి. అంతే కాకుండా చంద్రుడు శ్రవణా నక్షత్రంలో సంచరించే మాసం కావడంతో శ్రావణ మాసంగా పాచుర్యం పొందింది. ఈ మాసం ముఖ్యంగా మహిళలకు ఎంతో సౌభాగ్యప్రదం. ఈ నెలంతా ప్రతి ఇంటా ఆధ్యాత్మిక సుమాల గుబాళింపులే దర్శనమిస్తాయి. శ్రావణ మాసంలో మంగళ, శుక్రవారాలలో అమ్మ వారిని భక్తిశ్రద్ధలతో నిండు మనసుతో పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం, సౌభాగ్యప్రదమయిన శ్రావణ మాసంలో మహిళలు భక్తి శ్రద్ధలతో చేసే వ్రతం ఐశ్వర్యాలనిస్తాయని చెబుతారు.

శ్రావణమాసంలో లక్ష్మీదేవిని పూజిస్తే శుక్రగ్రహ దోషాలు కూడా నివారణ అవుతాయని మహిళలు నమ్ముతారు. అందుకేఈ మాసమంతా మహిళలలో భక్తిభావం పొంగిపొర్లుతుంది. ఏ ఇంటిలో చూసినా వ్రతాలు, నోములతో ఆధ్యాత్మక భావం కనపడుతుంది. కుటుంబసభ్యుల సంక్షేమం కోసం వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించి, లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందుతారు. సృష్టి, స్థితి లయకారిణి అయిన అమ్మవారు అనంత శక్తి స్వరూపిని. ఈ ప్రపంచమంతా సర్వం తానై ఇమిడి ఉంది. అమ్మ కరుణ ఉంటే చాలు కష్టాలు, దుఃఖాలు అన్నీ క్షణంలో మటుమాయమై పోతాయంటారు. సకల శుభాలనిచ్చే శ్రీ మహాలక్ష్మి శ్రావణమాసములో వరలక్ష్మిగా పూజలందుకుంటుంది. వరలక్ష్మీదేవిని భక్తితో పూజించి, నిష్టగా, నైవేద్యాలు సమర్పించిన వారింట అమ్మవారు కొలువై ఉంటుంది. వరలక్ష్మీదేవిని భక్తితో పూజించి, నిష్ఠగా, నైవేద్యాలు సమర్పించిన వారింట అమ్మవారు కొలువై ఉంటుందని భక్తుల విశ్వాసం. శ్రావణ పౌర్ణమినాడు సోదర అనుబంధాల్ని గుర్తుచేసి ఆత్మీయానురాగాల పండుగ రాఖీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మహిళలకు రక్షణగా నిలవడడమే ఈ పండగ యొక్క ముఖ్య ఉద్దేశం. విశేష ఫలితాలిచ్చే శ్రావణమాసం మహిళలందరికీ మంగలప్రదమైనది.. ఎంతో శుభదాయకమైనది.

- కాయల నాగేంద్ర

# మూడు రంగుల సోయగాలు



త్రివర్ణ పతాకాన్ని స్ఫూర్తిగా తీసుకొని మువ్వన్నెల జెండా థీంను యువత అనుసరిస్తోంది. ఆహార్యం నుంచి ఆలంకరణ వరకు కాషాయం, తెలుపు, ఆకుపచ్చ వర్ణాలను మిళితం చేసుకొని మరీ మురిసిపోతోంది. పడతులు మూడు రంగుల చీరలో మెరిసిపోతూ.. మేకప్‌లోనూ ఈ ట్రెండ్‌ని అనుసరిస్తున్నారు. నగ సౌందర్యంలోనూ మూడు రంగులద్దుకొంటున్నారు.















# వీటితో తక్షణ శక్తి !

పండ్లతో శరీరానికి కావలసిన పోషకాలు. యాంటీ ఆక్సిడెంట్లు అభిస్తాయి.

◗ బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీస్, రాస్ప్‌బెర్రీస్, గూస్‌బెర్రీస్ అని రకరకాల బెర్రీలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విట మిన్స్, తగినంత ఫైబర్ లభిస్తుంది. రోజూ అరకప్పు నుంచి ఒక కప్పు బెర్రీస్ తీసుకోవాలి గ్రిల్డ్ మీట్, సలాడ్స్‌తో కలిపి కూడా బెర్రీస్ తినొచ్చు.

◗ యాపిల్స్, పియర్స్‌లో చక్కెర తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.

◗ నిమ్మజాతి పండ్లలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కానీ ద్రాక్షపండ్లలో ఉండదు. వీటిని సలాడ్స్‌తో కలిపి తీసుకోవచ్చు. ద్రాక్షను అవకాడో ముక్కలతో కలిపి తీసుకుంటే మరింత ఆస్వాదించవచ్చు.

◗ యాపిల్స్, పియర్స్‌లో మాదిరిగానే ఆప్రికాట్స్ పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. అంతేకాకుండా విటమిన్ సి, ఫైబర్ అధికంగా లభిస్తుంది.



◗ అరటి పండ్లు ఏడాది పొడవునా లభిస్తాయి. వీటిని ఎనర్జీ పవర్ హౌజ్‌లుగా చెప్పుకోవచ్చు.

◗ వేసవిలో ముందుగా ఇష్టపడేది మామిడి పండ్లనే. ఈ సీజన్‌లోనే మామిడి పండ్లు లభిస్తాయి. నేరుగా తినే కన్నా జ్యూస్ రూపంలో తీసుకుంటే తక్షణ శక్తి లభిస్తుంది. శరీరానికి కావలసినపోషకాలు సమకూరుతాయి. ❑

## రబ్డీ క్యారెట్ హల్వా

**కావాల్సినవి :** క్యారెట్–కేజి, చక్కెర–మూడు కప్పులు, నెయ్యి–మూడు పెద్ద చెంచాలు, కండెన్స్‌డ్ మిల్క్–సగం టిన్, చిక్కటి పాలు–లీటరు, యాలకుల పొడి–చెంచాన్నర, చెర్రీలు, డ్రైఫ్రూట్స్–కొన్ని (అలంకరణకు)

**తయారీ :** క్యారెట్‌ను శుభ్రంగా కడిగి, ఆరిన తర్వాత పొట్టు తీసి సన్నగా తురమాలి. పొయ్యి మీద అడుగు మందంగా ఉండే గిన్నె పెట్టి పాలు పోసి వేడి చేయాలి. అవి మరుగుతున్నప్పుడు క్యారెట్ తురుము వేసి పాలు సగమయ్యే వరకు మూత పెట్టి ఉడికించాలి. మధ్యలో కలుపుతూ ఉండాలి. బాగా దగ్గర పడ్డాక నెయ్యి, చక్కెర వేసి మరో పది నిమిషాలు కలుపుతూ ఉండాలి. పదార్థాం నుంచి నెయ్యి పైకి తేలే వరకు చిన్నమంటపై మగ్గించాలి. పొయ్యి కట్టేసి క్యారెట్ మిశ్రమాన్ని చల్లార్చుకోవాలి. ఈ సమయంలో రబ్డీని తయారు చేసుకోవాలి. సాధారణంగా రబ్డీని పాలను మరిగించి తయారు చేస్తారు. దీనికి ఎక్కువ సమయం పడుతుంది. అలా కాకుండా సులువుగా చేసుకునేందుకు కండెన్స్ మిల్క్‌ను వాడుకోవచ్చు. గిన్నెలో పంచదార, కండెన్స్‌డ్ పాలు పోసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని పొయ్యి మీద పెట్టి చిన్న మంటపై మరిగించాలి. యాలకుల పొడి వేసి స్టవ్ ఆఫ్ చేసి రబ్డీని చల్లార్చాలి. ప్లేట్‌లో క్యారెట్ హల్వా తీసుకుని రబ్డీ, డ్రైఫ్రూట్స్, చెర్రీలతో అలంకరించుకుంటే తియ్యటి క్యారెట్ రబ్డీ హల్వా రెడీ. దీన్ని వేడి వేడిగా లేదా చల్లచల్లగా ఎలాగైనా తినొచ్చు. ❑



# డాక్టర్ల సూచనలు పాటించండి !

వ్యథ

**ప్రశ్న :** వంద అబద్ధాలు చెప్పి ఒక పెళ్లి చేయమంటారు పెద్దలు. మేము ఒకే అబద్ధం చెప్పి మా అమ్మాయి పెళ్లి చేశాము. ఇప్పుడు కుటుంబ, మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నాము. వియ్యపువారి దృష్టిలో మోసగాళ్లుగా ముద్రపడ్డాము. అల్లుని దృష్టిలో ద్రోహులుగా మిగిలిపోయాము. కూతురి కోపావేశాలకు గురి అవుతున్నాము. మాకు ఒక్కతే అమ్మాయి. మా వారు ట్యాక్సీ డ్రైవర్, నేను టైలర్. చాల కష్టపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నాము. వృద్ధులైన మా అత్తమామలు మాపైన ఆధారపడి ఉన్నారు. ఉన్న ఒక కూతురిని ప్రయోజకురాలిని చేయాలని కొద్ది పేరున్న స్కూలులో పదవతరగతివరకు చదివించాము. తరువాత ఆమెనుఎలాగైనా డాక్టరును చేయాలన్న ఉద్దేశ్యంతో కొంత మంచి పేరున్న ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో చేర్చాము. పదివరకు బాగా చదివిన ఆమె ఇంటర్‌లో చేరిన తరువాత కొంత వెనుకబడింది. భయం, ఆందోళనకు గురయ్యేది. అర్థంకాలేదని చదివిందే చదవడం, రాసిందే తిరిగి రాయడం చేసేది. అలాగే నిదానంగా అన్నం తినడం అలవాటు చేసుకున్నది. బాత్‌రూమ్‌కు వెళితే కనీసం అర్ధగంట అక్కడే గడిపేది. రాను రాను కాలేజికి పోనని మెండికేయడం ప్రారంభించింది. చాలా కష్టం మీద ఇంటర్ మొదటి సంవత్సరం చదివించాము. అయితే పరీక్షల్లో రెండు సజెక్టుల్లో ఫెయిలయ్యింది. దీంతో ఆమెకు చదువు పట్ల మరింత భయం పెరిగింది. ఇక కాలేజి మానేస్తానని మొరాయించింది. దీనితో ఆమె మనసు మార్చడానికి సైకాలజిస్టు వద్ద కౌన్సెలింగ్ చేయించాము. ఆయన పరిశీలించి మా అమ్మాయి తీవ్రమైన అబ్సెసివ్ ఆంపల్సివ్ డిజార్డర్‌తో బాధపడుతున్నదని చెప్పారు. అలాగే ఒత్తిడి తట్టుకోలేక కొద్దిపాటి డిప్రెషన్‌కు గురవుతున్నట్టు తెలిపారు. చిన్న తనం నుంచి అమ్మాయిలలో అనొరెక్సియా నర్వోసా (ఆహారం తక్కువగా తినడం) సమస్య ఉన్నట్టు గుర్తించారు. 18 సంవత్సరాల వయస్సు ఉన్న ఆమె కేవలం 39 కిలోల బరువు ఉంది. అన్ని పరిశీలించిన ఆయన కౌన్సెలింగ్ సరిపోదని సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించమని సూచించారు. దీంతో సైకియాట్రిస్టు ద్వారా చికిత్స ప్రారంభించాము. ఏడాదిపైగా మందులు వాడిన తరువాత ఆమెలో తీవ్రత కొంత తగ్గింది. డాక్టరు కూడ డోసు తగ్గించారు. ఇక పెళ్లి అయినా చేస్తే బాధ్యత తీరిపోతుందని భావించాము. డాక్టరును అడిగితే ఫరవాలేదని చెప్పారు. అయితే మందులు, చికిత్సకొనసాగించాలని, పెళ్లివారికి విషయం చెపితే మంచిదని అన్నారు. అయితే డాక్టరు మాటలను కొంత నిర్లక్ష్యం చేశాము. అమ్మాయి డాక్టర్ కాలేకపోయానన్న దిగులు వల్ల సరిగా తినడం లేదని వియ్యపువారికి చెప్పారు. పెళ్లయితే ఇవన్నీ మరచిపోతాదని, ఒక బిడ్డ పుడితే పూర్తిగా మారిపోతుందని మా తెలివి తేటలు ప్రదర్శించి చెప్పాము. వారు నమ్మి పెళ్లికి సమ్మతించారు. దీంతో మందులు కూడ అవసరం లేదనుకుని మానేశాము. నెల తరువాత శక్తి మేరకు పెళ్లి చేశాము. పెళ్లయిన మూడు నెలలకే అమ్మాయి గర్భం దాల్చింది. అయితే మళ్లీ సమస్యలు మొదటికి వచ్చాయి. దీంతో ఆమె భర్త, అత్త మామలు నిలదీసి నిజాలు రాబట్టారు. మమ్మల్ని దోషులుగా నిలబెట్టి, చీవాట్లు పెట్టారు. వారే మళ్లీ డాక్టరు వద్దకు తీసుకెళ్ళారు. అయిన గర్భం దాల్చిన సమయంలో సైకియాట్రిస్టు మందులు వాడటం మంచిది కాదని చెప్పారు, గైనకాలజిస్టు సలహా తీసుకుంటే మంచిదన్నారు. గైనకాలజిస్టు ఈ దశలో మందులు వాడటం వల్ల బిడ్డపై దుష్ఫలితాలు పడే అవకాశం ఉందని చెప్పారు. ఆమె పరిస్థితి చూసి అబార్షన్ చేయిస్తే మంచిదన్నారు. తల్లి బరువుతక్కువగా ఉందని పైగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్నందున, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా పుడుతుందని చెప్పలేమన్నారు. అయితే మా అమ్మాయి అత్తమామలు, భర్త అబార్షన్ చేయించడానికి సమ్మతించడం లేదు. మందులు మానేసి, మంచి ఆహారం పెట్టి తొమ్మిదినెలలు భరిద్దామని అంటున్నారు. ప్రసవించిన తరువాత, చికిత్స ప్రారంబిద్దామని అంటున్నారు ఈ దశలో ఏమి చేస్తే మంచిదో సలహా ఇవ్వండి. - ఒక సోదరి, మహబూబ్‌నగర్



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**జవాబు :** అమ్మా మీరు సంక్లిష్ట ప్రశ్నవేశారు. శారీరక ధర్మం, సామాజిక న్యాయం, వైద్య శాస్త్రం మూడు మూడు కోణాల్లో ఆలోచింపజేస్తున్నాయి. మూడు మార్గాలు సూచిస్తున్నాయి. యే నిర్ణయం తీసుకున్నా మంచి, చెడులు తప్పవు. అబార్షన్ చేయించడం ధర్మకాదని కొందరు భావిస్తారు. ఇది సామాజిక న్యాయానికి విరుద్ధం అనేవారు ఉన్నారు. అయితే క్లిష్టమైన సమయంలో అబార్షన్ చేయించడం మంచిదని వైద్యులు, విజ్ఞులు అంటారు. ఇప్పుడు అబార్షన్ చేసినా, మళ్ళీ పిల్లలను కనే అవకాశం ఉంటుంది. అయితే కొన్ని జాగ్రత్తలు పాటించవలసి ఉంటుంది. ఆ వివరాలు గైనకాలజిస్టు చెపుతారు. మీ వియ్యపువారు అన్నట్టు తొమ్మిది నెలలు భరిస్తే బిడ్డపుడుతుందనడంలో సందేహం లేదు. పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటే దానికి మించిన సంతోషం లేదు. అయితే పుట్టేబిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్ని గ్యారంటీ లేదు. గర్భంవల్ల మరింత ఒత్తిడిపెరిగి తల్లిలో రుగ్మతలు తీవ్రం కావచ్చు. ప్రినేటల్ డిప్రెషన్, సైకోసిస్ తలెత్తే అవకాశము ఉంటుంది. దానివల్ల మరిన్ని సమస్యలు ఉత్పన్నం కావచ్చు. అమ్మాయి బరువు తక్కువగా ఉంది. పైగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్నందున అబార్షన్ చేయించడమే మంచిదని ఎక్కువ మంది భావిస్తారు. అయితే బయటివారి భావాలు వేరు వైద్య శాస్త్రం చదివిన డాక్టర్ల సలహాలు వేరు. సెంటిమెంట్లకు తావు లేకుండా డాక్టర్ల సూచనలు పాటించడమే శ్రేయస్కరం. ❑



# (అ)ద్వితీయ సాయీ పత్రిక

ఆధ్యాత్మికం



అది మార్చి 1923వ 18వ తారీకు,ఆదివారం, చైత్ర మాసం శుక్ల పక్ష పాడ్యమి-అంటే ఆ దినం ఉగాది. ఆ శుభ దినాన శ్రీ సాయి లీల మ్యాగజైన్ ప్రారంభమైంది. ఇది సాయి పరంగా రెండవ మ్యాగజైన్. మొదటి మ్యాగజైన్‌ను పూనా నుండి విడుదల చేశారు. సాయి భక్తుడైన హరి వినాయక్ సాఠే తదితరులు. అయితే మొదటి మ్యాగజైన్‌ను కొద్ది కాలంలోనే మూసి వేశారు.

ఈ శ్రీ సాయి లీల 2018 నాటికి 95 వసంతాలు పూర్తి చేసుకుంది. శ్రీ సాయి లీలా మ్యాగజైన్‌కు మొది సంపాదకుడు శ్రీ గణేశ్ మహాజని. ఆయనను అందరూ కాకా మహాజని అని పిలుస్తారు. పత్రిక మరాఠీ భాషలో ఉండటం వల్ల, సంపాదకీయం మరాఠీలోనే ఉండేది. మొదటి పత్రిక మాదిరి లేదా నమూనాగా విడుదల చేశారు.



సాయి భక్తులకు ఉచితంగా ఒక కాపీ పంపి వారిని చందాదారులుగా చేర్చి పత్రికను ప్రోత్సహించండి. అని మనవి చేశారు. సంపాదకులు. పత్రిక స్థాపనకు ముఖ్యమైన రెండు ఉద్దేశాలు ఇలా ఉన్నవి. సాయి లీలలను అన్నింటిని పోగుచేసి, ప్రచురించటం కష్టం. కనుక వీలయినన్ని సాయి లీలలను పోగుచేసి, ప్రచురించటం ఇంకా భక్తుల అనుభవాలను భక్తుల శీర్షిక కిందను, శ్రీ సాయి సచ్చరితను ధారావాహికంగా ప్రచురించటం. అలా మొదలైన ఈ పత్రిక ఇంతింతై వటుడింతై నట్లు, అనేక వేల కాపీలతో, అనేక భాషలలో, దేశ, విదేశీ సాయి భక్తుల, ఇతరుల ఆదరాభిమానాలు పొందింది. ఆనాడు హేమాడ్ పంత్ ప్రారంభించిన సాయి సచ్చరిత్ర తరువాత ఆంగ్లంలో కూడా అనువాదమై ప్రచురితమైంది. సాయిలీల సాయీసరస్వతి నుదిటి తిలకం.

- యం.పి.సాయినాథ్

# దిగ్గజ ఫుట్‌బాల్ ఆటగాడు హాబీబ్ కన్నుమూత



**హైదరాబాద్:** భారత ఫుట్‌బాల్ దిగ్గజంగా పేరున్న క్రీడాకారుడు అర్జున అవార్డుగ్రహీత మహ్మద్ హాబీబ్ కన్నుమూసారు. నగరానికి చెందిన 74 ఏళ్ల హాబీబ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కొన్నేళ్లనుంచి డిమెన్షియా, పార్కిన్సన్స్ సిండ్రోమ్‌తోపాటు వయసురీత్యా వచ్చే అనారోగ్యసమస్యలతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలున్నారు. 1949 జులై 17న హైదరాబాద్‌లోజనిక్మంచిన హాబీబ్ ఫార్వర్డ్ ఆటగాడిగా భారత్‌కు ఆడారు. 1970 బ్యాంకాక్ ఆసియా క్రీడల్లో కాంస్యం గెలిచిన భారత జట్టులో ఆయన ఉన్నారు. మరొక హైదరాబాద్ ప్లేయర్ సయ్యద్‌నయీముద్దీన్ కెప్టెన్‌గాఉన్నారు. దేశంలో తొలి ప్రొఫెషనల్ ఫుట్‌బాలర్‌గా హాబీబ్ పేరు తెచ్చుకున్నారు. 1965 నుంచి 1976 మధ్యకాలంలో టీమిండియాలోకొనసాగారు. అత్యుత్తమ మిడ్‌ఫీల్డర్‌గా పేరు సాధించారు. 1980లో కేంద్రం ఆయనను అర్జున అవార్డుతో సత్కరించింది. హాబీబ్‌కు కోల్‌కత్తాలో మంచి ఫ్యాన్స్ ఉన్నారు. 1978లో మోహన్‌బగాన్‌జట్టు తరపున క్లబ్‌ఫుట్‌బాల్‌కు తొలిసారి ఆడారు. 1969లో సంతోష్‌ట్రోఫీలో బెంగాల్ తరపున ఆయన బరిలోకి దిగారు. ఈస్ట్‌బెంగాల్, మోహన్‌బగాన్, మహ్మడాన్ స్పోర్టింగ్ క్లబ్‌ల తరపున ఆడారు. కెరీర్‌ముగిసే సమయంలో అంతర్జాతీయ దిగ్గజం పీలే తనను కౌగలించుకుని శుభాకాంక్షలు తెలిపిన అంశాన్ని ఆయన ఎప్పటికీ మరిచిపోలేదు. ప్లేయర్‌గానే కాకుండా కోచ్‌గా కూడా సేవలందించారు. రిటైర్ అయ్యాకా టాటాఫుట్‌బాల్ అకాడమీకి భారతఫుట్‌బాల్‌సంఘానికి చెందిన అకాడమీకి కోచ్‌గా ఉంటూ అనేకమందిని తీర్చిదిద్దారు.

# ఐర్లాండ్ సిరీస్‌కు బుమ్రా టీమ్ రెడీ



**న్యూఢిల్లీ:** ఐర్లాండ్‌తో ఈనెల 18నుంచి జరిగే మూడు టి20ల సిరీస్‌కు జస్‌ప్రీత్‌బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఆసియాకప్, వన్డేప్రపంచకప్ వంటి టోర్నీల ముందు పొట్టిఫార్మాట్ ఎందుకు అనే సందేహం వస్తోంది. అయితే ఈసిరీస్‌ను భారత జట్టు తన ప్రయోగాలకు వేదికచేసుకుంది. కొందరి ఫిట్‌నెస్‌ను పరీక్షించుకోడానికిసైతం ఉపయోగిస్తోంది. ఆసియాగేమ్స్‌లో పాల్గొనే రుతురాజ్‌గైక్వాడ్ నేతృత్వంలోని జట్టుసభ్యులకు మరింత అనుభవం వచ్చేందుకు ఈ సిరీస్ సహాయపడుతోంది. ఏడాది తర్వాత గ్రౌండ్‌లోకి వస్తున్న బుమ్రాకు ఐర్లాండ్ టి20 సిరీస్‌కు కెప్టెన్సీ అప్పగించారు. ఫిట్‌నెస్ నిరూపించుకునేందుకు ఇదే సరైన వేదిక అని చెప్పాలి. మరో పేసర్ ప్రసిద్‌కృష్ణ కూడా ఐర్లాండ్‌తో సిరీస్‌కుఎంపికైన సంగతి తెలిసిందే. ఆతడూ తన సత్తానునిరూపించుకుంటే ఆసియాకప్ సహా వనేడ ప్రపంచకప్‌జట్టులోకి ఎంట్రీ ఇచ్చేందుకు ఛాన్స్ ఉంటుంది. విండీస్ సిరీస్‌లో మెప్పించలేకపోయిన సంజూశాంసన్‌కు ఈసిరీస్ మరో ఛాన్స్‌గా వచ్చింది. ఐర్లాండ్‌లో టీమిండియా మూడుసార్లుపర్యటించింది. 2018లో విరాట్‌కోహ్లీనాయకత్వంలో రెండు టి20ల్లో ఐర్లాండ్‌తోపోటీపడింది. రెండింటా భారత్ గెలిచింది. తర్వాత 2022లో హార్దిక్ పాండ్యతో రెండు టి20లు ఆడింది. అక్కడకూడా భారత్‌దే విజయం. ఇపుడు బుమ్రా కెప్టెన్సీలో బరిలోకి దిగుతోంది. ముందు 2009 టి20 ప్రపంచకప్‌లో రెండుజట్లు తలపడ్డాయి. అక్కడా గెలుపు భారత్‌దే అయితే ఐర్లాతండ్‌ఓడినంతమాత్రన తక్కువగా అంచనావేయలేం. టి20ల్లో భారత్‌పైనే 221/5 భారీ స్కోరు సాధించింది.

# సూపర్‌ఫామ్‌లో ఉన్న పృథ్వీషాకు గాయం



**న్యూఢిల్లీ:** టీమిండియా యువ ఓపెనర్ నార్తంప్టన్‌షైర్ స్టార్ క్రికెటర్‌పృథ్వీషా రాయల్ అండన్ వన్డేకప్ 2023నుంచి అర్ధాంతరంగా బయటికి రావాల్సి వచ్చింది. టోర్నీలో విధ్వంసకర డబుల్‌సెంచరీతోపాటు సుడిగాలిసెంచరీచేసి భీకరఫామ్‌లో ఉండిన షా దర్హమ్‌తోజరిగినమ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్‌చేస్తూ గాయపడ్డాడు. ముందుగా అనుకున్న దానికంటే గాయం తీవ్రత ఎక్కువ ఉండటంతో తప్పనిసరిపరిస్థితుల్లో షా జట్టునుంచి తప్పుకున్నాడు. నార్తాంప్టన్ యాజమాన్యం షాను అయిష్టంగాజట్టునుంచి విడుదలచేసింద.ఇ జట్టు అధికారిక ట్విట్టర్‌లో ఈ అంశం వెల్లడించింది. రాయల్ లండన్ వన్డేకప్ తదుపరిమ్యాచ్‌లకు పృథ్వీషా అందుబాటులో ఉండడు. దర్హమ్‌తోమ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్‌చేస్తూ షా గాయపడ్డాడు. టోర్నీలో లీడింగ్‌రన్‌స్కోరర్ నాలుగు మ్యాచ్‌ల్లో డబుల్‌సెంచరీ,మరో సెంచరీ సాయంతో 429 పరుగులుచేసాడు. ఆయినా జట్టులోలేకపోవడం ఎంతో లోటు. స్కాన్‌రిపోర్టుల్లో షాగాయం చాలా తీవ్రమైనదని తెలిసింద.ఇత్వరలో లండన్‌లో బిసిసిఐ ఆధ్వర్యంలోని స్పెషలిస్టు డాక్టర్‌ను కలుసుకుంటారు. తక్కువ వ్యవధిలో షా నార్తంప్టన్‌షైర్‌పై తీవ్ర ప్రభావంచూపించాడని జట్టుకోచ్‌జాన్ సాడ్లర్ ట్వీట్‌చేసాడు.

# ఐసిసి ర్యాంకుల్లో సూర్యభాయ్ టాప్‌గేర్!



**ముంబయి:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు చెలరేగిపోయారు. ఎప్పటిలాగే సూర్యకుమార్‌యాదవ్907 పాయింట్లతో టి20ల్లో తన అగ్రస్థానం నిలబెట్టు కున్నాడు. యువబ్యాటర్ శుభ్‌మన్‌గిల్ ఏకంగా 43స్థానాలు మెరుగుపడి 25వ ర్యాంక్‌లో నిలిచాడు. టాప్10లో సూర్యకుమార్ మినహా మరే భారత క్రికెటర్‌కు చోటు దక్కలేదు. రెండోర్యాంక్‌లో ఉన్న మహ్మద్‌రిజ్వాన్ 811కకు సూర్యకుమార్‌పాయింట్ల వ్యత్యాసంభారీగానే ఉంది. విండీస్ పర్యటనలో అంతర్జాతీయ కెరీర్‌నుప్రారంభించిన తిలక్‌వర్మ 509పాయింట్లతో 46వ స్థానంలోఉన్నాడు. యశస్విజైస్వాల్ 395 పాయింట్లతో 88వ ర్యాంక్‌సాధించారు. ఇక బౌలింగ్‌లో మాత్రం తొలిపదిమందిలో టీమిండియా బౌలర్లులేరు. ఆల్‌రౌండర్ జాబితాలో హార్దిక్ పాండ్య 250 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. ఇక వన్డేఫార్మాట్‌లోశుభ్‌మన్‌గిల్ 743 పాయింట్లు, ఐదోస్థానంలో ఉన్నాడు. కోహ్లీ 705 పాయింట్లతోతొమ్మిదోస్థానంలో ఉన్నాడు. వన్డే బౌలర్ల జాబితాలో మహ్మద్‌సిరాజ్ 670 పాయింట్లతో నాలుగోస్థానం, కుల్దీప్‌యాదవ్ 622 పాయింట్లతో పదోస్థానంలో కొనసాగారు.

వెస్టిండీస్‌తో టి20 సిరీస్ ఓడినప్పటికీ భారత్‌కు ర్యాంక్‌మాత్రం మారలేదు. 264 రేటింగ్‌పాయింట్లు లభించాయి. ప్రస్తుతం భారత్ అగ్రస్థానంలోనే ఉంది. అయితే ఇంగ్లండ్ 259 పాయింట్లనుంచి గట్టిపోటీ ఉంది. కివీస్‌తో జరిగే టి20 సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తే స్థానాలు మారతాయి. వన్డేల్లో మాత్రం భారత్ 113 పాయింట్లతోమూడోస్థానంలో ఉంది. అగ్రస్థానంలో ఆస్ట్రేలియా 118, పాకిస్థాన్ 116 తొలిరెండుస్థానాల్లో కొనసాగాయి.

# బిగ్‌మాన్ ఈజ్ బ్యాక్

## జట్టులోకి బెన్‌స్టోక్స్ రీ ఎంట్రీ



**లండన్:** వన్డేక్రికెట్‌కు గత ఏడాది జులైలో గుడ్‌బై చెప్పిన జట్టు స్టార్ ప్లేయర్ బెన్‌స్టోక్స్ మళ్లీ జట్టులోకి వచ్చాడు. వరుసగా స్టోక్స్‌తో చర్చలుజరిపి న్యూజిలాండ్‌తోజరిగే వన్డే సిరీస్‌లో ఆడేందుకు అంగీకరింపచేసింది. దీనితో ఈఏడాది అక్టోబరు 5నుంచి భారత్ వేదికగా జరిగే వన్డేవరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్ తరపున ఈ లెఫ్ట్‌హ్యాండర్ కనిపిస్తాడు. స్టార్ ఆల్‌రౌండర్‌గా కొనసాగుతున్న బెన్‌స్టోక్స్ తన రిటైర్మెంట్‌నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. టెస్టు కెప్టెన్ అయ్యాక ఆ ఫార్మాట్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టేందుకు వన్డేలకు తగ ఏడాది స్టోక్స్ రిటైర్మెంట్‌ప్రకటించాడు. అనుకున్నట్లుగానే కోచ్‌బ్రెండన్ మెక్‌కల్లమ్‌తోకలిసి బజ్‌బాల్ ఆటను టెస్టుల్లో పరిచయంచేసి మంచి ఫలితాలే సాధిస్తున్నాడు. కానీ వచ్చే ఏడాదిజనవరివరకూ ఇంగ్లండ్‌క్రికెట్‌జట్టుకు టెస్టుమ్యాచ్‌లు లేవు. అంతేకాకుండా 50 రోజుల్లో భారత్ వన్డే వరల్డ్‌కప్‌ప్రారంభం అవుతుంది. ఇంగ్లండ్ మేనేజ్‌మెంట్ విజ్ఞప్తిమేరకు వన్డేక్రికెట్ ఆడేందుకు స్టోక్స్ అంగీకరించాడు. భారత్‌లోజరిగే వన్డేవరల్డ్‌కప్‌లో కూడా ఆడతానని అన్నాడు. బిగ్‌మాన్ ఈజ్ బ్యాక్ అంటూ స్టోక్స్ ఫోటోను జతచేసి ఈసిబి ట్వీట్‌చేసింది. ఈనెల 30నుంచి న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌ప్రారంభం అవుతుంది.

# పూర్తిఫిట్‌నెస్ దిశగా రిషబ్‌పంత్



**డెహ్రాడూన్:** ఘోరరోడ్డుప్రమాదంలో గత ఏడాది తీవ్రంగా గాయపడిన వికెట్‌కీపర్‌బ్యాటర్ రిషబ్‌పంత్ గాడిలోకి వస్తున్నాడు. మూడు సర్జరీల తర్వాత ప్రమాదంనుంచి కోలుకుని తిరిగి మైదానంలోకి పంత్ దిగేందుకు సిద్ధం అవుతున్నాడు. 18 నెలలు పడుతుందని వైద్యులు చెపుతున్నా తొమ్మిదినెలల్లోనే పంత్ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. రిషబ్‌పంత్ బ్యాటింగ్‌చేస్తున్న విడియో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్ అయింది. 33 సెకన్ల నిడివి ఉన్న ఈ విడియోలో మైదానాన్ని మొక్కఉతూ బ్యాటుతో అడుగుపెట్టాడు పంత్.చఅంతేకాకుండా తనదైన శైలిలో బ్యాటింగ్ కొనసాగించాడు. ఒప్రాక్టీసు మ్యాచ్‌సందర్భంగా పంత్ బ్యాటింగ్‌కుద ఇగాడు. ఈ దృశ్యాలను నెటిజన్లు సోషల్‌మీడియాలోపోస్టుచేసారు. పంత్ మైదానంలో అడుగుపెట్టింది మొదలు బ్యాటింగ్‌చేస్తున్నంతసేసు అక్కడున్నవారు అరుస్తుండటం ఆ విడియోలో రికార్డయింది. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో పంత్ ఉన్నాడు. ఆతడికోసం ప్రత్యేక ఫిట్‌నెస్‌షెడ్యూలు తయారుచేసారు. పంత్ ఇపుడు బ్యాటింగ్‌తోపాటు వికెట్‌కీపింగ్ సైతంప్రాక్టీస్‌చేస్తున్నట్లు బిసిసిఐ వర్గాలు తెలిపాయి. పంత్ బ్యాటింగ్‌చేస్తున్న విడియో సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో ఆతడి ఫ్యాన్స్ ఫుల్‌ఖుషీలో ఉన్నారు. త్వరలోనే తాము పంత్‌ను టీమిండియా జెర్సీలో చూస్తామని హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# వాణిజ్యం

# టిసిఎస్ 'తేజస్'కు రూ.7,492 కోట్ల ఆర్డర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** దేశంలో టెలికం రంగం శరవేగంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో నూతన 5జి సాంకేతికతను కంపెనీలు అన్ని నగరాలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. వీటితో పోటీ పడేందుకు ప్రభుత్వ యాజమాన్యం లోని బిఎస్ఎన్ఎల్ కూడా తన సాంకేతిక పరివర్తనను ప్రారంభించింది. ఈ క్రమంలో నూతన 4జి, 5జి సాంకేతికతతో కొత్త జవసత్వాలు పొందేందుకు బాధ్యతలను టాటాలకు చెందిన టిసిఎస్‌కు అప్పగించింది. అయితే తాజాగా టిసిఎస్ ఇందుకు అవసరమైన టెలికాం పరికరాలకు సంబంధించిన రూ.7,492 కోట్ల విలువైన ఆర్డర్‌ను తేజస్ నెట్‌వర్క్స్ కంపెనీకి అప్పగించింది. దీంతో కంపెనీ షేర్లు బుధవారం మార్కెట్లో రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. టిసిఎస్, తేజస్ నెట్‌వర్క్స్ కంపెనీలు రెండూ టాటాగ్రూప్‌కు చెందినవే. తేజస్ నెట్‌వర్క్స్ అనేది టాటాగ్రూప్‌లోని వైర్‌లెస్ నెట్‌వర్కింగ్ ఉత్పత్తులను డిజైన్ చేసి తయారు చేస్తున్న విభాగం. టిసిఎస్‌తో బిఎస్ఎన్ఎల్ పాన్-ఇండియా 4జి/5జి నెట్ వర్క్



కోసం దాని రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ (ఆర్ఎఎన్) పరికరాల సరఫరా, మద్దతు మరియు నిర్వహణ సేవలకోసం మాస్టర్ కాంట్రాక్ట్‌ను అమలుచేసినట్లు తేజస్‌తెలిపింది. ఆర్డర్‌లో భాగంగా 2023-2024 కేలండర్‌సంవత్సరాల్లో తేజస్ 1,00,000 సైట్‌లకు పరికరాలను సరఫరా చేయనుందని తెలుస్తోంది. అత్యాధునిక 4జి/5జి ఆర్ఎఎన్ ఉత్పత్తులను దాదాపు 18 నెలల పాటు బిఎస్ఎన్ఎల్ కఠినమైన ఫీల్డ్ టెస్టింగ్‌లకు గురి చేసిందని తేజస్ నెట్‌వర్క్స్ యొక్క సిటిఎ వెల్లడించారు. తేజస్ నెట్‌వర్క్స్ 75 దేశాల్లో టెలి కమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు, యుటిలిటీస్, డిఫెన్స్ అండ్ ప్రభుత్వ సంస్థల కోసం వైర్‌లెస్, వైర్‌లెస్ నెట్ వర్కింగ్ ఉత్పత్తులను తయారుచేస్తుంది. టాటా గ్రూప్‌లో భాగమైన తేజస్ మెజారిటీ వాటాదారు టాటాసన్స్ అనుబంధ సంస్థ అయిన పనాటోన్ ఫిన్ వెస్ట్ కలిగి ఉంది.

# ఆప్టెన్ సిఇఒ అనిల్ పంత్ మృతి

**ముంబై, ఆగస్టు 16:** ఆప్టెక్ ఎండి, సిఇఒ అనిల్ పంత్ మంగళ వారం కన్నుమూశారు. ఈ మేరకు ఆప్టెక్ కంపెనీ బిఎస్ఇ ఫైలింగ్‌లో తెలియచేసింది. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ అనిల్ పంత్ మరణించారని తెలియజేయడానికి కంపెనీ విచారం వ్యక్తం చేస్తోంది. డాక్టర్ పంత్ సహకారం, శక్తిని కంపెనీ కోల్పోతోంది. 'కంపెనీ డైరెక్టర్లు, ఉద్యోగులు అందరూ ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నారు' అని ఆప్టెక్ కంపెనీ పేర్కొంది. గత జూన్ నెలలో అనిల్ పంత్ ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించడంతో నిరవధిక సెలవుపై వెళ్లారు. ఆ సమయంలో తాత్కాలిక సిఇఒను ఎంపిక చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు స్టాక్ ఎక్ఛేంజీలకు కంపెనీ తెలియచేసింది. అనిల్ పంత్ 2016 నుంచి ఆప్టెక్ ఎండి,



సిఇఒగా ఉన్నారు. దీనికి ముందు ఆయన సిఫీ టెక్నాలజీస్, టిసిఎస్‌లలో పనిచేశారు. ఐటి, కమ్యూనికేషన్ రంగంలో పంత్‌కు 15 సంవత్సరాలకుపైగా అనుభవం ఉంది. ఆయన సేల్స్, నాణ్యత, డెలివరీ, మార్కెటింగ్, ఉత్పత్తి నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వహించారు. పంత్ మలేషియాలోని లింకన్ యూనివర్సిటీ కాలేజ్ నుంచి ఇంజినీరింగ్ డిగ్రీని, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో పిహెచ్‌డిని కూడా పొందారు.

# ఐపిఒల లిస్టింగ్ రూల్స్ మార్చిన సెబి

**ముంబై, ఆగస్టు 16:** స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి ఇటీవల ఐపిఒల లిస్టింగ్ టైమ్‌లైన్‌ను ఇప్పటికే ఉన్న టిప్లస్6 రోజుల నుంచి టిప్లస్3 రోజులకు తగ్గించినట్లు ప్రకటించింది. కొత్తగా తీసుకొస్తున్న ఈ మార్పులు డిసెంబరు 2023 నుంచి అమల్లోకి వస్తున్నాయి. వీటిప్రకారం ఇకపై ఐపిఒ ఇష్యూ ముగింపు తేదీ నుంచి 3 రోజుల తర్వాత ఐపిఒలు తప్పనిసరిగా స్టాక్ ఎక్ఛేంజీల్లో జాబితా చేయబడాల్సి ఉంటుంది. అంటే తక్కువ సమయంలోనే షేర్లు ట్రేడింగ్ కోసం అందుబాటులోకి వస్తాయి. మార్కెట్ పార్టిసిపెంట్లతో విస్తృతమైన సంప్రదింపుల పర్యవసానంగా, పైన పేర్కొన్న సబ్జెక్ట్‌పై సంప్రదింపు పత్రానికి




అనుగుణంగా అందిన ప్రజల స్పందనను పరిగణలోకి తీసుకున్నాకనే నిర్ణయం తీసుకున్నట్లు సెబి వెల్లడించింది. దీనికి అనుగుణంగానే పబ్లిక్ ఇష్యూ ముగిసిన తర్వాత పేర్కొన్న సెక్యూరిటీల లిస్టింగ్‌కు పట్టే సమయాన్ని మూడు రోజులకు తగ్గించాలని నిర్ణయించినట్లు సెబి స్పష్టం చేసింది. దీనిని టిప్లస్3 రోజులు అని అంటారు. ఇందులో 'టి' అనేది ఇష్యూ ముగింపు తేదీ. కొత్త నియమాలు సెప్టెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత తెరవబడే పబ్లిక్ ఇష్యూలకు స్వచ్ఛంద ప్రాతిపదికన వర్తిస్తాయి. అలాగే డిసెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత తెరవబడే పబ్లిక్ ఇష్యూలకు స్వచ్ఛంద ప్రాతిపదికన వర్తిస్తాయి. అలాగే డిసెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత తెరవబడే పబ్లిక్ ఇష్యూలకు నిబంధన తప్పక వర్తిస్తుందని సెబి తన ప్రకటనలో స్పష్టంగా వెల్లడించింది. దీనికి ముందు ట్రేడింగ్ సెటిల్‌మెంట్ సమయం తగ్గింపు, ఆప్షన్స్ ఎక్స్‌పెయిరీ రోజుల్లో మార్పులు, కొత్తగా ఏఐ వినియోగం వంటి నూతన మార్పులతో పెట్టుబడిదారుల సంరక్షణపై సెబి అధిక దృష్టిని కేంద్రీకరించింది.

# పాక్‌లో పెట్రోల్‌పై రూ.17.50, డీజిల్ రూ.20 పెంపు

**ఇస్లామాబాద్, ఆగస్టు 16:** ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాక్ కష్టాలు తగ్గకపోవడంతో దేశ ప్రజలపై మరోసారి ద్రవ్యోల్బణం బాంబు పేల్చింది. షాబాజ్ షరీఫ్ ప్రభుత్వ పదవీకాలం పూర్తయిన తర్వాత, సోమవారం ఆపద్ధర్మ ప్రధానిగా అన్వర్-ఉల్-హక్ కాకర్ నియమితులయ్యారు. అయితే ఆయన మొదటి నిర్ణయం దేశ ప్రజలపై భారాన్ని పెంచేసింది. దీంతో అకస్మాత్తుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి సరికొత్త రికార్డుస్థాయికి చేరుకున్నాయి. ప్రస్తుతం పాకిస్థాన్‌లో లీటరుపై రూ.17.50 రేటు పెరిగిన తర్వాత రూ.290.45కి చేరుకుంది. ఇదే క్రమంలో హైస్పీడ్ డీజిల్ ధర రూ.20 పెరిగి రూ.293.40కి చేరుకుంది. పెరిగిన కొత్త ఇంధన ధరలు 16 ఆగస్టు నుంచి అమల్లోకి వచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో పెరిగిన రేట్లు దీనికి కారణంగా వెల్లడించింది. కేవలం 15 రోజుల్లోనే పాకిస్థాన్‌లో చమురు ధరలు లీటరుకు దాదాపు రూ.40 మేర పెరిగాయి. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ద్రవ్యోల్బణం పాకిస్థాన్‌లో మాత్రం ఆర్థిక విధ్వంసాన్ని కొనసాగిస్తోంది. దాయాది దేశంలో ద్రవ్యోల్బణం జూన్ నెలలో 29.4 శాతం నుంచి స్వల్పంగా తగ్గి, జులై నెలలో 28.3 శాతంగా నమోదైంది. దీనికి ముందు మే నెలలో అత్యధికంగా రికార్డుస్థాయిలో 38శాతానికి ద్రవ్యోల్బణం ఎగబాకింది.



ఇలాంటి పరిస్థితుల్లో రాత్రికిరాత్రే ఇంధనధరలను పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంపై సగటు పాకిస్థానీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనవరి 1, 2023 నుంచి ఇప్పటివరకు పెట్రోల్ ధర రూ.75.65 పెరిగింది.

# యుఎఇకి రూపీ కరెన్సీలో భారత్ చెల్లింపులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** భారత ప్రభుత్వం చరిత్రలో మొట్టమొదటి సారి యుఎఇకి రూపాయల్లో చెల్లింపులు చేపట్టింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ (ఎడిఎన్‌ఒసి)కి చెల్లింపులు చేసినట్లు యుఎఇలోని భారత రాయబార కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. యుఎఇ బంగారం ఎగుమతిదారు నుంచి 25 కిలోల బంగారాన్ని భారతదేశంలోని కొనుగోలుదారునికి సుమారు 128.4 మిలియన్ రూపాయలకు విక్రయించిన తర్వాత ఈ లావాదేవీ జరిగినట్లు తెలిసింది. డాలర్ మార్పిడిని తొలగించడం ద్వారా లావాదేవీల ఖర్చులను తగ్గించుకునే భారతదేశం యొక్క ప్రయత్నాలను పెంచుతూ, డాలర్‌లకు బదులుగా రూపాయలలో వాణిజ్యాన్ని సెటిల్ చేయడానికి అనుమతించే ఒప్పందంపై భారతదేశం జులైలో యుఎఇతో సంతకం చేసిన విషయం విదితమే. భారత ప్రధాని నరేంద్ర మోడీ యుఎఇ పర్యటన సందర్భంగా, రెండు దేశాలు కూడా సులభంగా సరిహద్దు నగదు బదిలీని సులభతరం చేయడానికి రియల్ టైమ్ చెల్లింపు లింక్‌ను ఏర్పాటు చేయడానికి అంగీకరించాయి. దీని ప్రభావంతో ఈ చెల్లింపులు సులభతరం అయినట్లు తెలుస్తుంది.



# కాఫీడే లాభం రూ.24.57 కోట్లు


**ముంబై, ఆగస్టు 16:** ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న కాఫీడే దశ తిరిగినట్లు కనిపిస్తోంది. నష్టాల ఊబిలో నుంచి బయటపడి ఎట్టకేలకు లాభాల్లోకి వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.24.57 కోట్ల నికర లాభం వచ్చినట్లు ప్రకటించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో రూ.11.74 కోట్ల నష్టాన్ని కాఫీడే చవిచూసింది. మొత్తంగా యేడాది క్రితం తొలి త్రైమాసికంలో రూ.189.63 కోట్లుగా ఉన్న కంపెనీ ఆపరేషన్స్ ఆదాయం ఈ యేడాది రూ.223.20 కోట్లకు చేరుకున్నట్లు మొదటి త్రైమాసిక ఫలితాల వెల్లడి సందర్భంగా కాఫీ డే పేర్కొంది. సిడిజిఎల్ అన్‌లిస్టెడ్ కంపెనీ కావడంతో దాని మాతృ సంస్థ కాఫీడే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (సిడిఇఎల్) ప్రతి త్రైమాసికం ఫలితాలను వెల్లడిస్తుంది.




కాగా ఈ త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.250 కోట్లు. మరోవైపు ఈ యేడాది జూన్ త్రైమాసికంలో కాఫీ డే దేశవ్యాప్తంగా ఉన్న తమ అవుట్‌లెట్ల సంఖ్యను సీక్వెన్షియల్ ప్రాతిపదికన 467కి తగ్గించింది. గత యేడాది ఇదేత్రైమాసికంలో 493 అవుట్‌లెట్లు ఉండేవి. కానీ వెండింగ్ యంత్రాలను మాత్రం 46,603 నుంచి 50,870కి పెంచుకుంది. ఒక్కో అవుట్‌లెట్‌లో సరాసరి రోజువారీ ఆదాయం రూ.19,537 నుంచి రూ.20,824కి పెరిగినట్లు కాఫీడే కంపెనీ వెల్లడించింది. మొదటి త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో కాఫీ డే షేర్లు బుధవారం లాభాల్లో పయనించాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మర్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు, దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం పెరగడమూ నెగిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. చివరికి సెన్సెక్స్ 137.50 పాయింట్లు పుంజుకొని 65,539.42 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.45 పాయింట్లు పెరిగి 19,465పాయింట్ల వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు పుంజుకున్నాయి.




టాటా, భారతీఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబల్ ఏవియేషన్‌లో సహ వ్యవస్థాపకుడు రాకేశ్ గంగ్వాల్ కుటుంబం మరోసారి వాటా విక్రయించనుందన్న వార్తల నేపథ్యంలో ఈ షేర్లు నష్టపోయాయి. సంస్థలో దాదాపు 4శాతం వాటాకు సమానమైన బ్లాక్ డీల్ ద్వారా 450 మిలియన్ డాలర్లు సమీకరించడానికి రాకేశ్ గంగ్వాల్ కుటుంబం చూస్తోందని సమాచారం. ఈ నేపథ్యంలో ఇండిగో షేర్లు బుధవారం 3.57శాతం మేర క్షీణించి రూ,2,458వద్ద నిలిచింది. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ షేర్లు బుధవారం లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.57 కాగా, 44 శాతం ప్రీమియంతో బిఎస్ఇలో రూ.81.99 వద్ద లిస్టయ్యాయి. అటే ఎన్ఎస్ఇలోనూ 43శాతం లాభంతో రూ.82 వద్ద షేర్లు లిస్టయ్యాయి. ఎన్ఎస్ఇలో ఈ షేరు 61.75శాతం లాభంతో రూ.92.20 వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.